ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
18-3-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 46, పేజీలు : 12 వెల : 6.50

అవినాష్ రెడ్డి పిటిషన్‌ను కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు 2లో
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల్లో ఫలించిన వైఎస్సార్సీ వ్యూహం 6లో

## పారదర్శక పాలనే జగన్ లక్ష్యం

### రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన

### బడ్జెట్‌పై అసెంబ్లీలో చర్చ ప్రారంభం



**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:** విశిష్టమైన విధానాలు,పారదర్శక పాలనా పద్ధతులతో అడుగులు ముందువేయడమే సీఎం జగన్ లక్ష్యమని ఏపీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. జీవనోపాధి,సామర్థ్య అభివృద్ధి, సాధికారత, సామాజిక భద్రత,మౌలిక సదుపాయాల, పారిశ్రామి కాభివృద్ధిఅనే అంశాల ద్వారా అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుసంధానం చేస్తున్నా మన్నారు. ఏపీ శాసనసభ సమావేశాల్లో శుక్రవారం 2023-24 ఆర్థిక బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైంది.ఈ సందర్భంగా పలువురు మంత్రులు,ప్రజాప్రతినిధులు బడ్జెట్‌పై మాట్లాడుతున్న సందర్భంలో టీడీపీ సభ్యులు ఆందోళన దిగారు, వారిని స్పీకరు సస్పెండ్ చేసారు. ఈ సందర్భంలో బుగ్గన పిట్టకథలతో రక్తికట్టించారు. టీడీపీపై పలు వ్యంగ్యోక్తులు విసిరారు.తాను ఇంకా భోజనం చేయలేదన్నారు.తెలుగుదేశం నాయకులు శుభ్రంగా భోంజేసి పడుకుని ఉంటారు. ఆర్థిక ప్రణాళికపై చర్చ జరుగుతుంటే ఎవరైనా అల్లరి చేసి వెళ్ళిపోతారా! అంటూ విమర్శించారు. 35 యేళ్ళ వయస్సులో ఎవరైనా బయోగ్రఫీ రాసుకుంటారా? మనసులో మాట అని చంద్రబాబు రాసుకున్నాడు. అప్పటినుంచి అల్లాడి పోతున్నాడు. మనం పుస్తకం తీయటం చదవటం,ఆ పుస్తకంలో సేవల కాలం పోయిందన్నారు.ఇప్పుడు ప్రజల నుంచి డబ్బు సేకరించాలని చంద్రబాబు పుస్తకంలో రాసాడన్నారు. రూ.2కిలో బియ్యంఇచ్చినా ఎన్టీఆర్ ఓడిపోయారని రాసాడు. ప్రాజెక్టు కడితే లాభం ≫2

# పోలవరానికి సహకరించండి

### రూ.10వేల కోట్ల అడ్‌హాక్ నిధులివ్వండి

### రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించండి

### ప్రధాని మోడీతో సిఎం జగన్ భేటీ

### ఎపి అభివృద్ధికి సహకరిస్తామన్న ప్రధాని


శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన సిఎం జగన్

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:**పోలవరం ప్రాజెక్టు అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యాన్ని అన్ని విధాలుగా సహకరించాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రధాని నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేసారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి మరింత వేగవంతంగా ముందుకు తీసుకునివెళ్ళడానికి రూ.10వేల కోట్లు మంజూరు చేయాలని కోరారు.ఏపీకి ప్రత్యేక హోదాను కల్పించాలని కోరారు.ఢిల్లీ పర్యటనల్లో భాగంగా గురువారం రాత్రి సీఎం జగన్ ఢిల్లీ చేరుకున్నారు.శుక్రవారం ఉదయం సీఎం జగన్ వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యులతో సమావేశమయ్యారు,వారికి పలు అంశాలపై మార్గదర్శనం చేసారు.అనుసరణగా సీఎం జగన్ పార్లమెంటు భవనంలో ప్రధాని నరేంద్రమోడీ కార్యాలయంలో ఆయనను కలుసుకున్నారు. రాష్ట్ర సమస్యలపై ఆయన వినతి పత్రం అందజేసారు.ఈ క్రమంలో లాంఛన ప్రాయ మర్యాదల అనంతరం ప్రధాని నరేంద్ర మోడీతో సీఎం జగన్ బేటీ అయ్యారు.ఈ సందర్భంగా విజ్ఞాపన పత్రంలోని పలు అంశాలతో సహా పలు విషయాలను ప్రధాని దృష్టికి తీసుకుని వచ్చారు సీఎం జగన్,పోలవరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సంకల్పంతో ముందుకు సాగుతొందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చేదిశగా ప్రాజెక్టు నిర్మాణం కొనసాగుతుందన్నారు.ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్రప్రభుత్వం తగిన సహకారం అందిస్తే కొద్దికాలంలోనే ఇది వాస్తవరూపంలోకి వస్తుందన్నారు. ఫలితాలు ప్రజలకు అందుతాయన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తాను సొంతంగా సొంత ఖజానా నుంచి రూ.2600.74 కోట్ల ఖర్చు చేసిందన్నారు.గడిచిన రెండు సంవత్సరాలుగా ఇవి పెండింగ్‌లలో ఉన్నాయన్నారు.ఈ బకాయిలను వెంటనే చెల్లించాల్సిందిగా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ రూ.55,548 కోట్లుగా నిర్ధారించిందన్నారు. వెంటనే దీనికి ఆమోదం తెలపాల్సిందిగా కోరుతున్నానన్నారు.మంచినీటి సరఫరా అంశాన్ని కూడా పోల ≫2

## మళ్లీ టిడిపి సభ్యుల సస్పెన్షన్

### వారి ప్రవర్తనపట్ల ఆగ్రహించిన స్పీకర్ తమ్మినేని



**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో వరుసగా నాలుగవ రోజు టీడీపీ శాసనసభ్యులు సస్పెన్షన్ గురయ్యారు.సభలో టీడీపీ సభ్యుల ప్రవర్తన పట్ల స్పీకరు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.ఏపీ శాసనసభలో శుక్రవారం బడ్జెట్‌పై చర్చా కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భంగా స్పీకరు తమ్మినేని సీతారామ్ చర్చలో మాట్లాడేందుకు సంఖ్యా బలాన్ని అనుసరించి టీడీపీ సభ్యులకు 10శాతం కేటాయిస్తామని తెలిపారు.దీంతో టీడీపీ సభ్యులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తమకు పరిమితం లేకుండా అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు,కనీసం 60 నుంచి 70 నిమిషాలు ఇవ్వాలని కోరారు.దీంతో స్పీకరు సంఖ్యాబలాన్ని అనుసరించే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అధికారపార్టీ శాసనసభ్యులు కూడా తమకు కేటాయించిన సమాయాన్ని మించి మాట్లాడటానికి అనుమతిని ఇవ్వమని స్పష్టం చేసారు. దీంతో టీడీపీ సభ్యులు బిగ్గరగా నినాదాలు చేస్తూ సభలో ప్రసంగిస్తున్న మంత్రులకు, ఎంఎల్ఎలకు అడ్డుతగిలారు. బడ్జెట్ కాగితాలు చించి గాల్లో విసిరారు. స్పీకరు పోడియం దగ్గరకు వెళ్లి గందరగోళం సృష్టించారు. ఈ ≫2

## ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి గెలుపు

### వేపాడ చిరంజీవిరావు విజయం


**విశాఖపట్నం, మార్చి 17, ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు గెలుపొందడంతో పట్టభద్రుల్లో ఆనందాలు వెల్లివిరిసాయి. అధికార పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపునకు ఎంతో కృషి చేసినా ఫలితం లేకపోయింది. ఈ ఎన్నికల పోరులో వైసిపి, టిడిపి,జనసేన వామపక్షాలు ఇతర అభ్యర్థులకోసం ఎవరి స్టయిల్‌లో వారు ఓటర్లను ≫2

## బొలెరో వాహనం, ఆటో ఢీ

### అక్కడికక్కడే నలుగురు, ఆర్డీటిలో ఒకరు మృతి

### మరో ఇద్దరి పరిస్థితి విషమం

**బత్తలపల్లి, మార్చి 17 ప్రభాతవార్త:** శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలకేంద్రం సమీపంలో బత్తలపల్లి ధర్మవరం రహదారిలో బొలెరో వాహనం, ఆటో ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో నలుగురు ప్రమాద స్థలంలోనే మృతిచెందగా ఆర్డీటి ఆసుపత్రిలో మరొకరు మృతి చెందారు. మరో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు బత్తలపల్లి నుండి ప్రయాణీకులతో ఆటో ధర్మవరం వెళుతోంది. ఆటో తహశీల్దార్ కార్యాలయం దాటగానే ధర్మవరం వైపు నుండి వస్తున్న బొలెరె వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటోలోని నలుగురు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ముగ్గురిని ఆర్డీటి ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. అయితే ఆసుపత్రిలో మరొకరు మృతిచెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అతివేగమే ప్రమాదానికి కారణమయివుంటుందని ప్రమాదస్థలంలో ఉన్న వారు భావిస్తున్నారు. అయితే మృతి చెందిన వారిలో ఒకరు ముదిగుబ్బ మండలం నల్లాయకుంటపల్లికి చెందిన గాలి నారాయణస్వామి కాగా, మరొకరు పోట్లమర్రి గ్రామానికి చెందిన మల్లేషుగా తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీని సత్కరిస్తున్న సీఎం జగన్

# పోలవరానికి సహకరించండి

>> వరం ప్రాజెక్టుల్లో భాగంగా చూడాలన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో కాంపొనెంట్ వారిగా నిబంధనలను సడలించాలని విజ్ఞప్తి చేసారు. పోలవరం బాధితులకు వీలైనంత త్వరగా పరిహారం ఇవ్వాలన్నారు. ఆలస్యం అవుతున్న కొద్దీ ప్రాజెక్టు వ్యయం పెరిగిపోతుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నానన్నారు.రాష్ట్ర విభజన జరిగి తొమ్మిది ఏళ్ళు కావొస్తోందన్నారు.ఇప్పటి వరకు రాష్ట్రానికి నేరవేర్చాల్సిన అనేక అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. ఏపీ తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన చాలా ద్వైపాక్షిక అంశాలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు.వీటిపై వెంటనే దృష్టి సారించమని కోరుతున్నాన్నారు.గతంలో ప్రస్తావించిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న అంశాలపై కేంద్ర ఆర్థిక కార్యదర్శి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసారు.ఈ కమిటీ ఇప్పటికే పలు ధపాలుగా చర్చలు జరిపి కొంత పురోగతి సాధించిందన్నారు.కీలక అంశాలన్ని ఇంకా పెండింగులోనే ఉన్నాయన్న విషయాన్ని ప్రధాని దృష్టికి సీఎం జగన్ తీసుకుని వచ్చారు.2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రిసోర్సు గ్యాప్ ఫండింగ్ కింద రూ.36.625 కోట్లు రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.రిసోర్సు గ్యాప్‌ఫండింగ్ చేస్తామంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్ర ప్రభుత్వం చెప్పింది.ఈ నిధులను వెంటనే విడుదల చేయాల్సిందిగా,సంబంధితశాఖలకు తగిన ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం పరిమితికి మించి రుణాలు వాడిందన్న కారణంతో ఇప్పుడు రాష్ట్ర రుణాల పరిమితులపై ఆంక్షలు విధించారు.ఈ ప్రభుత్వం తప్పులేక పోయినప్పటికీ నిబంధనల ప్రకారం ఇచ్చిన రుణ పరిమితిని కూడా తగ్గించారు. 2021-22లో రూ.42,471కోట్ల రుణ పరిమితి కల్పించింది. తదుపరి కాలంలో రూ.17,923కోట్లు తగ్గించారు.కొవిడ్ మహమ్మారి సృష్టించిన ఆర్థిక విపత్తు సమయంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.ఈ విషయంలో జోక్యం చేసుకుని సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాన్నారు, తెలంగాణా డిస్కంల నుంచి ఏపీ జెన్కోకు రావాల్సిన బకాయిలు అలానే ఉన్నాయన్నారు.2014 జూన్ నుంచి 2017 జూన్ వరకు సరఫరా చేసిన విద్యుత్తుకు సంబంధించి రూ.7,058 కోట్లు రావాల్సి ఉందన్నారు.వీటిని వెంటనే ఇప్పించాల్సిందిగా కోరుతున్నాన్నారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్దిదారుల ఎంపికలో హేతుబద్ధత పాటించకపోవడం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.దీని వల్ల పీఎంజీకేవై కార్యక్రమం కిందకు రాని, 56లక్షల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా రేషన్ ఇస్తోందన్నారు.దాదాపు రూ.5,527 కోట్ల భారాన్ని మోయాల్సి వస్తోందన్నారు.ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ చేసిన విజ్ఞప్తి సహేతుకమైనదని నీతి ఆయోగ్ కుడా నిర్ణయించిన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

కేంద్ర ప్రభుత్వం వినియోగించని కోటాను రాష్ట్రాన్ని కేటాయించాల్సిందిగా సీఎంజగన్ ప్రధాని నరేంద్రమోదీని కోరారు.రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హోదా ఇస్తామంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్రం హామీ ఇచ్చిందన్నారు.ఈ హామీని అమలు చేయడం వలన రాష్ట్రంలో అనేక సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. రాష్ట్రానికి గ్రాంట్లు,పన్ను రాయితీలు లభిస్తాయన్నారు. ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వానికి మేలు జరుగుతుందన్నారు.పెద్దఎత్తున పరిశ్రమలు రావడమే కాకుండా,సేవారంగం విస్తరిస్తుందన్నారు. స్వయం శక్తి దిశగా రాష్ట్రం అడుగులు వేసేందుకు తోడ్పాటునందుతుందన్నారు.రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో 13జిల్లాలను 26 జిల్లాలుగా చేసామన్నారు.ప్రతి జిల్లాకు సుమారు 18లక్షల మంది జనాభా ఉన్నారు.కొత్తగా కేంద్రం అనుమతి మంజూరు చేసిన మూడు మెడికల్ కాలేజీలతో కలిపి మొత్తంగా 14 వైద్య కళాశాలలు మాత్రమే ఉన్నాయని సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీకి వివరించారు.జిల్లాకు ఒక్కటి తగ్గకుండా మిగిలిన 12 కాలేజీలకు వీలైనంత త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరుతున్నాన్నారు.ఈ కాలేజీలకు సంబంధించి కేంద్రం తగిన విధంగా సహాయసహకారాలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వైఎస్సార్ కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో కేంద్రం హామీ ఇచ్చిందన్నారు.ఈ ప్లాంట్ నిలదొక్కుకోవాలంటే ఖనిజ కొరత లేకుండా ఏపీ ఎంఎండీసీకి గనులు కేటాయించాలని సీఎం జగన్ ప్రధానికి విజ్ఞప్తి చేసారు.సీఎం జగన్ పార్లమెంటు పార్లమెంటు భవనానికి వెళ్ళిన సందర్భంలో ఆయనకు కేంద్రమంత్రి పియూష్ గోయల్ స్వాగతం పలికారు.ప్రధానితో భేటీ అనంతరం సీఎం జగన్ కేంద్ర అంతరంగిక శాఖా మంత్రి అమిత్‌షాను కలుసుకున్నారు.సీఎం జగన్ నిన్న పార్లమెంట్‌లో బడ్జెట్ సమావేశం అనంతరం సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.

అక్కడ ఆయనకు వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ పార్లమెంటు సభ్యులు విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికారు.రాత్రి సీఎం జగన్ జనపథ్‌లోని నివాస గృహంలో బసచేసారు.సీఎం జగన్‌తో భేటీ సందర్భంలో ఈ నెల నాలుగవ వారం విశాఖలో జరగనున్న జీ20 దేశాల సదస్సు గురించి కూడా చర్చించినట్లు సమాచారం.ఆయనను ప్రధాని ఏపీలో రాజకీయ పరిస్థితులపై ఆరా తీసి నట్టు కథనాలు ప్రచారంలో ఉన్నాయి.ఆయాపథకాల అమలు సీఎం జగన్ అనుసరిస్తున్న తీరు,సంక్షేమంపై ప్రజాప్రతినిధులను గడప,గడపకు పంపడంపై ప్రశంసించినట్లు సమాచారం.

కేంద్రంనుంచి తప్పనిసరిగా కొన్ని కీలకం శాఖ్లో ఏపీ సహకారం ఉంటుందని ప్రధాని నరేంద్రమోడీ సీఎం జగన్ కు వాగ్దానం చేసినట్లు సమాచారం! పీఎం మోడీతో భేటీ సందర్భంగా ఆయనను ముఖ్య మంత్రి జగన్ సత్కరించి, జ్ఞాపికను అందజేసారు.



శుక్రవారం న్యూఢిల్లీలో అమిత్‌షాను కలుసుకున్న సీఎం జగన్

# కేంద్రమంత్రి అమిత్‌షాతో సీఎం జగన్ భేటీ

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రహోం మంత్రి అమిత్‌షాతో ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కలుసుకున్నారు.ఆయనను ఏపీ ప్రభుత్వం తరఫున ఉచితరీతిన సత్కరించారు. అనంతరం ఆయనతో అర్ధగంట పాటు సీఎం జగన్ భేటీ అయ్యారు. రాష్ట్రాభ్యున్నతికి సహకరించాలని సీఎం జగన్ అమిత్‌షాను విజ్ఞప్తి చేసారు.రాష్ట్ర విభజనకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరారు.తెలంగాణ,ఏపీ నడుమ ద్వైపాక్షికంశాల పరిష్కారం చేయాలన్నారు.తమకు గత ప్రభుత్వం తప్పిదం వలన తగ్గించిన రుణపరిమితిని పెంచాలని సీఎం జగన్ అమిత్‌షాను కోరారు.తమ రాష్ట్ర జీవనాడి పోలవరం విషయంలో సహకరించాలని కోరారు.సీఎం జగన్‌తో అమిత్‌షా అర్ధగంటపైన చర్చించిన అమిత్‌షా ముఖ్యమంత్రి జగన్ ప్రస్తావించిన అంశాలను పరిష్కరిస్తామన్నారు.ఏపీలో పరిపాలనం శైలిపై అమిత్‌షా జగన్‌ను అభినందించారు.జాతీయ విద్యా విధానం ముసాయిదా ఏపీలో అమలు కావడం పట్ల అమిత్‌షా సీఎం జగన్ ప్రశంసించారు.కేంద్రం ఏపీ పట్ల పూర్తి సానుకూల దృక్పథంతో ఆలోచిస్తుందని తెలిపారు.విభజన చట్టంలోని అంశాలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.సీఎం జగన్ అమిత్‌షాకుధన్యవాదాలు తెలిపారు.అంతకు ముందు సీఎం జగన్,పార్లమెంటు పార్టీ నాయకుడు విజయ సాయిరెడ్డితో కలిసి నరేంద్రమోడీని కలిసారు.ప్రధాని మోడీతో సమావేశ సందర్భంలో ఇచ్చిన వినతిపత్రాన్నే సీఎం జగన్ అమిత్‌షాకు అందించారు.అమిత్‌షాతో చర్చలు అనంతరం సీఎంవిజయవాడకు బయలుదేరారు.

## పారదర్శక పాలనే జగన్ లక్ష్యం

>> లేదని చంద్రబాబు రాసాడు,60శాతం ఉద్యోగులు అవినీతిపరులే అన్నాడు, టీడీపీకి మాటర్ వీక్, పబ్లిసిటీ పీక్ అన్నారు. అసంతృప్తి వాదులకు అసెంబ్లీలో పిట్ట కథ చెప్పారు.పాలనలో కావాల్సింది వేగం కాదు స్థిరత్వం అన్నారాయన, పోలవరం పూర్తికి అత్యధిక ప్రాధాన్యం తమ ప్రభుత్వం ఇస్తోందన్నారు.విశాఖపట్నంలో నిర్వహించిన పెట్టుబడిదారుల సదస్సులో రూ.13.42 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 6లక్ష్యాలకుపైగా ఉద్యోగాల కల్పన లక్ష్యంతో 378 అవగాహన ఒప్పందాలు కుదిరాయన్నారు.జగన్ మోహన్మోరెడ్డి వినూత్న పాలన అందిస్తున్నారని ఎంఎల్ఏ వరప్రసాద్ అన్నారు. చర్చ అనంతరం ఏపీ అసెంబ్లీ రేపటికి వాయిదా పడింది.మంత్రి బొత్స సత్యనారాయణ ఆర్కెరోజా,తానేటి వనిత,విడదల రజని, జోగి రమేష్‌లు బడ్జెట్‌ను సంక్షేమ బడ్జెట్, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉందని మీడియాతో వ్యాఖ్యానించారు.

# ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి వారధిలా పని చేస్తా: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

**అనంతపురం సిటీ, మార్చి 17 ప్రభాతవార్త:** ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులకు, ప్రభుత్వానికి వారదిగా పనిచేసి వారి సమస్యలపరిష్కారానికి కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎంపికైన రామ చంద్రారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి అయిన కలెక్టర్ నుంచి ఎన్నికల డిక్లరేషన్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల సహకారంతో తాను ఎమ్మెల్సీగా ఎన్నికయ్యానన్నారు. గత ఆరు నెలలుగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులతో మమేకమై ప్రభుత్వానికి, ఉపాధ్యాయులకు వారధిగా ఉండి సమస్యలు పరిష్కరిస్తానని వారిలో నమ్మకం కలిగించామన్నారు. వారికి ఇచ్చిన మాట మేరకు దశల వారీగా ఆయా సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గతంలో ఎమ్మెల్సీలుగా ఉన్న వారు ఉద్యమాల పేరిట ఉపాధ్యాయులను రెచ్చగొట్టి ప్రభుత్వాన్ని విమర్శించడానికి పరిమితం అయ్యారని విమర్శించారు. గతంలో ఉన్న ఎమ్మెల్సీలు ఏనాడూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదన్నారు. అంతేకాకుండా రెండు సంఘాలు తమ స్వార్థం కోసం ఉద్యోగులకు, ప్రభుత్వానికి దూరం పెరిగేలా దోహదం చేశారని ఆరోపించారు. ప్రభుత్వంతో చర్చలు జరిపి వారధిగా ఉండి మీ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని, తాను ఇచ్చిన హామీలను ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు విశ్వసించారన్నారు. అంతేకాకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా, రాష్ట్రంలో విద్యా విధానంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్పులు తీసుకొచ్చారని వేల కోట్ల రూపాయలు వెచ్చించి, పాఠశాలలను అభివృద్ధి చేశారని, ఇలాంటి ముఖ్యమంత్రి దేశంలో ఎవరూ లేరన్నారు. అయితే ఉపాధ్యాయులకు గత ఎమ్మెల్సీలు రాంగ్ గైడెన్స్ ఇచ్చి తమకు ప్రభుత్వం వ్యతిరేకమన్న భావనను తీసుకొచ్చారన్నారు. ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ పరిష్కరించడమే కాకుండా ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి సమన్వయం చేసే బాధ్యత తాను వహిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట పలువురు ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.



కలెక్టర్ నుంచి డిక్లరేషన్ అందుకుంటున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:17/03/23

DAY - SINGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 123576
2nd Prize Rs.7000/- 47690
3rd Prize Rs.3500/-
04038 08814 21119 28379 30915
53727 66242 68807 82029 89951
4th Prize Rs.200/-
1676 1794 1845 3501 3769 5605 5903
6209 7578 8054
5th Prize Rs.100/-
0476 1464 2394 4122 5259 6776 7112
7996 8750 9784
6th Prize Rs.50/-
0053 1477 3211 4033 5882 7157 8985
0151 1516 3219 4153 5993 7365 8999
0239 1703 3285 4347 6050 7533 9136
0349 1946 3331 4453 6358 7641 9229
0442 1958 3338 4618 6412 7718 9234
0463 1987 3415 4627 6414 8024 9239
0809 2080 3428 4645 6422 8088 9385
0838 2218 3487 4800 6449 8216 9592
0968 2397 3563 4844 6522 8462 9701
1018 2409 3629 4995 6712 8471 9702
1059 2553 3723 5186 6813 8479
1129 2706 3810 5274 6951 8525
1138 2878 3919 5371 6987 8666
1371 2959 3944 5460 7002 8941
1429 2969 3960 5649 7024 8949

DAY - KUIL SERIES Dr No:178
1st Prize Rs.100000/- 756341
2nd Prize Rs.7000/- 32946
3rd Prize Rs.3500/-
03385 15784 17798 24094 36181
36231 42337 47910 80012 89252
4th Prize Rs.200/-
0635 2996 4181 4305 4545 7689 7725
8107 8409 9811
5th Prize Rs.100/-
1104 1389 4116 4612 5785 7710 7797
9258 9560 9650
6th Prize Rs.50/-
0004 1202 2639 4132 6398 7823 9207
0086 1299 2805 4469 6747 7847 9324
0221 1440 2898 4505 6755 8025 9359
0476 1491 3008 4614 6852 8156 9453
0645 1499 3017 4922 7084 8295 9497
0698 1532 3027 5492 7213 8420 9501
0715 1749 3159 5618 7214 8435 9539
0890 1827 3407 5862 7228 8534 9631
0917 1998 3547 5897 7443 8643 9946
0920 2077 3577 5974 7447 8679 9957
0939 2161 3635 5993 7482 8727
1001 2218 3708 6021 7559 8835
1017 2248 3839 6059 7642 8925
1083 2298 4025 6103 7688 9088
1090 2443 4038 6326 7822 9203

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:17/03/23

DAY - ROSA SERIES Dr No:178
1st Prize Rs.100000/- 497635
2nd Prize Rs.7000/- 85520
3rd Prize Rs.3500/-
03800 07038 27170 41954 42214
55385 62482 63362 67797 91868
4th Prize Rs.200/-
0340 1975 2438 3311 5247 5776 7745
7776 9396 9914
5th Prize Rs.100/-
0282 0658 2946 3920 4004 4833 5677
6709 8221 8817
6th Prize Rs.50/-
0168 1695 3395 5015 6620 8081 9581
0195 1857 3834 5066 6627 8256 9590
0728 1968 3954 5280 6834 8265 9664
0790 1978 3988 5379 7028 8418 9693
0951 2432 4023 5546 7081 8574 9695
0990 2594 4259 5585 7258 8607 9763
1045 2653 4271 5651 7345 8687 9803
1218 2669 4331 5783 7389 8719 9835
1257 2694 4366 5853 7524 8847 9841
1261 2747 4497 5918 7563 8887 9921
1286 2845 4579 6188 7628 8925
1291 2910 4821 6237 7781 8996
1314 2915 4828 6367 7794 9348
1439 2930 4874 6480 7905 9478
1690 2959 4878 6493 7922 9503

DAY - DEAR SERIES Dr No:178
1st Prize Rs.100000/- 624569
2nd Prize Rs.7000/- 29582
3rd Prize Rs.3500/-
04677 23930 33392 59610 60035
66566 81679 93985 95530 97312
4th Prize Rs.200/-
0490 0551 0985 1648 3892 3912 6445
6803 7901 8509
5th Prize Rs.100/-
1177 1922 2034 2745 3073 4815 6661
6808 8309 9513
6th Prize Rs.50/-
0049 1795 3276 5073 6782 8029 9445
0051 1871 3377 5567 6826 8103 9466
0284 1886 3692 5572 6827 8168 9470
0481 1910 3785 5574 6935 8297 9522
0727 1925 3881 5622 6951 8346 9579
0748 1932 3883 5633 7140 8402 9592
0912 2195 4195 5751 7221 8702 9759
0922 2258 4197 5892 7229 8748 9928
1005 2407 4214 5919 7301 8887 9935
1294 2886 4240 5957 7309 9041 9991
1495 2912 4277 6207 7402 9092
1534 2942 4296 6479 7457 9207
1623 3025 4942 6546 7640 9228
1637 3088 4976 6595 7701 9294
1692 3147 5026 6689 8012 9303

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:17/03/23

DAY - THANGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 328967
2nd Prize Rs.7000/- 32243
3rd Prize Rs.3500/-
01136 10845 30937 36176 39950
42405 49911 56611 82985 91618
4th Prize Rs.200/-
2006 2201 3306 4461 4890 5940 6804
7043 7781 7973
5th Prize Rs.100/-
0607 2545 3007 6604 6901 7015 7334
7753 7774 9346
6th Prize Rs.50/-
0100 1243 1957 3381 5688 7384 8649
0101 1285 2051 3448 5775 7513 8911
0305 1345 2060 3649 5776 7628 8932
0341 1371 2113 3891 6007 7676 8949
0344 1533 2192 3922 6067 7896 9143
0429 1568 2359 4094 6219 7986 9361
0440 1586 2527 4099 6224 8128 9405
0551 1601 2744 4151 6515 8180 9837
0560 1606 2950 4457 6752 8219 9841
0601 1635 2999 4799 6880 8229 9958
0608 1688 3164 5088 7019 8285
0898 1711 3264 5428 7027 8347
1025 1830 3274 5486 7124 8480
1117 1925 3297 5629 7220 8619
1138 1954 3349 5684 7228 8644

DAY - VAIRAM SERIES Dr No:37
1st Prize Rs.50000/- 521683
2nd Prize Rs.7000/- 22245
3rd Prize Rs.3500/-
12185 14421 19368 58117 67239
68489 69724 72117 72707 78184
4th Prize Rs.200/-
0988 3275 4176 5104 5356 6734 6771
7631 7922 9166
5th Prize Rs.100/-
3242 3352 4395 4585 5600 6399 7579
8863 9787 9865
6th Prize Rs.50/-
0342 1566 2916 4278 5451 7749 8994
0450 1775 2976 4394 5498 7942 9164
0748 1802 3153 4436 5601 8040 9386
1041 1831 3164 4527 5670 8109 9399
1145 1907 3494 4574 6102 8122 9425
1166 2017 3591 4637 6222 8252 9561
1221 2033 3606 4649 6252 8268 9607
1262 2212 3688 4733 6452 8502 9759
1356 2267 3715 4743 6609 8609 9928
1381 2329 3845 4747 6868 8611 9929
1382 2391 3895 4790 7160 8614
1445 2489 3913 4967 7376 8662
1460 2730 4105 5040 7581 8672
1472 2845 4146 5209 7702 8697
1531 2885 4198 5413 7706 8726

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:17/03/23

DAY - NALLANERAM SERIES Dr No:178
1st Prize Rs.50000/- 234817
2nd Prize Rs.7000/- 75191
3rd Prize Rs.3500/-
17064 22428 37733 49018 54749
71988 73650 83283 84923 93828
4th Prize Rs.200/-
0020 0370 0409 2251 2673 2916 3203
4063 9193 9620
5th Prize Rs.100/-
1207 1688 2059 3664 4729 5172 7519
8645 9352 9672
6th Prize Rs.50/-
0124 2212 4056 5372 7032 8205 9477
0149 2226 4141 5465 7058 8220 9499
0295 2413 4343 5624 7209 8229 9542
0666 2524 4403 5628 7344 8275 9570
0767 2601 4406 5717 7552 8312 9647
0794 2634 4448 5718 7564 8313 9684
0940 2639 4452 5744 7596 8384 9703
1020 2640 4486 5787 7612 8537 9774
1357 2937 4544 5935 7620 8930 9866
1649 3253 4625 6649 7854 9048 9997
1717 3503 4668 6659 7859 9117
1843 3660 4891 6799 7941 9172
2048 3687 5085 6817 8007 9238
2063 3941 5234 6864 8044 9306
2153 3961 5329 7016 8084 9347

DAY - MANI SERIES Dr No:37
1st Prize Rs.50000/- 439582
2nd Prize Rs.7000/- 77344
3rd Prize Rs.3500/-
08853 13387 14692 18972 38421
55441 69971 83656 96464 98272
4th Prize Rs.200/-
0446 1065 2121 2487 5352 6137 6597
7845 7954 9673
5th Prize Rs.100/-
0530 1761 3099 3394 3448 3704 4942
5151 8600 9554
6th Prize Rs.50/-
0311 1228 2391 4184 6393 7614 8873
0397 1355 2415 4467 6518 7640 8883
0416 1393 2428 4487 6587 7712 8904
0435 1427 2623 4514 6596 7864 8950
0454 1522 2625 4836 6620 7912 9139
0568 1611 2723 4844 6761 7998 9270
0701 1616 2981 4926 6898 8019 9298
0800 1645 3009 4966 6954 8112 9442
0834 1682 3176 5506 7017 8123 9708
0965 1696 3182 5554 7153 8136 9904
1027 1714 3208 5737 7340 8192
1028 1759 3540 5844 7367 8261
1126 1771 3601 5979 7477 8464
1146 2045 3676 6286 7499 8590
1163 2214 3678 6362 7588 8593

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:17/03/23

DAY - KUMARAN SERIES Dr No:178
1st Prize Rs.50000/- 875974
2nd Prize Rs.7000/- 39196
3rd Prize Rs.3500/-
03289 06626 08368 18215 32455
33735 34715 43676 57923 97907
4th Prize Rs.200/-
0473 0874 2453 4060 5753 6428 6933
7683 8108 8563
5th Prize Rs.100/-
0801 1101 1681 1821 6888 7191 8453
8544 9597 9974
6th Prize Rs.50/-
0008 1159 2531 4366 6312 7427 8929
0095 1264 2574 4458 6357 7484 8971
0198 1329 2615 4533 6450 7532 9101
0467 1397 2746 4660 6492 7562 9352
0536 1541 2806 4674 6694 7625 9379
0717 1744 2812 4742 6714 7866 9396
0718 1830 2912 5102 6760 8011 9479
0744 1977 3238 5453 6910 8044 9556
0827 2063 3408 5769 6962 8113 9600
0850 2185 3718 5850 6976 8666 9928
0855 2351 3755 5898 7122 8667
1094 2376 3843 5931 7133 8703
1099 2394 4098 6147 7136 8774
1108 2408 4121 6250 7237 8834
1142 2460 4356 6296 7261 8865

DAY - VISHNU SERIES Dr No:178
1st Prize Rs.50000/- 147396
2nd Prize Rs.7000/- 84753
3rd Prize Rs.3500/-
02265 06346 20701 21023 32000
33691 33987 56545 59827 91327
4th Prize Rs.200/-
0054 0162 4273 5071 5620 5696 6084
7783 9312 9464
5th Prize Rs.100/-
0062 0127 1316 2642 4631 5230 5533
5545 7689 9695
6th Prize Rs.50/-
0084 2625 3639 4540 6008 7455 9157
0398 2731 3719 4756 6087 7469 9214
0469 2750 3728 4889 6106 7650 9235
1043 2791 3732 4946 6347 7740 9521
1073 2829 3942 4960 6453 7856 9572
1080 2901 4008 4988 6459 7858 9619
1195 2963 4133 5024 6498 7942 9710
1595 2970 4173 5051 6589 7956 9772
1730 3110 4209 5108 6713 7968 9802
1746 3158 4249 5217 6975 8113 9917
2123 3257 4278 5390 6989 8212
2352 3325 4292 5694 7021 8255
2360 3333 4332 5735 7173 8390
2467 3375 4360 5933 7233 8467
2485 3509 4446 5935 7251 8567

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:17/03/23

SWARNALAXMI SERIES Dr No:178
1st Prize Rs.50000/- 546723
2nd Prize Rs.7000/- 13639
3rd Prize Rs.3500/-
24283 24535 35641 47923 53796
61344 74980 84536 85642 95603
4th Prize Rs.200/-
0254 3067 4503 4954 5075 6744 7991
8218 8876 9981
5th Prize Rs.100/-
0275 1317 1680 2297 3319 6521 7696
8666 9022 9767
6th Prize Rs.50/-
0039 1349 2357 3427 5818 7633 8787
0311 1371 2366 3569 6081 7657 8839
0314 1542 2394 3613 6304 7763 9113
0361 1609 2400 3627 6353 7933 9186
0420 1646 2423 3881 6546 7970 9413
0450 1751 2501 3913 6625 8004 9554
0635 1772 2564 4006 6844 8096 9722
0720 1831 2696 4063 6898 8131 9813
0879 1852 2828 4107 6900 8185 9889
0906 1916 2882 4254 6994 8334 9949
1092 1950 3049 4602 7304 8459
1117 2050 3059 4706 7322 8574
1170 2141 3086 5318 7337 8593
1186 2147 3207 5493 7339 8657
1236 2286 3414 5578 7406 8757

DAY - LION SERIES Dr No:37
1st Prize Rs.50000/- 389442
2nd Prize Rs.7000/- 69469
3rd Prize Rs.3500/-
14646 17564 23696 35867 44984
59708 64032 73540 83515 94645
4th Prize Rs.200/-
0988 1053 1460 1640 3113 3426 4014
5528 5739 6461
5th Prize Rs.100/-
1553 2999 3554 4103 4234 5105 5984
6352 7067 7866
6th Prize Rs.50/-
0090 1276 3167 4845 6412 7373 9133
0173 1279 3235 4998 6425 7434 9243
0257 1342 3483 5043 6437 7491 9318
0420 1533 3541 5320 6723 7568 9346
0456 1812 3579 5440 6747 7751 9509
0527 1851 3650 5470 6845 7761 9560
0734 1899 3704 5638 6853 7955 9562
0771 1933 3965 5672 6854 8043 9586
0825 2380 4035 5793 6873 8187 9833
0841 2398 4045 5939 6895 8193 9928
0934 2455 4077 5968 6979 8366
1022 2616 4263 6087 7012 8414
1208 2650 4425 6094 7047 8432
1214 2852 4776 6111 7123 8848
1234 3087 4792 6195 7282 8981

# ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి గెలుపు

>> ఆకర్షించేందుకు పలు ప్రయత్నాలు చేసారు. అయితే కొంత మంది పట్టభద్రులు వారి జ్ఞానంతోను, దూర దృష్టితో ఆలోచించి చిరంజీవిరావు గెలుపునకు ఓట్లు వేసారని తెల్సింది. విశాఖలో వాడవాడలా అనేక కార్య క్రమాలను చేపట్టినా వైసిపి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.ఉత్తరాంధ్ర జిల్లాల్లోరెండు లక్షలకు పైగా ఓటర్లు తమ ఓటును ఈ ఎన్నికల్లో వినియోగించుకున్నారు. వేపాడ చిరంజీవిరావు రాజకీయాలకు పెద్దగా పరిచయం లేకపోయినా ఆయన విద్యావంతుడుకావడం, ఉద్యోగానికి రాజీనామా చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి నిల బడడం పట్టభద్రులు ఎంతో ప్రతిష్టగా తీసుకుని చిరంజీవిరావును గెలిపించారు.ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ప్రత్యేక పరిశీలకులు,ఎమ్మెల్యేలు ప్రతి ప్రజాప్రతినిధులు ఎంతోశ్రమించినా వారి ప్రయత్నాలు ఫలించలేదు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల మొదటి ప్రాధాన్యతా ఓట్ల లెక్కింపు పూర్తి, మొత్తం 8 రౌండ్లలో టిడిపి అభ్యర్థి ఆధిక్యం, పోస్టల్ బ్యాలెట్‌లతో మొత్తం పోలైన ఓట్లు 2,13,035, ఇందులో చెల్లని ఓట్లు 12,318కాగా, లెక్కించిన ఓట్లు 189017 ఎవరైనా అభ్యర్థి విజయం సాధించాల్సిన మొదటి ప్రాధాన్యతా ఓట్ల కోటా 94509 టిడిపి అభ్యర్థికి వచ్చిన ఓట్లు 82958.విజయానికి చేరేందుకు ఇంకా రావాల్సిన ఓట్లు 11551, మొదటి ప్రాధాన్యత ఓట్ల కోటా పూర్తి కాకపోవడంతో ఎలిమినేషన్ ప్రోసెస్‌కు వెళ్ళాలని ఎన్నికల అధికారులు నిర్ణయించారు. తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థిని ఎలిమినేట్ చేస్తూ అతనికి వచ్చిన ద్వితీయ ప్రాధాన్యతా ఓట్లను సంబంధిత అభ్యర్థికి కలుపుతూ వెళ్లే ప్రక్రియ ప్రారంభం అయ్యింది.

## ఇంకా సందిగ్ధంలో పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఫలితాలు

### రెండు స్థానాల్లో టిడిపి అభ్యర్థులు ముందంజ

### ఒక స్థానంలో టిడిపి, వైఎస్సార్సీ మధ్య నువ్వా, నేనా అన్నట్లు పోటీ

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో శాసనమండలికి ఈ నెల 13న జరిగిన శాసనమండలి ఎన్నికల ఫలితాలు ఇంకా పూర్తి స్థాయిలో వెలువడలేదు.మొత్తం తొమ్మిది స్థానాలకు ఎన్నికలు జరిగాయి. వీటిలో స్థానిక సంస్థలకు జరిగిన శాసనమండలి సభ్యుల ఎన్నికల్లో నాలుగు స్థానాలను అధికార వైఎస్సార్సీ సునాయాసంగా గెలుచుకుంది. ఈ ఎన్నికల్లో టిడిపి,బీజెపి, వామపక్షాలు బలపర్చిన అభ్యర్థులు భంగ పడ్డారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సీ ఎన్నికల్లో రెండు స్థానాలకు జరిగిన ఎన్నికల్లో వైకాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులే గెలచారు.ఉపాధ్యాయ వర్గాల్లో వైకాంగ్రెస్‌కు వ్యతిరేకత ఉందనకుంటున్న తరుణంలో రెండు స్థానాలు వైకాంగ్రెస్‌లో ఖాతాలపడటం ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహన్ని పెంచింది. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యా ఎమ్మెల్సీ స్థానంలో వైకాంగ్రెస్ అభ్యర్థి ఎంవీ రామచంద్రరెడ్డి ఘనం విజయం సాధించారు .అయితే మూడు పట్టభద్రుల స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాలు ఏలా ఉంటాయనే ఇంకా సందిగ్ధంగానే ఉన్నాయి. ఇప్పటికి రెండు నియోజకవర్గాల్లో టీడీపీ బలపర్చిన అభ్యర్థులు మొదటి రౌండ్ లెక్కింపులో దూసుకుని పోతున్నారు. మరో నియోజకవర్గంలో టీడీపీ, వైకాంగ్రెస్‌ల బలపర్చిన అభ్యర్థుల నడుమ నువ్వా నేనా అన్నట్లు సాగుతున్నాయి. దాదాపుగా పట్టభద్రుల నియోజకవర్గాల్లో గెలిచామన్న ఉత్సహంతో విజయో త్సవాలు సాగుతున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికలకు సెమిఫైనల్స్ గా భావించాలని రాజకీయ వర్గాలు చెప్పుకొచ్చినా ఇప్పుడు పెదవి కదపడంలేదు.

# మళ్లీ టిడిపి సభ్యుల సస్పెన్షన్

>> దశలో మరో 17 నిమిషాలు ఇస్తామని స్పీకరు తమ్మినేని సీతారామ్ మాట్లాడారు, బడ్జెట్ డొల్లతనం గురించి మాట్లాడటానికి తమకు అవకాశం ఇవ్వాలని టీడీపీ సభ్యులు నినాదాలు చేసారు.స్పీకరు తమకు మైక్ ఇవ్వాలంటూ పట్టుబట్టారు.కొందరు స్పీకరు తమ్మినేనితో వాగ్వాదానికి దిగారు. దాంతో ఆయన మండి పడ్డారు. ఎంతసహనం వహించినా పరిధి దాటి టీడీపీ సభ్యులు వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు.సభా సంప్రదాయాలు తెలియకుండా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ దశలో సభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్ నిలబడి ప్రతిపక్ష సభ్యులకు సభలో కూర్చునే ఓపిక లేదన్నారు.కావాలనే సభకు వచ్చి బయటకు వెళ్ళిపోవాలనుకుంటున్నారని వ్యాఖ్యానించారు.వారి దుర్మార్గపు వైఖరిని సహించడం సరికాదన్నారు.సభలో గందరగోళం సృష్టిస్తున్న బెండాళం అశోక్, అచ్చెన్ననాయుడు, గణబాబు, రామకృష్ణబాబు, రామరాజు, బాల వీరాంజనేయస్వామి, గద్దె రామ్మోహనరావు, ఏలూరి సాంబశివరావు, ఆదిరెడ్డి భవాని, చిన్న రాజప్పలను సభ నుంచి సస్పెండ్ చేయాలని బుగ్గన ప్రతిపాదించారు.ఈ ప్రతిపాదనకు ఏకగ్రీవ ఆమోదం లభించడంతో వారందరినీ స్పీకరు ఒక రోజు పాటు సభనుంచి సస్పెండ్ చేసారు.

# అవినాష్ రెడ్డి పిటిషన్‌ను కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

## సిబిఐ కఠిన చర్యలు తీసుకోకుండా నివారించలేమని స్పష్టీకరణ

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో తనపై సిబిఐ ఎలాంటి కఠినచర్యలు తీసుకోకుండా ఆదేశించాలని కడప ఎంపి అవినాష్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు డిస్మిస్ చేసింది. ఈ విషయంలో తాము సిబిఐకి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. వివేకానంద రెడ్డి హత్య కేసులో అనుమానితుడుగా ఉన్న అవినాష్ రెడ్డిని హైదరాబాద్ సిబిఐ అధికారులు మూడు సార్లు విచారించడం తెలిసిందే. ఒక దశలో అవినాష్ రెడ్డితో పాటు ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేస్తుందని వార్తలు రావడంతో దీనిపై అవినాష్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. తనను సిబిఐ వేధిస్తుందని, వివేకా హత్య కేసులో పనికిమాలిన ప్రశ్నలు వేస్తూ ఇబ్బందులకు గురిచేస్తోందని, తనను అరెస్టు చేసే ప్రమాదం వుందని, దీనిని వెంటనే నివారించాలని కోరుతూ ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల తొమ్మిదవ తేదీన ఈ పిటిషన్ దాఖలవగా ఇది శుక్రవారం నాడు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

## వారం - వర్జ్యం

18-3-2023 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
ఏకాదశి ఉ.08-26; త.ద్వాదశి తె.06-00
శ్రవణం రా.10-25
వర్జ్యం రా.02-08 ల 03-37
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. సామాన్య ధన లాభం.

**వృషభం:** కుటుంబ సౌఖ్యం. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**మిథునం:** దంపతుల మధ్య మనస్పర్థలకు అవకాశం. ఓర్పు అవసరం.

**కర్కాటకం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ముఖ్యమైన పనులు పూర్తి.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులుంటాయి. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**కన్య:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల:** ఖర్చులు అధికంగా ఉంటాయి. అనుకున్న పనులు పూర్తి చేయలేరు.

**వృశ్చికం:** ఆకస్మిక ధన లాభం. స్త్రీలకు ఉత్సాహంగా గడుస్తుంది.

**ధనుస్సు:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

**మకరం:** వ్యాపారులకు సమస్యలు. కోర్టు విషయాలు సానుకూలం.

**కుంభం:** ఖర్చులు అధికం. ఆరోగ్య సలహాలు పాటించండి.

**మీనం:** రుణాలు చేస్తారు. కుటుంబ సభ్యుల మధ్య వ్యతిరేకతలు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# తూర్పు రాయలసీమ పట్టభద్రుల స్థానం టిడిపి కైవసం?

## శ్రీకాంత్ చౌదరి ముందంజ

## అధికారిక ప్రకటనే తరువాయి



కంచర్ల శ్రీకాంత్

**కందుకూరు(నెల్లూరు) మార్చి17, ప్రభాతవార్త:** శాసనమండలి ఎన్నికల్లో టిడిపి హవా కొన సాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎన్నికల ఓట్లు లెక్కింపు గత రెండురోజులుగా జరుగుతోంది. తూర్పు రాయల సీమ ఉపాధ్యాయస్థానం చంద్రశేఖర్‌రెడ్డి(వైసిపి) అనూన్యంగా దక్కించుకున్నారు. అధికారికంగా ఆయన ఎన్నికైనట్లు చిత్తూరు కలెక్టర్ శుక్రవారం మధ్యాహ్నం ప్రకటించారు. పట్టభద్రుల స్థానంలో టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ఆధిక్యంలో ఉన్నారు. 7రౌండుల్లోనూ ఆయన మెజారిటీ కొనసాగింది. ఆయనకు సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థిపై 27,262ఓట్లుపై మెజారిటీ లభించింది. శుక్రవారం సాయంత్రానికి ఆయన ఆ స్థానంలో టిడిపి అభ్యర్థి హవా కొన సాగింది. అయితే 50 శాతం మేర ఓట్లు రావాల్సి ఉండటంతో రెండో ప్రాధాన్యత ఓట్లును లెక్కింపు ప్రక్రియ శుక్రవారం సాయంత్రం 6గంటలకు మొదలు పెట్టారు. శ్రీకాంత్ విజయం సాధించాలంటే కేవలం 11,662 ఓట్లు మాత్రమే రావాల్సి ఉంది. ఇందులో మొదటి రౌండ్‌లో కూడా శ్రీకాంత్‌కు ఆధిక్యత కనపడింది. తెలుగుదేశం హవా కొనసాగుతోంది. విజయబాటలో టిడిపి ఉన్నా అధికారకంగా శనివారం ఎన్నికల అధికారులు గెలుపు ప్రకటన చేయాల్సిన తరువాయే. టిడిపి అభ్యర్థి శ్రీకాంత్ పూర్తిస్థాయిలో మెజారిటీ సాధించినట్లు టిడిపి వర్గాలు సంబరాలు చేసుకుంటున్నారు. ఒంగోలు, నెల్లూరు, చిత్తూరు జిల్లాలోని 36 అసెంబ్లీ, 6 పార్లమెంట్ స్థానాల్లో ఈ ఎన్నిక జరిగింది. తెలుగుదేశం, వైసిపి పట్టభద్రుల స్థానాల్లో పోటీ పడగా వైసిపి అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిపై టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చౌదరి 27,266ఓట్ల మెజారిటీతో విజయం వైపు పయనించారు. ఈ ఎన్నికల్లో విద్యావంతులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో ఎన్నికల్లో తమ ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి విమర్శి స్తున్నట్లుగా ఆ వర్గాల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కనపడినట్లుగా ఈ పోలింగ్ రిజల్ట్ స్పష్టంగా కనపడుతోంది.

# ఇదీ ప్రభుత్వ వ్యతిరేకతే!

## తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా శ్రీకాంత్ విజయం



**తిరుపతి,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జరిగిన శాసనమండలి ఎన్ని కల్లో తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా టిడిపి బలపరిచిన కంచర్ల శ్రీకాంత్ విజయం ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో అధికార వైసిపి నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు కుట్రలు,అక్రమాలకు పాల్పడినా యువత,పట్టభద్రులు టిడిపి పక్షాన నిలబడి రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకతపై అనూహ్య తీర్పునిచ్చారన్నారు. ఇదే ఊపు 2024 ఎన్నికల్లోనూ రాష్ట్రప్రజలు స్పష్టంగా ఓటు ద్వారా వైసిపికి బుద్ధిచెబు తారని అన్నారు. తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ సుమారుగా మొదట ప్రాధాన్యతలోనే 27వేల ఓట్ల పైచిలుకు మెజార్టీతో ఉన్నారు. ఆయన విజయంపై టిడిపి తిరుపతి నియోజకవర్గ నాయకులు ఎం.సుగుణమ్మ, వి.పుష్పావతియాదవ్, కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ, మబ్బుదేవ నారా యణ రెడ్డి, సూరాసుధాకర్‌రెడ్డి, బుల్లెట్‌రమణ, కుమారమ్మ, ఆర్‌పి శ్రీనివా సులు తదితరులు సంబరాలు చేసుకుని స్వీట్లు పం చిపెట్టు కున్నారు. 2024 ఎన్నికలకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, జగన్ పాలనపై విసిగి ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు ఓటుతో సమాధానం చెప్పనున్నారని టిడిపి నాయకులు తెలిపారు.

# ఒకే ఇంట్లో ముగ్గురు ఆత్మహత్య

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర శివారు గొల్ల పూడిలో విషాదఘటన చోటు చేసుకుంది. ఎటువంటి కష్టమొచ్చిందో, ఎవ్వరేమన్నారో పాపం ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు తెల్లవారే జాము సమయంలో విగత జీవులుగా మారారు, గొల్లపూడిఇలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం ప్రాంతంలో కొత్తమాసు రాజేశ్వరి, నాగఫణీంద్ర, వెంకటసాయి మెహన సుధ నివాసముం టున్నారు. ఒకే కుటుంబానికి చెందిన వీరు ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారంతో ఇవ్వడంతో వెలుగులోకి వచ్చింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకునా న్నరు. ఎందుకు ఆత్మహత్య చేసుకుని ఉంటారనే కోణంలో అన్వేషణ చేస్తున్నారు. కారణాలు ఏవైనా ఒకేసారి ఒకే కుటంబంలో ముగ్గురు మృత్తి చెందడం స్థానికులను కలచివేసింది.

# వడ్డీ మాఫీలతో బకాయిలు చెల్లించండి

## మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్



**శ్రీకాళహస్తి,మార్చి 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో పేరుకు పోయిన బకాయిలను వడ్డీ మాఫీలతో చెల్లించుకోవచ్చునని ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని దానిని వాడుకోవాలని బకాయిలు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ బి.బాలాజి నాయక్ పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పన్ను చెల్లింపుదారులకు మంచి అవకాశం కల్పించి వడ్డీలను మాఫీచేసిం దన్నారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో ఏళ్ళు తరబడి సుమారు 12కోట్లు రూపా యలు పన్నులు బకాయిలున్నాయన్నారు. ఈ మొత్తంలో సుమారు రూ.4కోట్లు వడ్డీ ఉందన్నారు. వడ్డీలను మినహాయించి పన్నులు చెల్లిస్తే సుమారు రూ.8కోట్లు వసూలు అవుతుందని వివరించారు.

**అభివృద్ధి పనులకు ఊతం:** పాత బకాయిలు వసూలు అయితే అభివృద్ధికి ఊతంగా ఉంటుందని కమిషనర్ బి.బాలాజి నాయక్ వివరించారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో ఇప్పటికే ఎన్నో ప్రాజెక్టులు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సహకారంతో చేపట్టామన్నారు. సచివాలయ వ్యవస్థ పటిష్టికరణకు సచివాలయ సొంతభవనాలను నిర్మిస్తున్నామన్నారు. ఇక ప్రజలకు సేవలందించుటకు వాలంటీర్లు,సచివాలయ సిబ్బంది పని చేస్తున్నారని వివరించారు. పలు వార్డుల్లో రోడ్లు, కాలువలు నిర్మించాల్సి ఉందన్నారు. అలాగే పలు లే అవుట్ కాలనీల్లో మౌళిక సదుపాయాల్లేవన్నారు. అంతేకాక పట్టణంలోని నాలుగు మాడావీధుల్లో పురాతన కాలం నాటి కాలువలు నేటి అవసరాలను తీర్చలేకున్నాయి. కాబట్టి పాత బకాయిలు వసూలు అయితే అభివృద్ధికి ఎంతో దోహద పడుతుందని వివరించారు.

**సిబ్బంది పరుగులు:** మార్చి చివరిలో రెగ్యూలర్ పన్నుల బకాయిలు వసూళ్ళకు సిబ్బంది పరుగులు తీస్తున్నారని ప్రస్తుతం ప్రభుత్వం రూపొందించిన వడ్డీ మాఫీల పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. శ్రీకాళహస్తిలోని పన్నుల చెల్లింపు దార్లు మున్సిపాలిటితో సహాకరించాలని కోరారు. ఇలాంటి సదవకాశం మళ్ళీ రాదని కమిషనర్ బాలాజి నాయక్ వివరించారు. కొత్తగా ప్రభుత్వం తీసుకున్ననిర్ణయంను ప్రజలకు తెలియజేయటానికి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ రెవెన్యూశాఖలు ఇంటింటికి వెళ్ళి ప్రజలకు అవగాహన కల్గిస్తున్నారని వివరించారు. ఈ సారి పాతబకాయిలతోపాటు ఈ ఏడాది పన్నులు కూడా నూరు శాతం వసూలు చేస్తామని కమిషనర్ వివరించారు.

# నాలుగో రోజు కొనసాగిన మండలి

## టిడిపి సభ్యుల వాయిదా తీర్మానాలను తిరస్కరించిన చైర్మన్

**సచివాలయం, మార్చి17, ప్రభాతవార్త:** రాష్ట్రశాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు అధ్యక్షతన శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగానే సభ్యులు జాబ్ క్యాలెండర్‌పై కెఎస్ లక్ష్మణరావు, ఇళ్ల వెంకటేశ్వ రరావు షేక్ సాబ్జీ ఇచ్చిన వాయిదా తీర్మానంపై కోరిన చర్చను నిత్యా వసరాల పెరుగుదలపై దీపక్ రెడ్డి అశోక్ బాబు దువ్వారపు రామారావు మంతెన సత్యనారాయణ రాజు తదితరులు ఇచ్చిన వాయిదా తీర్మానంపై కోరిన చర్చను తిరస్కరిస్తున్నట్టు చైర్మన్ ప్రకటించారు. అనంతరం ప్రశ్నోత్తరాల కార్యక్రమం చేపట్టారు. దేవాలయాల వివరాలపై కొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇస్తూ వార్షికాదాయం ఒక లక్ష రూపాయలు లోపు ఉన్న ఆలయాలకు వర్తిస్తుందని తెలిపారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు తెగల ఇతర వెనుకబడిన వర్గాల ఆవాసాలలో ఉంటే దేవాలయాల్లో పనిచేస్తున్న పూజారులకు కూడా అర్చనలు తదితర కార్యక్రమాలపై అవసరమైన శిక్షణ అందించడం వారికి కూడా పథకం వర్తింపు చేయడం ద్వారా అంబేద్కర్ మహాశయుని ఆశయమైన అధ్యాత్మిక ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించాడు. రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాలో కొనుగోలు చేసిన ధాన్యం పరిమాణం, చెల్లింపుల వివరాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కారుమూరి నాగేశ్వరరావు సమాధానం ఇచ్చారు. అనంతరం రాష్ట్రంలో వైఎస్సార్ ఫించన్ కానుక పథఖంలో ఇప్పటివరకు మంజూరు చేసిన కిత్త పింఛనులు వివరాలపై సభ్యులు అడిగిన ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు జూన్ 2019 జూన్ నుంచి ఇప్పటి వరకు వివిధ కేటగిరీలలో 24,69,765మందికి మంజూరు చేయగా రూ. 66,823.58కోట్లు ఖర్చు చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ఆరోగ్య సంరక్షణ సదుపాయాలను అందుబాటులో తీసుకురావడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు అడిగిన ప్రశ్నలకు మంత్రి విడుదల రజిని విపులంగా సమాధానం ఇచ్చారు. అనంతరం మండలి మాజీ సభ్యుడైన పీవీచలపతిరావు మృతికి సంతాప సూచకంగా సభను రెండు నిమిషాల పాటు మౌనం పాటిస్తున్నామని చైర్మన్ ప్రకటించారు. అయితే సభ ప్రారంభం కాగానే టీడీపీ సభ్యులు నిరసన తెలిపి సభ నుంచి వాకౌట్ చేశారు.

# వడ్డీకాసులవాడి కానుకల లెక్కింపు వీక్షణ భాగ్యమేదీ?

## 40రోజులు కావస్తున్నా పరకామణికి భక్తుల అనుమతి 'నో'

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజువారీగా సరాసరి 4కోట్ల రూపాయలుపై మాటే ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి హుండీ కానుకల ద్వారా ఆదాయం చేకూరుతోంది. బెంగుళూరుకు చెందిన దాత మురళీకృష్ణ సహకారంతో ఈ కానుకలు లెక్కింపును ఆలయం వెలుపల సువిశాల అధునాతన పరకామణిభవనంలోకి మార్చారు. ఫిబ్రవరి 5వతేదీ శుభముహూర్తంలో నూతన పరకామణి భవనంలోకి కానుకలు లెక్కింపు ప్రక్రియ మార్చుచేసి నిరంతరాయంగా హుండీ లెక్కిస్తున్నారు. నూతన భవనంలో ఏ రోజు హుండీ అదేరోజు లెక్కించే అవకాశం కలిగింది. ఈ భవనంలో హుండీ కానుకల (పరకామణి)లెక్కింపు చేపట్టే విధానాన్ని భక్తులు కూడా వీక్షించేలా సౌకర్యాలు కల్పించారు. అయితే నలభైరోజులు కావస్తున్నా ఆసక్తి ఉన్న భక్తులు కూడా పరకామణి లెక్కింపు వీక్షించే భాగ్యం కలగలేదు. రోజువారీగా తిరుమలకు లక్షమంది వరకు భక్తులు వస్తుండగా సరాసరి 70వేలమంది వరకు భక్తులకు గోవిందుని దర్శనం చేయిస్తున్నారు. భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా హుండీకి సమర్పిస్తున్న కానుకలు కూడా 4కోట్ల రూపాయలు పైమాటే. ఈ పరకామణి లెక్కింపును గతంలో ఆలయం లోపల ఉన్నప్పుడు భక్తులు వీక్షిస్తూ బయటకు వచ్చేవారు. నూతన భవనంలోకి మార్పుచేయడంతో సాఫీగా కానుకల లెక్కింపు వీక్షించేలా బుల్లెట్‌ప్రూఫ్ అద్దాలు కూడా అమర్చారు. అయితే ఇప్పటివరకు భక్తులను అనుమతించడంలో టిటిడి సాహసం చేయలేదు. రోజువారీగా ఆలయం లోపల ఉన్న వడ్డీకాసులవాని హుండీకి ఆదాయం లభిస్తున్న విషయం తెలిసిందే. బుధవారం మార్చి 15వతేదీ హుండీ ఆదాయం 3.96కోట్లు రూపాయలు లభించగా,14వతేదీ 3.60కోట్లు, 13వతేదీ 5.65కోట్లు, 12న 3.81కోట్లు, 11న 3.82కోట్లు, 10వతేదీ 3.80కోట్లు రూపాయలు ఇలా వరుసగా చేకూరింది. వీటిల్లో విదేశీ కరెన్సీతోబాటు చిల్లరనాణేలు ఉంటాయి. వీటన్నిటినీ వేర్వేరు చేసి పరకామణి సిబ్బంది లెక్కిస్తుంటారు. ఈ లెక్కింపును సామాన్యభక్తులు కూడా వీక్షించేలా టిటిడి అధునాతన సౌకర్యం కల్పించింది. గతంలోఆలయంలోపల పరాకమణి లెక్కింపు ఉం డటంతో దర్శనానికి వెళ్ళిన భక్తులు మాత్రం ఆనందనిలయుడిని దర్శిం చుకున్న తరువాత వెలుపలకు వచ్చేసమయంలో వీక్షించే అవకాశం కలుగుతుంది. లేకుంటే భక్తులు పరకామణి వీక్షించలేరు.





**భక్తుల వీక్షణభాగ్యం ఎప్పుడో!:** వడ్డీకాసులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి మొక్కుబడుల రూపంలో భక్తులు హుండీకి కానుకలుగా సమర్పించే నగదును పరకామణిలో లెక్కిస్తారు. ఇక్కడ ఉదయం నుంచి రాత్రి వరకు జరిగే హుండీ కానుకల లెక్కింపును ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు ఆసక్తి ఉన్న వాళ్ళు వీక్షించేందేకు వీలుగా నూతన పరకా మణి భవనానికి బుల్లెట్‌ప్రూఫ్ అద్దాలు అమర్చారు. ఈ కానుకల్లో బం గారు. వెండి ఆభరణాలతోబాటు కరెన్సీ నోట్లు, చిల్లర నాణేలు, విదే శాలకు చెందిన నోట్లు, నాణే లు వస్తుంటాయి. వీటన్నిం టినీ ఏరోజుకారోజు వేరుచేసి లెక్కించి ఖజానాకు తరలిస్తుం టారు. సరాసరి రోజుకు 9దఫాలుగా హుండీలోని కానుకలు పరకామణికి తరలించి లెక్కిస్తుంటారు. బుల్లెట్‌ప్రూఫ్ అద్దాలను అమర్చి ధుమ్ము,ధూళి బయటకు రాకుండా వీలుంది. భక్తులను పరకామణి వీక్షించే భాగ్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# భారత భవిష్యత్ విద్యార్థులే

## సమాజ అభివృద్ధి పరిశోధనలు చేయండి

## నూతన ఆవిష్కరణపై దృష్టిసారించాలి

## అకడమిక్ ఎగ్జిబిషన్‌లో డిఆర్‌డిఎల్ డైరెక్టర్ శ్రీనివాసమూర్తి, విసి రాజశేఖర్



ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న విసి ఆచార్య రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి17, ప్రభాతవార్త:** భవిష్య భారత్ నిర్మాతలు విద్యార్థులేనని హైదరాబాద్‌లోని డిఆర్‌డిఎల్ డైరెక్టర్ డా॥జి.ఎ.శ్రీనివాసమూర్తి అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మూడు రోజులుగా జరుగుతున్న అకడమిక్ ఎగ్జిబిషన్-2023 శుక్రవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలు ఆకాశమేహద్దుగా ఉండాలన్నారు. వాటిని ఆచరణలో పెట్టేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ఆలోచనలను పదునుపెట్టేందుకు, నిగూడంగా దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయన్నారు. ప్రతీ రంగంలో నిష్ణాతులుగా ఎదగాలని, నైపుణ్యాలు పెంచుకుని దేశ ఔన్నత్యాన్ని ఇనుమడింపచేయాలని సూచించారు. మీలోఉన్న నైపుణ్యాలతో భవిష్యత్‌లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి హోదాలు కూడా అదిరోహించేలా ఎదగాలన్నారు. వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ యూనివర్సిటీ ఉన్నతంగా ఎదగడానికి విద్యార్థులు సాధిస్తున్న ప్రగతి ముఖ్యకారణమన్నారు. విద్యార్థుల ఉన్నతికి నిరంతరం కృషి చేస్తామన్నారు. మీలో ఉన్న ప్రతిభకు పదునుపెట్టాలని అందుకు వర్సిటీ తనవంతు సహకారం అందచేస్తుందన్నారు. మూడు రోజుల ఈ అకడమిక్ ఎగ్జిబిషన్‌లో ఎన్నో నూతన ఆవిష్కరణలు వచ్చాయని వాటిని కార్యరూపంలోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం సిడిసి డీన్,ఎగ్జిబిషన్ కన్వీనర్ ఆచార్యకె.మదుబాబు, రెక్టార్ ఆచార్య వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణలు విజేతలకు బహుమతులు అందజేశారు.

# వరదరాజస్వామి మూల విరాట్ తొలగింపు

## నూతన రాతి కట్టడంతో ఆధ్యాత్మిక శోభ: చైర్మెన్

**శ్రీకాళహస్తి,మార్చి 17 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన వైష్ణవాలయం ప్రసన్న వరదరాజస్వామి ఆలయం పునర్నిర్మాణం కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం జనం సమక్షంలో సిసి కెమెరాలు, డ్రోన్ నిఘాతో మూలవిరాట్లును తొలగించారు. ఆలయ ధర్మకర్తల మండలి అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యుల సమక్షంలో ఆలయాధికారులు మూల విరాట్టును తొలగించారు. శ్రీకాళహస్తిలోని పట్టణ నడిబొడ్డులో వెలసిన ప్రసన్న వరదరాజస్వామి ఆలయం అతి పురాతనమైనది. పాతికేళ్ళ క్రితం వరకు ఈ ఆలయాన్ని టిటిడి వారు నిర్వహించే వారు. అయితే పరిపాలనా సౌలభ్యం కోసం అప్పటి పాలకులు ఈ ఆలయ నిర్వహణను శ్రీకాళహస్తీశ్వరాలయానికి అప్పగించి ఇక్కడ పాలకమండలిని నియమించే వారు. అయితే కాలక్రమేణ ఈ సంప్రదాయం కనుమరుగైంది. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలే ఇక్కడ కూడా పర్యవేక్షిస్తున్నారు. ఈ నేపధ్యంలో ప్రస్తుత శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి గత ఏడాది మార్చి 1న ప్రమాణ స్వీకారం చేసారు. ధార్మికత భావాలు, అవగాహన కల్గిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పురాతన ఆలయాలను జీర్ణోద్ధారణ గావించుటకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపధ్యంలో ప్రసన్న వరదరాజస్వామి జీర్ణోద్ధారణకు పూనుకోగా రాష్ట్ర దేవాదాయశాఖ స్థపతి పరిశీలించి ఆలయానికి ఉపయోగించిన రాళ్ళు కూడా భిన్నమైనవని ఇక్కడ కొత్త కట్టడమే శరణ్యమని నిర్ణయించారు. దాంతో ఈ సమస్యను ధర్మకర్తల మండలిలో చర్చించారు. అంతేకాక స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో సమీక్షించారు. ఇక్కడ కొత్తకట్టడం చేపట్టడానికి రూ.4కోట్లతో అంచనాలు తయారు చేసారు. ధర్మకర్తల మండలి,పాలకుల అభిప్రాయాల మేరకు ఆలయ ఇఓ. వికెసాగర్‌బాబు సహాకరించారు. టెండర్ల స్థాయి దాటిన తరువాత కొంత కాలం పనులు ప్రారంభించలేదు. దాంతో మరో సారి ఇంజనీరింగ్ అధికారుల మీద కస్సు బుస్సు లాడి చివరకు కంట్రాక్టర్‌ను పనులకు శ్రీకారం చుట్టారు. ఆలయాన్ని మొత్తం తీసేసిన తరువాత స్వామి మూలవిరాట్టును తొలగింపుకు నిర్ణయించారు. శుక్రవారం సుమూహూర్తంగా నిర్ణయించారు.

**విగ్రహం తొలగింపు:** పురాతన కాలంలో ఇక్కడ పరిపాలించిన రాజులు నిర్మించిన ఆలయంలో ప్రసన్న వరదరాజస్వామి విగ్రహాన్ని ప్రతి ష్టించారు. అయితే దీనిని తొలగింపుకు భారీ యంత్రాలు ఉపయోగించినా ఇబ్బంది ఏర్పడింది. సుమారు మూడుగంటల పాటు శ్రమించి విగ్రహాన్ని తొలగించి భద్రపరచారు. ఈ సందర్భంగా పట్టణ వాసులు, భక్తులు, రెవెన్యూ అధికారులు,పోలీసుల సమక్షంలో అధికారులు చొరవ తీసుకున్నారు. భక్తులు గోవిందనామస్మరణ చేస్తుండగా భక్తి శ్రద్ధలతో తొలగించి ధాన్యాగారంలో భద్రపరచారు. కాగా విగ్రహం తొలగించిన తరువాత మరో పది అడుగుల వరకు తవ్వారు. గుప్త నిధుల వివాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు.

**కొత్త కట్టడంతో ఆధ్యాత్మిక శోభ:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉందని ఇక్కడ ప్రతి రోజూ భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారని అలాగే ఇక్కడ ప్రతి నిత్యం ధార్మిక సభలు జరుగుతాయని కాబట్టి కొత్త కట్టడంతో ఆధ్యాత్మిక శోభ విల్లి విరుస్తుందని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. ఇక్కడ ఆలయ నిర్మాణానికి ఈ నెల 23న సుమూహూర్తంగా నిర్ణయించినట్లు చైర్మెన్ వివరించారు. రానున్న వైకుంఠ ఏకాదశికి కొత్త ఆలయంలో పూజలు నిర్వహించే టట్లు ప్రణాళిక రూపొందించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమాల్లో సింగరాజు ప్రకాశం పంతులు, శర్మమణి కంఠ శర్మ, దేవస్థానం పాలకమండలి సభ్యులు కొండూరు సునీత, పసల సుమతి, రమాప్రభ ఇఇ మురళీధర్‌రెడ్డి, ఆలయ సూపరింటెండెంట్ లోకేష్ రెడ్డి, దేవాదాయధర్మాదాయశాఖ తనికీ దారు ఫణిరాజశైన, ఎఇఒ సతీష్ మాలిక్ ఆలయ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్ స్థపతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మూలవిరాట్టును తొలగిస్తున్న దృశ్యం



## జ్యోతిర్లింగాలు, అష్టాదశశక్తి పీఠాల్లో కెల్లా

# తిరుమల వెంకన్న గొప్పదేవుడు

## చెన్నైలో విశాఖశారదాపీఠాధిపతి స్వరూపానందస్వామి

**తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని జ్యోతిర్లింగాలు, అష్టాదశశక్తి పీఠాల్లోకెల్లా కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి గొప్పదేవుడని విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందస్వామి కొనియాడారు. ప్రపంచంలో వేదాలు ఇంకాబతికి ఉన్నాయంటే అది శ్రీవేంకటేశ్వరస్వామి దయేనని, స్వామి వేదపరిరక్షకుడని తెలిపారు. మురుగన; శ్రీవేంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవార్ల ఆశీస్సులతో తమిళనాడు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వరూపానంద ఆశీర్వదించారు. తమిళనాడు చెన్నైనగరంలోని జిఎన్ చెట్టివీధిలో టిటిడి నూతనంగా నిర్మించిన పద్మావతి అమ్మవారి ఆలయ మహాకుంబాభిషేకం శుక్రవారం శాస్త్రోక్తంగా, అత్యంత వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందస్వామి పాల్గొని అనుగ్రహ భాషణం చేశారు. తిరుచానూరు పద్మావతిఅమ్మ చెన్నై నగరవాసులను ఆశీర్వదించడానికి ఇక్కడ కొలువుదీరారని స్వరూపానందస్వామి సంతోషం వ్యక్తం చేశారు. అమ్మ ఆశీస్సులు పొందుతున్న చెన్నై వాసులు అదృష్టవంతులని చెప్పారు. పద్మావతిఅమ్మవారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించిన సినీనటి కాంచన వారి కుటుంబసభ్యులు, ఆలయ నిర్మాణానికి టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, స్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డిసహకరించి, అద్భుతంగా నిర్మించారని అభినందించారు. శ్రీవేంకటేశ్వరస్వామివారు ఆంధ్రప్రదేశ్ ఏడుకొండలపై ఉన్నా తమిళులు తమ సొంతదైవమ్‌గా భావిస్తారని స్వరూపానంద తెలిపారు. అత్యంత శాస్త్రోక్తంగా పద్మావతి అమ్మవారి ఆలయ మహాకుంభా భిషేకం జరిగింది. ఈ కార్యక్రమాల్లో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక ఆలయ సలహామండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి. టిటిడిజెఇఒ వీరబ్రహ్మం, ఆగమసలహాదారు శ్రీనివాసాచార్యులు, ఎస్వీబిసి సిఇఒషణ్ముఖకుమార్, సిఇనాగేశ్వరరావు, ఎస్ఇలు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఆలయడిప్యూటీ ఇఒ విజకుమార్, విజిఒ మనోహర్‌పాల్గొన్నారు. మహాకుంబాభిషేకం అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు.



# మెట్లమార్గంలో నడిచి వెంకన్నను దర్శించుకోవడం పుణ్యఫలం

## వేడుకగా మెట్లోత్సవం

**తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** ఎందరో మహనీయులు భక్తిప్రపత్తులతో మెట్లమార్గంలో నడచివెళ్ళి ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని పుణ్యఫలం అందుకున్నారని అన్నమాచార్యప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ ఆకెళ్ళ విభీషణశర్మ తెలిపారు. పురందరదాసులు, వ్యాసరాజయతీశ్వరులు, అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు వంటి మహనీయులు భక్తిప్రపత్తులతో తిరుమల కొండలను అధిరోహించి, స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తిచేశారని వివరించారు. తాళ్ళపాక అన్నమయ్య 520వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో తిరుపతి అలిపిరి పాదాలమండపం వద్ద మెట్లోత్సవం నిర్వహించారు. అన్నమయ్య తన సంకీర్తనలతో భక్తి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి,సామాజిక చైతన్యాన్ని తీసుకువచ్చారని చెప్పారు. అన్నమయ్య తన భక్తిసంకీర్తనలతో సామాజిక, మానసిక శాస్త్రవేత్తగా సమాజాన్ని నడిపించార న్నారు. వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన అన్నమాచార్యప్రాజెక్టు,దాస సాహిత్యప్రాజెక్టు కళాకారులు భజనలు చేసుకుంటూ సప్తగిరులను అధిరోహించి స్వామివారిని దర్శించుకున్నారు. అలిపిరి మెట్ల మార్గంలో కళాకారులతో కలసి భక్తులు పరవశించి గోష్ఠిగానంలో అడుగేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కృష్ణమూర్తి, టిటిడి అదనపు ఎఫ్ఎసిఎఒ రవిప్రసాదు,సిఎఒ శేషశైలేంద్ర, ఎస్వీమ్యూజియం ప్రత్యేక అధికారి కృష్ణారెడ్డి, అన్నమాచార్యవం శీయులు, భజనమండలి సభ్యులు పాల్గొన్నారు.

# రెండురోజులు విఐపి బ్రేక్‌కు సిఫార్సులు తేవద్దు

## 21,22 తేదీల్లో విఐపి బ్రేక్ రద్దు

## 22న వెంకన్న ఆలయంలో ఉగాది ఆస్థానం

**తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 22వతేదీ బుధవారం తెలుగు నూతన "శోభకృత్‌నామసంవత్సర"ఉగాది పర్వదిన ఆస్థానం శాస్త్రోక్తంగా జరగనుంది. ఈ సం దర్భంగా 21,22తేదీల్లో విఐపి బ్రేక్ దర్శ నాలు టిటిడి రద్దు చేసింది. అలాగే 20,21 వతేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలకు సంబం ధించి సిఫార్సు లేఖలు స్వీకరిం చబడవు.

**బంగారు వాకిలిలో ఆస్థానం:** శ్రీవేంకటేశ్వ రస్వామి కొలువైన ఆనందనిలయానికి ముందు బంగారువాకిలిలో 22వతేదీ బుధవారం తెల్లవారుజామున 3గంటలకు సుప్రభాతం అనంతరం ఆలయ శుద్ధి చేస్తారు. ఉదయం 6గంటలకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారికి, విశ్వక్సే నుల వారికి విశేష సమర్పణ జరుగుతుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విమానప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత వెంకన్న మూలవిరాట్టుకు, ఉత్స వమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేస్తారు. ఆ తరువాత పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమపండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్స వం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్స వం టిటిడి రద్దు చేసింది.

# తిరుమలలో ఉరుములు, మెరుపులతో జోరు వర్షం

**తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** ఉపరితలద్రోణి ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడా కురుస్తున్న వర్షం శుక్రవారం సాయంత్రం తిరుమల కొండపై ఉరుములు,మెరుపులతో జోరుగా కురిసింది. సాయంత్రం 5.30గంటల ప్రాంతంలో కొద్దిసేపు జోరు వర్షం కురవడంతో తిరుమలకొండ కొంత చల్లబడింది. గత రెండునెలలుగా తిరుమలో కూడా 35డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. మండే ఎండలు భక్తులపై ప్రభావం చూపింది. దీనికితగ్గట్లు కొద్దిసేపు శుక్రవారం సాయంత్రం కురిసిన ఉరుములు మెరుపుల వర్షంతో భక్తులు ఆలయంలో పలకు, దర్శనానంతరం వెలుపలకు వర్షంతో ఆనందిస్తూ తడిసి ముద్దయ్యారు.

**VIJAYAWADA MUNICIPAL CORPORATION**

'E' Procurement Notice No.62/VMC/CDB/2022-23, Dt: 17-03-2023

Roads, Housing, GGMP, De-silting, Drains, Steps, Pavers, G.I, Hand Bores, Water Supply, Paintings, Repairs, Retaining Wall, Culverts, Toilets, GLSR, Annual Maintenance (105 Works)- Est. Amount 2308.57 Lakhs.

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen:

@www.tender.apeprocurement.gov.in

Sd/- For COMMISSIONER


వార్త

ఎంతగా ప్రచారం చేసినా
అధర్మం ధర్మం కాదు.
-బెంజమిన్ డిజ్రాయిలీ
-మహాత్మాగాంధీ

# పటిష్టమైన చట్టమే పరిష్కారం!


విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అపజయాలు ఎదురైనా, మరెన్ని ఎదురు దెబ్బలు తగిలినా, విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెణకడు, బెదరడు. ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే వ్యక్తికి విశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బ తగిలినా తట్టుకోలేడు. తనకుతానుగా సమిధై పోతాడు. అందుకే విశ్వాసం అనేది మానవ జీవన పోరాటంలో ఎంతోముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే భారత దేశంలో అన్నం పెట్టే రైతన్నలే నష్టాలను భరించలేక, ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు ఎవరూ లేరనే నిరాశానిస్పృహలతో తమలోతాము కృంగికృశించి మరో గత్యంతరంలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎవరెన్ని మాటలు చెప్పినా, ఎన్ని వాగ్దానాలు చేసినా ఈ మారణహోమం ఆగడం లేదు. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని, రైతుల ఆదాయాన్ని రెట్టింపుచేస్తామని చెప్పిన పెద్దలు ఐదేళ్లలో పెట్టుబడిని రెట్టింపు చేశారుతప్ప ఆదాయం విషయంలో ఏమాత్రం చొరవచూపలేకపోయారు. కనీస మద్దతుధర ప్రకటిస్తున్నా పెరిగిన ఎరువులు, క్రిమి సంహారక మందులతోపాటు సాగు ఖర్చులకు పొంతన ఉండడం లేదు. ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా, మరెన్ని కోట్లాది రూపాయలు సబ్సిడీ రూపంలో అందిస్తున్నా రైతులను ఆ నష్టాల సుడిగుండం నుంచి కాపాడలేకపోతున్నారు. అన్నింటికంటే మించి తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్ లాంటి పథకాలు ఎంతో చేయూతనిస్తున్నాయి. ఇన్ని రకాలుగా రైతులకు చేయూత నిస్తున్నా రైతుల ఆర్థికపరిస్థితి ఏమాత్రం మెరుగుపడక పోగా రోజురోజుకు దిగజారిపోతున్నది. వ్యవసాయరంగమే ఒక పెద్ద సంక్షోభంలోకి కూరుకుపోతున్నది. అందుకు కారణాలు ఏమిటో? కారకులు ఎవరో? తెలియందేమీ కాదు. ప్రకృతి సృష్టించే విపత్తులను ఏదోరకంగా భరిస్తున్నారు. కానీ తోటిమానవుడు చేస్తున్న మోసాల నుండి బయటపడలేక కుప్పకూలుతున్నారు. వ్యవసాయానికి మూలం విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు అనేది జగమెరిగిన సత్యం. విత్తేదగ్గర నుండి విక్రయించే వరకు అన్నిస్థాయిల్లో తోటిమనుషుల దగాకు రైతు బలైపోతున్నాడు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. ఏపార్టీ అధికారంలో ఉన్నా రైతులకు మాటలు, దళారులకు మూటలు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. నాసిరకం విత్తనాలు, క్రిమి సంహారక మందులు సరఫరా కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు అవసరమైతే చట్టాన్ని మరింత పకడ్బందీగా రూపొందిస్తామని గత రెండు దశాబ్దాలుగా పాలకులు పదేపదే చెబుతున్నారు. అవన్నీ మాటలకే పరిమితమవుతున్నాయి. నాసిరకం తగ్గకపోగా యేడాదియేడాదికి పెరిగిపోతున్నాయి. సీజన్ ప్రారంభదశలో ఆయా రాష్ట్రప్రభుత్వాలు పోలీసులు, టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసి తనిఖీలు చేయిస్తున్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలను, ఎరువులు, క్రిమిసంహారక మందులను పట్టుకుంటున్నారు. కోట్లాదిరూపాయల విలువైన నకిలీ, నాసిరకం పట్టుబడుతున్నాయి. గతయేడాది ఒక ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో కోట్లాది రూపాయల విలువైన నాసిరకం విత్తనాలు పట్టుబడ్డాయి. కొన్ని పేరుమోసినకంపెనీల పేరుతో ప్యాక్ చేసి కవర్‌పై అన్ని వివరాలు ముద్రించి అమ్మినవి కూడా మొలకెత్తకపోవడంతో రైతుల బాధలు వర్ణనాతీతంగా మారాయి. ఇప్పుడు తాజాగా ఆంధ్రప్రదేశ్, నెల్లూరు, పరిసర జిల్లాల్లో వరివిత్తనాలు నాసిరకం కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. పెట్టుబడి అంతా పెట్టి, చేయాల్సిన కష్టమంతాచేసి, పంటచేతికి అందుతుందనుకుంటున్న దశలో రకరకాల విత్తనాలు కల్తీకావడంతో వారికి దిక్కుతోచడంలేదు. ఒకే రకంవిత్తనాలు అని చెప్పి తమకు అంటగట్టినా వాటిలో కొన్నికోసుకునేందుకు సిద్ధంకాగా మరికొన్ని పొట్టదశలో ఉన్నాయని, ఇంకొన్ని అగ్రువంచే దశలో ఉన్నాయని రైతులు వాపోతున్నారు. రకరకాల వరి విత్తనాలే కల్తీ చేసి ఇవ్వడంతో ఈ పరిస్థితి దాపురించిందని, ఎలా కోసుకొని ధాన్యం చేయాలనో అర్థంకావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు ఈ విత్తనాలుఅమ్మిన వారు పట్టించుకోవడం లేదని, ఫిర్యాదు చేసుకోమని చెప్తున్నారని రైతులంటున్నారు. అధికారవర్గాలు కూడా ఈ విషయం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. అక్కడేకాదు దేశంలో అనేకరాష్ట్రాల్లో ఈ నకిలీ విత్తనాల బెడద అంతకంతకు పెరిగిపోతున్నది. భారత్‌లో విత్తనాలపై నిర్దిష్ట నియంత్రణ వ్యవస్థలులేవనే చెప్పొచ్చు. నాణ్య మైన విత్తనాలపేరుతో నాసిరకం అంటగడితే ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న విషయంలో నిర్దిష్ట దిశానిర్దేశాలు లేవనే చెప్పొచ్చు. ఐరోపా దేశాల్లో విత్తనకంపెనీలు తాము తయారు చేసిన విత్తనాలకు ప్రభుత్వ ఏజెన్సీ నుంచి ధ్రువీకరణ పత్రం (సర్టిఫికేషన్) తప్పనిసరిగా పొందితీరాలి. భారతదేశంలో అందుకు భిన్నంగా ఉంది. తాము తయారు చేసిన విత్తనాలు నాణ్యమైనవేనని కంపెనీలు సొంతంగా ధృవీకరించుకొని 'ట్రూత్‌ఫుల్ లేబుళ్లు' అతికించి విక్రయించుకునే అవకాశం కంపెనీలకు చట్టమే కల్పించింది. భారత్‌లో తయారవుతున్న విత్తనాలు అంతర్జాతీయ మార్కెట్లో అమ్మకపోవడానికి నాణ్యతే ప్రధాన సమస్యగా మారింది. చైనాతోసహా ఎన్నో దేశాలు నకిలీ, నాసిరకం విత్తనాలను సరఫరా చేసే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నాయి. అందుకే ఆ దేశాల్లో నకిలీ, నాసిరకం బెడదలేదనే చెప్పొచ్చు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. అటకెక్కించిన విత్తన చట్టాన్ని బయటకుతీసి రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా రూపొందించాలి. రైతుల్లో ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏ కోణంలో చూసినాదేశానికి క్షేమంకాదు. వారికున్న ఒకే ఒక ఉపాధిని వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

> మంచి దేశాన్ని నిర్మించాలంటే
> ముందుగా మనం మంచి
> పౌరుల్ని తయారు చేయాలి.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

> ఎవరైనా పొరపాటు చేయవచ్చు.
> అయితే ఒక్క అవివేకి తప్ప
> మరెవ్వరూ దానిని
> కొనసాగించలేరు.



సిసిరో

# ఇంటిపోరుతోనే కాంగ్రెస్‌కు బీటలు!

**ఒకనాడు దేశవ్యాప్తంగా తిరుగులేని అధికారంతో ఒకవెలుగు వెలిగిన 130యేళ్ల సుదీర్ఘచరిత్ర కలిగిన ఆ మహా రాజకీయసంస్థ నేడు తన ఉనికిని కాపాడుకోవడం ఎలానో తెలియక కొట్టుమిట్టాడుతున్నది. మొన్న జరిగిన త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ, ఈశాన్య రాష్ట్రాలలో పట్టు సాధించలేకపోయింది. ఈ ఏడాది చివరిలో తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగనున్న ఎన్నికల్లో విజయఢంకా మోగించాలనీ బిజెపి పెద్దలు రకరకాల వ్యూహాలతో శక్తికి మించిన శ్రమచేస్తున్నారు. మరోకపక్క అధికారాన్ని ఎలాగైనా నిలబెట్టుకొని, హాట్రిక్ కొట్టాలని బిఆర్ఎస్ అన్ని శక్తులను కూడగట్టుకొని ఎన్నికల రణరంగానికి సిద్ధమౌతున్నది. ఈపరిస్థితులలో తెలంగాణా కాంగ్రెసుపార్టీ పెద్దలు అంతర్గతపోరులో మునిగితేలుతున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి అధిష్టానవర్గం చొరవచూపాలి. క్రమశిక్షణారాహిత్యాన్ని సహించమని మాటల్లో చెప్పడంకాదు. చేతల్లోచూపాలి. తెలంగాణ కాంగ్రెస్ నేతలు'హడా ఆత్మపరిశీలన చేసుకొని తమ వైఖరిలో మార్పుతెచ్చుకోవాలి. ప్రధానంగా తాము ఎదగకపోతే మరొకరిని పైకి రానివ్వకూడదనే ధోరణికి ఇకనైనా స్వస్తి చెప్పాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా పొరుగునున్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణలో కూడా కాంగ్రెస్ కనుమరుగుకాక తప్పదు.**

దామెర్ల సాయిబాబ

త్రివిరి ఇసుంబున తైలంబు తీయవచ్చునేమోకానీ కాంగ్రెస్ వాదులను ఐక్యంగా, క్రమశిక్షణతో ఉంచడం సాధ్యం కాదేమోననిపిస్తున్నది. త్రికరణశుద్ధిగా కాంగ్రెస్ వాదులందరూ ఒక్కతాటిపై ఐక్యంగా ఉంటారని, ఉండాలని కోరుకోవడం హాస్యాస్పదమే అవుతుంది కావచ్చు. కనీసం కలిసికట్టుగా కన్పిస్తే చాలునని చాలా మంది కాంగ్రెస్ అభిమానుల కోరిక తీరే అవకాశాలు కనుచూపుమేరలో కన్పించడం లేదు. అన్నింటికంటే మించి అపార అనుభవం కలిగి, యువతరానికి ఆదర్శనీయంగా, అనుకరణీయంగా వ్యవహరించాల్సిన కొందరు సీనియర్ నేతలు ప్రవర్తిస్తున్న తీరు, చేస్తున్న విన్యాసాలు వీటన్నింటిని మించి లోపాయికారీగా పన్నుతున్న వ్యూహాలు కాంగ్రెస్ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు పదవుల కోసమో, కాంట్రాక్టుల కోసమో, వ్యాపారాలకోసమో వాదులాడుకున్నారంటే కొంత అర్థం చేసుకోవచ్చు. కానీ ప్రస్తుతం అటు కేంద్రంలో కానీ, ఇటు రెండు తెలుగురాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో లేదు. దేశవ్యాప్తంగా కూడా యేడాదికియేడాది ప్రజాభిమానానికి దూరమైపోతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ఇప్పట్లో అధికారపీఠం అధిష్టించే అవకాశం కనుచూపుమేరలో కన్పించడంలేదు. కొమ్ములు తిరిగిన నాయకులనుకునేవారిని సైతం మూలన కూర్చోబెట్టారు. మరో యేడాదిలో మళ్లీ ఎన్నికలు వస్తున్నా కాంగ్రెస్ పరిస్థితి ఏమాత్రం మెరుగుపడడం లేదు. ఒకనాడు తిరుగులేని అధికారం చెలాయించిన కాంగ్రెస్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో దీనావస్థలో ఉందని చెప్పొచ్చు. ప్రజాభిమానం అనేది చెంచలమైంది. ఒకసారి నాయకులు తమకోసం పనిచేయడం లేదని దగాచేస్తున్నారనే భావన ప్రజల్లో ఏర్పడితే ఆ విశ్వాసాన్ని కాపాడుకోవడం అంత సులభంకాదు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ ప్రజల నమ్మకం, విశ్వాసాలను కోల్పోయిన పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నది. అంతేకాదు గతంలో విష్ణాలయాలుగా ఉన్న కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాలు నేడు శివాలయాలుగా మారిపోయాయి. అక్కడికి వెళ్లితే ఏం చుట్టుకుంటుందోననే భావనతో చివరకు ఇంతకాలం కాంగ్రెస్ పార్టీ ద్వారా పదవులను అనుభవించి కోట్లకు పడగెత్తినవారు సైతం అటువైపు ముఖం చూపించడానికి ఇష్టపడడం లేదు. అందుకే సమావేశాలన్నా, సమీక్షలన్నా, ధర్నాలాంటి కార్యక్రమాల నిర్వహణకు ఖర్చు ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఇక తెలంగాణలో మరో విచిత్రమైన పరిస్థితి ఎదుర్కొంటున్నది. కొందరు నేతలు వ్యవహరిస్తున్న తీరు, ప్రవర్తన, పార్టీ ప్రతిష్టను మంటగలుపుతున్నది. సమావేశాలు రసాభాసగా మారుతున్నాయి. ఆరోపణలు, ప్రత్యారోపణలతోపాటు కొన్నిచోట్ల ఘర్షణలకు కూడా వెనుకాడడం లేదు. అభిప్రాయభేధాలు, ఆవేదనలు ఉండవచ్చు. ఒకరిపైకొకరికి ఉక్రోశాలు ఉండవచ్చు. ఈర్ష్యాద్వేషాలు ఉండొచ్చు. కానీ అవి అంతర్గతంగానే వ్యక్తం చేస్తే ఇబ్బంది ఉండదు. కాంగ్రెస్‌పార్టీ చాలాపెద్దది కనుక 130యేళ్ల సుదీర్ఘ చరిత్ర ఉంది కనుక పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, అందువల్లనే ఇలా జరగడం సహజమని కొందరు పెద్దలు సర్దిచెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజాస్వామ్యం అంటే ఇదేనా? బాహాటంగా విమర్శలు చేసుకుంటున్నా పార్టీకి తీరని నష్టం జరుగుతున్నా పెద్దలు సమర్థించుకోవడం ఎంతవరకు సమంజసమో మనసుపెట్టి ఆలోచించాలి. వరుస అవమానకర పరాజయాలతో రోజురోజుకు దూరమవుతున్న కాంగ్రెస్ పార్టీ ఈ యేడాది చివరిలో జరగబోవు సాధారణ ఎన్నికలకు సంసిద్ధం కావాల్సిన తరుణంలో కూడా కలిసికట్టుగా పోరాటం చేస్తారనే నమ్మకం కార్యకర్తల్లో కలగడం లేదు. కొందరు నేతలు లోపాయికారీగా ప్రత్యర్థి పార్టీలతో చేతులు కలుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీని పట్టిపీడిస్తున్న క్రమశిక్షణారాహిత్యం, ఐక్యతాలోపం, మరికొందరు నేతలు వ్యక్తిగత ప్రయోజనాలకోసం పార్టీని పణంగా పెడుతున్నారనేవాదనలు కూడా తోసిపుచ్చలేం. దీనికితోడు హస్తినపెద్దలు కూడా తమవంతు పాత్రపోషిస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు కూడా స్పందించక పార్టీ ఉనికినే ప్రశ్నార్థకంగా మారుస్తున్నారు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విషయమే తీసుకుందాం. మొన్న జరిగిన మునుగోడు ఉపఎన్నికల్లో ప్రచారానికి వెళ్లనని బహిరంగం గానే ప్రకటించారు, వెళ్లలేదు కూడా. ఆయన కాంగ్రెస్ పార్టీకి స్టార్

ఒక్క మాట

కేంపెయిన్ లాంటి ముఖ్యమైన హోదాలో ఉన్నారు. ఇటీవల మరొక నాయకుడిపై తీవ్రమైన విమర్శలు చేశారు. ఆ నేత పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత ఏదో భావోద్రేకంతో అలా మాట్లాడానని సర్దిచెప్పుకున్నారు. ఇలాంటి సంఘటనలు పార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని పెంచుతుందనేది కాదనలేని వాస్తవం. అధిష్టానం కూడా ఆయనను పిలిపించి అలా వ్యవహరించడానికి కారణాలు ఏమిటో తెలుసుకొని సమస్యఏదైనా ఉంటే పరిష్కరించకపోవడంపట్ల కూడా కాంగ్రెస్‌వాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. ఇక టక్కుటమార గోకర్ణ, లాంటి విద్యల్లో ఆరితేరిన ప్రస్తుత టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అలిగి అటకెక్కిన వారిని బతిమిలాడి, భంగపడి దారికి తెచ్చుకోవడంలో చిక్కిశల్యమైపోతున్నారు. ప్రత్యర్థులతో పోరుకంటే ఇంటిపోరుతోనే పుణ్యకాలం గడిచిపోతున్నది. రేవంత్‌రెడ్డి తన ఉపన్యాసాలతో ప్రధానంగా యువతను ఆకట్టుకోగలుగుతున్నారే కానీ పార్టీలోని అందరి నాయకులను కలుపుకొని ముందుకు నడిపించలేకపోతున్నారు. నాయకత్వం అంటే తాను నడవడం కాదు, పార్టీలోని నేతలందరని నడిపించకలగాలి. ఇంత జరుగుతున్నా అధిష్టానవర్గం పెద్దలు మాత్రం స్పందించరు. ఎవరిది తప్పు అని చెప్పరు. అలాని ఎవరిని మందలించరు. రాష్ట్రంలో ఉన్నవారిని మనశ్శాంతిగా బతకనివ్వరు. అందరిని టెన్షన్‌లో పెట్టి ఎవరి ఊహలకు వారిని వదిలిపెట్టి చిద్విలాసంతో వినోదం చూడడం అధిష్టానవర్గానికి అలవాటుగా మారిపోయింది. దీనికితోడు ప్రజాబలం లేకపోయినా, ఢిల్లీ పెద్దల అండతో పెరుగుతున్న నాయకుల సంఖ్యకు కొదవలేదు. ఇష్టం వచ్చినప్పుడు పార్టీలోకి రావొచ్చు, కష్టం కలిగినప్పుడు బయటకుపోవచ్చుననే ధోరణి పెరిగిపోతున్నది. దీనికితోడు ఓట్లేసి గెలిపించినా ఈ కాంగ్రెస్ నేతలు పార్టీకి గుడ్‌బై చెప్పి కప్పదాట్లకు పాల్పడతారనే నమ్మకం ప్రజల్లో రానురాను బలపడుతున్నది. అందుకే వేసే ఓటు ప్రత్యర్థులకే వేస్తే సరిపోతుందనే అభిప్రాయం సాధారణ ప్రజల్లో పెరిగిపోతున్నది. లోపాయికారీ ఏర్పాట్లు ప్రత్యక్షంగా కళ్లముందు కన్పించకపోయినా జరుగుతున్న సంఘటనలు ఈ అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయి. ఒక్క విషయం కాంగ్రెస్ పార్టీ నేటికీ సజీవంగా ఉందంటే ఆనాడు స్వాతంత్ర్య సమరంలో పెద్దలు చేసిన త్యాగం. ఆ తర్వాత ఇందిరాగాంధీ పేద ప్రజల అభ్యున్నతి కోసం చేపట్టిన సంస్కరణలు నేటికీ కాంగ్రెస్‌కు కొన్నివర్గాల మనస్సుల్లో స్థానం సంపాదించిపెట్టాయి. ఆ వర్గాలు కూడా ప్రస్తుత కొందరు కాంగ్రెస్ నేతల ప్రవర్తనలతో పునరాలోచనలోకి పడ్డాయి. పడుతున్నాయి. ఇప్పుడు అవి క్రమేపీ దూరమైపోతున్నాయి. కార్యకర్తలుకూడా ఆలోచనలోపడి పార్టీని వీడుతున్నారు. పునాదులు లేని ఇండ్లు ఎంతోకాలం నిలువవు. కార్యకర్తలు లేని పార్టీకి మనుగడ ఉండదనేది వాస్తవం. అపార అనుభవం ఉన్న నేతలకు ఈ విషయం తెలియందికాదు. కాంగ్రెసు పార్టీకి ఒకనాడు బలమైనశక్తి దాని నాయకత్వమే. గ్రామస్థాయి నుండి జాతీయస్థాయివరకు అన్ని దశల్లో, అన్నిస్థాయిల్లో పటిష్టమైన నాయకత్వం ఉండేది. ప్రజలను ప్రభావితం చేయగల్గిన, కార్యకర్తలను ఉత్తేజపరచగల్గిన నాయకులెందరో ఉండేవారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా అనాడు తట్టుకొని నిలబడగల్గింది. దురదృష్టవశాత్తు నేడు అన్నిస్థాయిల్లోనూ నాయకత్వలోపం కన్పిస్తున్నది. వ్యక్తికైనా సంస్థకైనా ఉత్థాన పతనాలు తప్పవు. కిందపడి పైకి లేవడం, పైకి లేచి కింద పడడం ప్రకృతి ధర్మం. ఒకనాడు దేశవ్యాప్తంగా తిరుగులేని అధికారంతో ఒక వెలుగు వెలిగిన 130 యేళ్ల సుదీర్ఘచరిత్ర కలిగిన ఆ మహా రాజకీయసంస్థ నేడు తన ఉనికిని కాపాడుకోవడం ఎలానో తెలియక కొట్టుమిట్టాడుతున్నది. మొన్న జరిగిన త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ, ఈశాన్య రాష్ట్రాలలో పట్టుసాధించలేక పోయింది. ఈ ఏడాది చివరిలో తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగనున్న ఎన్నికల్లో విజయ ఢంకా మోగించాలనీ బిజెపి పెద్దలు రకరకాల వ్యూహాలతో శక్తికిమించిన శ్రమచేస్తున్నారు. మరొక పక్క అధికారాన్ని ఎలాగైనా నిలబెట్టుకొని, హాట్రిక్ కొట్టాలని బిఆర్ఎస్ అన్ని శక్తులను కూడగట్టుకొని ఎన్ని కల రణరంగానికి సిద్ధమౌతున్నది. ఈ పరిస్థితులలో తెలంగాణా కాంగ్రెసుపార్టీ పెద్దలు అంతర్గతపోరులో మునిగితేలుతున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి అధిష్టానవర్గం చొరవచూపాలి. క్రమశిక్షణారాహిత్యాన్ని సహించమని మాటల్లో చెప్పడం కాదు. చేతల్లో చూపాలి. తెలంగాణ కాంగ్రెస్ నేతలు కూడా ఆత్మపరిశీలన చేసుకొని తమ వైఖరిలో మార్పు తెచ్చుకోవాలి. ప్రధానంగా తాము ఎదగకపోతే మరొకరిని పైకి రానివ్వ కూడదనే ధోరణికి ఇకనైనా స్వస్తి చెప్పాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా పొరుగునున్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణలో కూడా కాంగ్రెస్ కనుమరుగుకాక తప్పదు. ●

# భయాలు సృష్టిస్తున్న ఉత్తర కొరియా

కనుమ ఎల్లారెడ్డి

మేకపోతు గాంభీర్యం అంటే ఇదే. ఉత్తరకొరియా ఎన్ని అణు పరీక్షలు జరిపినా అది ఏమీచేయలేదు. ప్రపంచాన్ని భయకంపితులను చేస్తుందే తప్పా మరొకటి కాదు. ఇటీవల ఉత్తర కొరియా రెండు శక్తివంతమైన బాలిస్టిక్ మిస్సైళ్లను ప్రయోగించింది. ఇవి కేవలం దక్షిణ కొరియాను భయపెట్టడానికే తప్పా మరేమీ కాదు. అమెరికా, దక్షిణ కొరియా సంయుక్తంగా చేస్తున్న సైనిక విన్యాసాలను చూసి కాబోలు ఉత్తర కొరియా తన బలాన్ని చూపిస్తోంది. అవి ఉట్టి బెదిరింపులు తప్పా ఏమీ చేయలేదు. పొరపాటున అమెరికాపై కాలు దువ్వితే మాత్రం తీవ్రంగా నష్టపోయేది ఉత్తర కొరియానే. అమెరికాను మాటల తీరుతోనే అది భయపెట్టాలి కాని ఆయుధాలతో, ఉత్తరకొరియా ఏమీ చేసుకోలేదు. అపార సైనిక పాటవం అమెరికా సొంతం. విశ్వంలో ఏదేశంలో లేని రహస్య అన్వేషణలు అమెరికా వద్ద ఉన్నాయి. ఏ దేశం ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తుందో అమెరికా పసిగట్ట కలదు. అదే దాని అసలు, సిసలు నెట్‌వర్క్. ఉత్తర కొరియా ఉపే ఉడుత ఊపులు ఏవీ అగ్రదేశం అమెరికా లెక్క చేయదు. ఎన్ని అణుపరీక్షలు ఉత్తర కొరియా చేసుకున్నా అమెరికా మిన్నకుంటుంది. ఒకవేళ అమెరికాపై దాడి చేస్తే మాత్రం ఉత్తరకొరియా మటాష్. అందుకే అది మిన్నకుండిపోయింది. అణు ప్రయోగాలు చేసుకుంటూ విశ్వాన్ని భయాందోళనలకు గురిచేస్తోంది. ఇది సరైన పద్ధతి కాదు. ఉత్తరకొరియా




అమెరికాతో తలపడాలని అంతా మోజుగా ఉంటే ఎప్పుడైనా సరే అమెరికా సిద్ధం. అదే తీరుతో అగ్రదేశం కూడా ఉంది. ఉత్తరకొరియా ఎంతసేపు దక్షిణ కొరియాను భయపెట్టవల్సిందే కాని అగ్రదేశాన్ని కాదు. ఏతావాత ఉత్తర కొరియా ఏమైనా దాడిచేస్తే దక్షిణ కొరియాపైనే చేయాలి. కానీ అంత సాహసం అది చేయదు. అది గ్రహించే ఉత్తర కొరియా ఉరుముతోంది. అందు నిమిత్తమే జాంగ్ యెన్ కోస్తా నుంచి క్షిపణులు పరీక్షలు జరిపింది. ఈ పట్టణం దక్షిణ కొరియాకు దగ్గర. ఇది గ్రహించే దక్షిణ కొరియా, జపాన్, అమెరికా, ఉత్తర కొరియా చేసే అణు పరీక్షలకు బెదరం అని తేల్చి చెప్పాయి. మా రక్షణ వ్యవస్థ ఉక్కుతో సమానం అని అమెరికా చెప్పింది. ఉత్తర కొరియా ఎందుకు ఇలా విశ్వాన్ని భయకంపితులను చేస్తోందో అర్థంకాని విషయం. యుద్ధం అంటే దాని పరిణామాలు ఎలా ఉంటాయో ఉత్తర కొరియాకు తెలుసు. అందుకే అది క్షిపణి ప్రయోగాలు మొదలు పెట్టింది. దీనితో ఏ రాజ్యానికి ప్రమాదం లేదు, రాదు. ఇక ఉత్తర కొరియా దాని అతి ప్రయోగాలు ఆపి దేశాల మధ్య మైత్రి, సఖ్యత, పెంచుకుంటే అదే ఆ దేశానికి ఉత్తమం. అలా కాకుండా అమెరికాతో కానీ, దక్షిణ కొరియాతో కానీ యుద్ధానికి దిగితే మరో రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలా తయారవుతుంది. చివరకు ఉత్తర కొరియానే దెబ్బతినాల్సి ఉంటుంది. ఉత్తర కొరియా ఎన్ని క్షిపణిలను ప్రయోగించినా ఏ దేశం బెదరదు. యుద్ధాల వల్ల ఒరిగేదేమీ ఉండదు. ప్రాణనష్టం, ఆస్తి నష్టాలు తప్ప. దేశంలోని పౌరులకు స్వేచ్ఛనివ్వకుండా కట్టుదిట్టంగా పాలన చేస్తుంది ఉత్తరకొరియా. ●

# శబ్దకాలుష్య నివారణ చర్యలు చేపట్టాలి



పూసాల
సత్యనారాయణ

బాణాసంచా మోతలు హోరెత్తించే పబ్బుక్లబ్బులు, పెళ్లిళ్లలో చేసే డిజే సౌండ్లు కర్ణభేరీలు పగులకొట్టే యుద్ధ భేరీలు. రక్తపోటును పెంచే ప్రేరకాలు, గుండెను ఆగేలా చేసే సందడి ఇది గమనించదగిన కీలకమైన విషయం. సుబ్బి పెళ్లి ఎంకి చావుకొచ్చినట్లు శబ్దకాలుష్యం మానవాళిని మట్టుపెడుతుంది. ఎటువైపుపోతుంది మనిషి జీవన నౌక. వేడుకల వెలుగులో మరణం అంచునకు తీసుకుపోతుంది. పంచభూతాలు పంచప్రాణాలు తీస్తున్న తరుణంలో మనిషి శబ్ద ఉరుములతో పిడుగులు వేసి తనకే శ్వాస ఆడకుండా చేసుకొంటున్నాడు. శబ్దాన్ని కొలిచేది డెసిబల్ మీటర్. మానవుడు 75 డిబికి మించి శబ్దాలను వినకూడదు. ఆ పరిమితి మించి శబ్ద తీవ్రత పెరిగితే జీవితం గాడి తప్పినట్లే మరి. శబ్దకాలుష్యం ముఖ్యంగా ప్రయాణ సాధనాలు నుండి విడుదల అవుతుంది. వీటిలో అన్ని రకాల మోటార్ వాహనాలు కాలుష్యాన్ని విషంలా చిమ్ముతున్నాయి. ఇంటికో చెట్టు పెట్టడానికి మనసు ఉండదు. ప్లాస్టిక్ బ్యాగులు వాడకూడదని ధ్యాస ఉండదు. కానీ అప్పుచేసి మాత్రం బైక్‌లు స్మార్ట్‌ఫోన్లు కొని ఆక్సిజన్ గొంతు నులమి వేయడానికి మాత్రం ఉత్సాహం చూపుతారు. నేషనల్ పార్క్ సర్వీస్ సహజ ధ్వని నివేదిక ప్రకారం ప్రతి 30 సంవత్సరాలకు శబ్దకాలుష్యం మూడు రెట్లు పెరుగుతుంది తగ్గేది లేదు అంటుంది. లాక్‌డౌన్ సమయంలో ఇది గణనీయంగా తగ్గి రికార్డులు బద్దలు కొట్టింది. ప్రకృతి పరవశించిపోయింది. ఇది పాలకులు గ్రహించి కళ్లు తెరచి ఏడాదికి రెండు సార్లు అయినా లాక్‌డౌన్ విధించాలి. కాలుష్య కోరలు ఊడబెరకాలి. లేనియెడల బ్రెయిన్ స్ట్రోక్ వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురికాక తప్పదు. శబ్ద తీవ్రత పెరిగినందుకు వినికిడి యంత్రాలు అవసరం కూడా పెరుగుతుంది. ఇది చిన్న పిల్లల్లో ఎక్కువ చోటు చేసుకుంటుంది. ప్రపంచంలో దాదాపు 1.5 బిలియన్‌ల మందికి వినికిడి లోపం ఉందని శబ్దకాలుష్యం వలన మరింత పెరుగుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ గగ్గోలు పెడుతున్నా పాలకులకు మాత్రం చీమకుట్టినట్లు కూడా లేదు. దీన్ని ఎదుర్కొనలేకపోతే అనతి కాలంలోనే ప్రజల ప్రాణాలకు ముప్పే మరి. ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు శబ్దకాలుష్యం మనల్ని వేధిస్తూనే ఉంది. వాహనాలతో చెవులకు చిల్లులుపడుతున్నాయి. దీనితో రాత్రి సరిగా నిద్ర కూడా పట్టని



పరిస్థితి ఉంది. పట్టణాల్లోనే కాదు పల్లెల్లోనూ శబ్దకాలుష్యం సై అంటే సై అంటుంది. పర్యావరణపరంగా ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న అతిపెద్ద ముప్పుల్లో శబ్దకాలుష్యం ముందు వరుసలో ఉంది అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. మోటారు వాహనాల శబ్దాలు పరిశ్రమ యంత్రాలు, ఆఫీసు ఉపకరణాలు, ఎసి, టెలివిజన్లు, మిక్సీ వాక్యూమ్ క్లీనర్లు, గృహ ఉపకరణాలు, విచ్చలవిడిగా రోడ్లపై అరిచే కుక్కలు, ఆడియో వినోద కార్యక్రమాలు డిజే సౌండ్లు శబ్దకాలుష్యానికి కారణమవుతున్నాయి. దీని వలన అధిక రక్తపోటు, కోపం, అధిక ఒత్తిళ్లకు లోనుకావడం వలన మనిషి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. శబ్దకాలుష్య నివారణకు కేంద్రపర్యావరణ మంత్రిత్వశాఖ 2002లో కాలుష్యచట్టంతెచ్చింది. ఈ చట్టంలోని సెక్షన్ 5(1) ప్రకారం లౌడ్ స్పీకర్లు ఉపయోగించే వారు తప్పనిసరిగా స్థానిక పోలీసు స్టేషన్‌లో లిఖితపూర్వకంగా అనుమతి తీసుకోవాలి. 5(2) సెక్షన్ ప్రకారం రాత్రి పది నుండి ఉదయం ఆరు గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించరాదు. సెక్షన్ 3(5) సెక్షన్ 6 ప్రకారం విద్యాసంస్థలు, ఆస్పత్రులు దేవాలయాలు, కోర్టులు, పార్కులను సైలెన్స్‌జోన్‌గా గుర్తించడం జరిగింది. సైలెంట్ జోన్ అని బోర్డు కూడా ఏర్పాటు చేయాలి. డప్పులు కొట్టడం, బాణాసంచ కాల్చడం, హారన్ కొట్టడం పూర్తిగా నిషేధించబడింది. చట్టాలు, చుట్టలుగా చుట్టి భద్రత కొరకు లాకర్లో పెటినట్లుగానే ఉంది ప్రభుత్వం తీరు. అమలుకు నోచుకుంటే ఒట్టు. సైలెంట్ జోన్‌లో శబ్దాలు తిష్ట వేసుకున్నా, కోర్టు ముందు పోతరాజులు డప్పులతో చిందులు వేసినా అడిగే నాథుడే లేడు. ప్రభుత్వమే శబ్దకాలుష్యానికి కారణం అని కూడా చెప్పవచ్చు. కనురెప్పలు కాటేస్తే కాపెవ్వరు కంటికి అన్న చందంగా ఉంది. ఒక దిక్కు ఆర్థిక మాంద్యంతో ధరలు పెరిగి సగటు మనిషి బతకలేని పరిస్థితి ఉంటే మరో దిక్కు పాలకులు ప్రజా సంక్షేమం అంటూనే అధికారం చేజిక్కించుకొనుటకు ఒకరిపైఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నారు. వాహనాల అమ్మకాలకు కళ్లెంఎందుకు వేయలేకపోతున్నారు. శబ్దతరంగాలను నియంత్రించే చెట్లను నరకడం తప్ప వాటిని పెంచిపోషించే అక్షర జ్ఞానం ఉన్న మనుషులు మనలో ఎంత మంది? ఇంతకు శబ్దకాలుష్యాన్ని మట్టుపెట్టుటకు పరిశోధనలు జరుగుతున్నాయా! సనాతన సంప్రదాయాలకు యజ్ఞయాగాదులకు దేవాలయాలకు రాజకీయ సభలకు కోట్లు కుమ్మరించి ప్రజాధనం వృధా చేసే ప్రభుత్వం పంచభూతాలు మలినం కాకుండా శబ్ద తీవ్రత పెరగకుండా తీసుకున్న చర్యలు ఎక్కడ? ప్రజాస్వామ్యాన్ని పాలకులు ఖూనీ చేస్తున్నారు. ప్రజలుఓటును వజ్రాయుధంగా మలచి సద్వినియోగం చేసుకొంటున్నారు. నీతినిజాయితీ గల సమర్థవంతమైన నాయకుడికిమాత్రమే అధికారం కట్టబెట్టాలి. ప్రజల్లో చైతన్యం పొంగిపొర్లాలి. ఉద్యమాలు చేపట్టి కాలుష్యాన్ని తరిమికొట్టినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు స్వేచ్ఛాగాలులు పీల్చుకున్నట్లు. అప్పుడే సన్నాయి మేళాలతో వేడుకలు జరుపుకోవాలి. లేని ఎడల మనిషి బతికి బట్టకట్టే పరిస్థితిలేదు. శబ్ద తీవ్రత తగ్గించేలా ప్రజల జీవన శైలి మారాలి. చట్టాలు చేయలేని పనులు పౌరులు చేసి చూపెట్టాలి. ●

## ప్రజావాక్కు



### ప్రతి వ్యక్తిపై పన్నుల భారం?

ప్రతి కుటుంబానికి మేలు చేశామంటూ శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి ఓ రంగుల ప్రపంచాన్ని చూపించే ప్రయత్నం చేశారు. నిజానికి ప్రజలకు ఒనగూరిన లబ్ధి కంటే పన్నుల భారం అధికంగా ఉంది. గతంలో కూడా సంక్షేమ పథకాలు ఉండేవి. అయితే గత ప్రభుత్వాలు సామాన్యులపై పన్నుల భారం మోపాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచించేవారు. ఇప్పుడు నిత్యం ఏ విధంగా జనాన్ని పిండుకు తినాలా అన్న కోణంలోనే పాలన సాగుతోంది. అభివృద్ధి లేకపోగా దుబారా ఖర్చుభారీగా పెరిగాయి. నవరత్నాలంటూ ప్రచారం చేసుకుంటున్నా నాసిరకం సేవలతో సామాన్యులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు, రోడ్ల పరిస్థితి దయనీయం. పాదయాత్రలో చెప్పిన ఒక్క హామీ కూడా సమగ్రంగా అమలు కాలేదు. వాస్తవాలు దాయలేరు. కప్పిపుచ్చలేరు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### మాటల్లోనే మహిళా బిల్లు

మహిళా దినోత్సవానికి ముందు వంట గ్యాస్ ధరను పెంచి, మహిళా దినోత్సవంరోజే ఒక మహిళా ఎమ్మెల్సీకి ఇడి నోటీసు పంపిన బిజెపి పార్లమెంటులో మహిళా బిల్లును ఎందుకు పాస్ చేస్తుంది. చేసే ఉద్దేశ్యమే ఉంటే ఈ తొమ్మిదేళ్లలోనే చేసి ఉండేది. ఎవరూ అడగకుండానే ఆ పని చేసి ఉండేది. ఒక రోజు దీక్షచేసినా అంతే, ప్రధానికి లేఖలు రాసినా అంతే. ప్రభుత్వం దిగివచ్చి మహిళా బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడుతుందనుకోవడం కంటే బుద్ధి తక్కువ పని మరొకటి ఉండదు.

-మిథునం, హైదరాబాద్

### ఆరేళ్ల నిబంధన

చిన్నారుల విద్యా పునాదిని పటిష్టం చేయడానికి 1వ తరగతిలో ప్రవేశానికి కనీస వయస్సును ఆరేళ్లుగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది. ఈ నిబంధన అమలు చేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. జాతీయ విద్యావిధానం అమలులోభాగంగా పునాదిదశలో విద్యార్థులకు ఐదేళ్ల పాటు అభ్యాస అవకాశాలు కల్పించాల్సి ఉంది. పునాది స్థాయిబోధనలో అర్హులైన ఉపాధ్యాయులను ఉపయోగించడానికి వీలుగా రెండేళ్ల డిప్లమా కోర్సులు ప్రారంభించాలని రాష్ట్రాలకు సూచించింది. ఆటపాటలతో కూడిన ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్‌లో చిన్నారులు మరోయేడాది అదనంగా ఉండడంద్వారాచదువుపై ఆసక్తి పెరుగుతుంది. ప్రైవేట్ స్కూళ్లల్లోనైతే మూడుఏళ్లకు నర్సరీల్లో చేరిన చిన్నారులు ఆరేళ్ల వరకు కూడా ఒకటో తరగతిలోనే ఉంటున్నారు.

-సి.చంద్రశేఖర్, కలువాయి, నెల్లూరుజిల్లా

### నిమిషం నిబంధన అమలు

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ఈ నెల 15వ తేదీ నుండి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్షహాలుకు అనుమతించేది లేదని సంబంధిత అధికాఆరులు నిబంధనలు రూపొందించడంతో గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు కొన్ని సందర్భాలలో బస్సులు, తదితర రవాణా సౌకర్యాల ఆలస్యంతో పరీక్షలు రాయలేకపోతున్నారు. కనుక గ్రామీణ ప్రాంత ఇంటర్మీడియేట్ పేద విద్యార్థులకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేకమైన రూట్లలో బస్సు సౌకర్యం కల్పించాలని పేద ఇంటర్మీడియేట్ విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

-ఈదునూరి మహేష్, వరంగల్

### తలసరి ఆదాయం బూటకం

రాష్ట్రంలో తలసరి ఆదాయం రూ.2.19 లక్షలుగా ప్రభుత్వం చెప్పడంబూటకం. పనుల్లేక ఊళ్లకు ఊళ్లే ఖాళీ చేసి పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నారు. ప్రభుత్వం ఇచ్చామని చెప్పుకుంటున్న నాలుగు లక్షల మంది ఉద్యోగుల తలసరి ఆదాయం కూడా రెండు లక్షల దరిదాపుల్లో లేదు. మరోవైపు రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. గిట్టుబాటు ధరలు లేక, రుణాల ఊబిలో చిక్కుకొని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇంకా ఈ తలసరి ఆదాయం లెక్కలు ఎవరిని మభ్యపెట్టడానికో పాలకులు సమీక్షించుకోవాలి. తప్పుడు లెక్కలతో ప్రజలను మభ్యపెట్టలేరు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సమగ్ర భూసర్వే ఎప్పుడు?

హైదరాబాద్ సంస్థానంలో నిజాం కాలంలో జరిగిన భూసర్వే 80 సంవత్సరాలు దాటినప్పటికీ ఇంతవరకు నవీకరణకు నోచుకోకపోవడంతో అనేక భూ సమస్యలు తలెత్తుతున్నాయి. భూమిరికార్డులకు, క్షేత్రస్థాయిలో ఉన్న భూ పరిస్థితికి తేడాలు ఉండడంతో పంచాయతీలు, అన్నదమ్ముల మధ్య, కుటుంబ సభ్యులమధ్యవివాదాలు తలెత్తి మొత్తంగా సామాజిక అశాంతి ప్రబలుతుంది. పోలీసు స్టేషన్‌లు, కలెక్టర్ గ్రీవెన్స్‌కు వచ్చే ఎన్నో అర్జీలు భూమి సమస్యలకు సంబంధించినవే కావడం గమనార్హం. ఇదే అదనుగా అనేక రౌడి మూకలు సంఘ విద్రోహకశక్తులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని చట్టవ్యతిరేక సెటిల్‌మెంట్‌లకు, భూదందాలకు పాల్పడుతున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ భూ సమస్యల పరిష్కారానికి సమగ్రసర్వేజరుపుతామని ఎన్నోసార్లు ప్రకటించారు. కానీ ఇంతవరకు భూ సర్వే జరగనే లేదు.

-ఎస్. శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగాం జిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## మండపేటలో అప్రజాస్వామిక
# చర్యలు సిగ్గుచేటు

మండపేట, మార్చి 17, ప్రభాత వార్త:

కళ్లముందే అక్రమ నిర్మాణం జరిగిపోతున్నా మండపేట మున్సిపల్ అధికారులు మిన్నకుండి పోవడం చూస్తుంటే అసలు మండపేట లో ప్రజాస్వామ్యం బ్రతికే ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు మండిపడ్డారు.

6 లో..





తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## వందేళ్లనాటి కలకు
# "వారధి".!

- రూ. 60 కోట్లతో ఊడుమూడి లంక కు వంతెన నిర్మాణం
- అయిదు గ్రామాల ప్రజల వెతలకు ఇక ఫుల్ స్టాప్





కోనసీమ బ్యూరో, మార్చి 17, ప్రభాతవార్త :

ఆ లంకలోకి వెళ్లాలంటే నాటు పడవలే శరణ్యం.. అయిదు గ్రామాలు ప్రజలు నిత్యం గోదారమ్మ ఒడిలోంచి ప్రమాదకర అలల మధ్య దాదాపు వంద ఏళ్ల నుంచి పయనం సాగిస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా వీరి తల రాత మారలేదు. వందేళ్ల నాటి కల తీరలేదు..పి గన్నవరం మండలం ఉడుమూడి లంకకు వంతెన కావాలంటూ ప్రజలు ప్రజా ప్రతినిధులు చుట్టూ ఏళ్ల తరబడి తిరుగుతూనే వున్నారు. ఎట్టకేలకు ముఖ్య మంత్రి జగన్ ఈ లంక గ్రామానికి వంతెన నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దాంతో అధికారులు 49.5 కోట్లతో ఎస్టిమేషన్ ను రూపొందించారు.

- తరువాయి 6లో..

## ఎంవిఐ పై కొబ్బరి బొండాలు అమ్మే వ్యక్తి
# కత్తితో దాడి


సంఘటన జరిగిన ప్రాంతం

- వాగ్వాదం తోనే విచక్షణా రహితంగా దాడి
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ

కాకినాడ సిటీ, బ్యూరో, మార్చి 17, (ప్రభాతవార్త) :

శుక్రవారం ఉదయం కాకినాడకు చెందిన వెహికల్ ఇనస్పెక్టర్ చిన్నారావు విధుల్లో బాగంగా స్ధానిక దేవాదాయ శాక డిసీ కార్యాలయం వద్ద కొబ్బరి బొండాలు అమ్ముతున్న టాటా ఎస్ వాహనం వద్ద ఆగి సదరు వాహనానికి సంబంధించిన పత్రాలను చూపించమని వాహనయజమానికి సూచించారు. దీంతో ఎంవిఐ చిన్నారావుకు వాహన యజమాని పెంటా వెంకట దుర్గాప్రసాద్ కు మధ్య వాగ్వివాదం జరిగింది.దీంతో కోపోద్రికుడైన పెంటా వెంకటదుర్గప్రసాద్ తన వద్ద ఉన్న కొబ్బరి బొండాలు చెక్కే కత్తీతో చిన్నారావుపై దాడి చేసాడు.నగరంలో ఒక్కసారిగా కలకలం రేపిన ఈ ఘటనలో అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఎంవిఐ కారు డ్రైవర్ చేతి వేళ్ళు తెగిపడ్డాయి. అడ్డుకునేందుకు వెళ్లేవారిని తన వద్దకు ఎవ్వరూ రావద్దంటూ కత్తి తో బెదిరిస్తూ అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ పై విచక్షణారహితంగా పలు చోట్ల కత్తితో నరకడంతో చిన్నారావుకు తీవ్ర గాయాలయ్యాయి.

- మిగతా 6 లో..


హాస్పటల్‌ల్లో వెంటిలేటర్ పై చిన్నారావు


ఎంవిఐ చిన్నారావు (ఫైల్ ఫోటో)


హాస్పిటల్ వద్ద పరిస్థితి సమీక్షిస్తున్న జిల్లా ఎస్పీ

## ప్రజా సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి
## అసెంబ్లీలో ఎమ్మెల్యే
# గొల్లపల్లి



యానం మార్చి 17, ప్రభాతవార్త: యానం నియోజకవర్గం యానాం లో దీర్ఘకాలంగా ఉన్న ప్రజాసమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కోరారు. శుక్రవారం పుదుచ్చేరి అసెంబ్లీలో ఆయన ప్రశ్నోత్తరాల సమయంలో పలు సమస్య లపై ప్రశ్నించారు. నియోజకవర్గ

- తరువాయి 6లో..



## ముందుగా డ్రైనేజీల్లో పూడిక తొలగించి ఖరీఫ్ కు సాగునీటి సమస్య
# లేకుండా చూడాలి

• సాయిబాబా

అమలాపురం కలెక్ట రేట్, మార్చి 17, ప్రభాతవార్త : ఖరీఫ్ సీజన్ కు ముందుగానే కాలువలు డ్రైనేజీల్లో గుర్రపు డెక్క తూడు తొలగించి ఖరీఫ్ రబీ సీజన్లో సాగునీటి ఎద్దడి సమస్యలు

⏭ తరువాయి 6లో..



## జనసేన పార్టీ వ్యవస్థాపక
# దినోత్సవ సభ విజయవంతం

- హారతి నీరాజనాలతో స్వాగతం పలికిన జనసేన వీర మహిళలు
- కాపులు గురించి మాట్లాడే అర్హత వైసిపి నాయకులకు లేదు
- పీఏసీ సభ్యులు నానాజీ, శశిధర్

కాకినాడ రూరల్, మార్చి 17 (ప్రభాతవార్త)బీ మచిలీపట్నం లో నిర్వహించిన జనసేన పార్టీ పదవ వ్యవస్థాపక దినోత్సవ సభ విజయవంతంగా ముగిసిందని జనసేన పార్టీ పీఏసీ సభ్యులు పంతం నానాజీ , ముత్తా శశిధర్ పేర్కొన్నారు. స్థానిక గోడారిగుంట నానాజీ స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నానాజీ , శశిధర్ మాట్లాడుతూ వారాహి వాహనంపై వచ్చిన జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు హారతి నిరాజనాలతో అడుగడుగున మహిళలు అపూర్వ స్వాగతం పలికారని, ఆవిర్భావ సభకు లక్షలాది మంది ప్రజలు రావడంతో వైసిపి నాయకులకు మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. కాపులు గురించి మాట్లాడే కనీస అర్హత వైసిపి నాయకులకు లేదని, కాపు కార్పొరేషన్ కు వేల కోట్లు ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత కాపులను విస్మరించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే

- తరువాయి 6లో..



## పిఎం జన ఆరోగ్యయోజన ప్రక్రియ త్వరతగతిన
# పూర్తిచేయాలి

కలెక్టర్ హిమాన్షు శుక్లా

అమలాపురం కలెక్టరేట్, మార్చి 17, ప్రభాతవార్త : ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన కార్డుల ఈ కేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. శుక్రవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా వైద్య ఆరోగ్య స్త్రీ శిశు

⏭ తరువాయి 6లో..

## కొంప ముంచుతున్న
# టార్గెట్లు



- డ్యూటీకు సమయం, సందర్భం లేదు..!
- రాష్ట్ర అధికారుల ఆదేశాలను పాటించాల్సిందే...!
- నెలకు 8 నుంచి 10 లక్షల టార్గెట్లు..?
- లబోదిబో మంటున్నా మోటారు వెహికిల్ ఇనస్పెక్టర్లు..!

కాకినాడ సిటీ, మార్చి 17,( ప్రభాతవార్త ప్రత్యేక కధనం) :

ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే వివిధ శాఖల్లో ట్రాన్స్పోర్ట్ శాఖ ప్రధానమైనది రాష్ట్రంలో ప్రధాన ఆదాయ వనరుగా ఈ శాఖ పనిచేస్తుంది. రోడ్డుపై నడిచే ప్రతీ వాహనానికి ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి ఇలా ప్రతీ అనుమతికి వాహనాన్ని బట్టీ ప్రభుత్వం సంవత్సర,ఆరునెలలు,మూడు నెలలకు గాను నిర్ణేత ఫీజులు వసూలు చేస్తారు..ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర మోటార్ వెహికిల్ చట్టం ప్రకారం ఆయా ఫీజులు నిర్ణయం ఉంటుంది. ఇవి సక్రమంగా కడుతూ క్రమం తప్పకుండా వాహనం యొక్క కండీషన్ ఆయా శాఖ అధికారులు ధృవీకరిస్తుంటారు. ముఖ్యంగా వాహనం యొక్క ఫిట్నెస్,ఇన్సురెన్స్, వార్షిక ఫీజులకు సంబంధించి ప్రతిరోజూ మోటార్ వెహికిల్ ఇనస్పెక్టర్లు వారి పరిదిల్లో రోడ్డపై వాహనాలను తనిఖీలు

- మిగతా 6 లో..



## ప్రజా సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి అసెంబ్లీలో

# ఎమ్మెల్యే గొల్లపల్లి

పరిధిలోని ఎస్సీలకు ఆదిద్రావిడశాఖ ద్వారా 1996-98లో తుఫాను సమయంలో నిర్మాణం చేసిన రూ.36వేలు, రూ.40వేల స్కీమ్ ద్వారా నిర్మాణమైన గృహాలు శిథిలమై ఉన్నాయని పలువురు ఇంకా వాటిలోనే నివసిస్తున్నారని తక్షణం ఆ స్కీమ్ను రద్దుచేసి రూ. 5లక్షలు చొప్పున ఆర్థికసహాయం అందించాలని కోరారు. అదేవిధంగా పిడబ్ల్యుడి శాఖ ద్వారా అమృత్ స్కీంను అమలు చేసి రక్షిత మంచినీటిని అందించాలని కోరారు. నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న పలు రోడ్లు, డ్రెయిన్ల మరమ్మత్తులకోసం నిధులు విడుదల చేయాలన్నారు. 2022-23 ఆర్థికసంవత్సరంలో కేటాయించిన నిధులు ఖర్చుచేయకుండా వెనుకకు పంపినవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటకశాఖ ద్వారా కోట్లాది రూపాయిల ఖర్చుతో పలు చోట్ల వృధాగా అనేక ప్రాజెక్టులు నిర్మాణం చేసారని ప్రస్తుతం అని శిథిలస్థితికి చేరుకున్నాయని వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఆదాయం వచ్చేవిధంగా మలచాలని కోరారు. రాజీవ్ బీచ్ గత ఆగష్టు నెలలో వచ్చిన వరదలతో దెబ్బతిందని వాటి మరమ్మత్తులకు నిధులు విడుదల చేయాలని కోరారు. పర్యాటకశాఖ ద్వారా క్రూయిజిషన్ను నడపాలని కోరారు. వివిధ శాఖల్లో అవుట్ సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న సిబ్బందికి సంబంధిత ప్రైవేట్ కాంటాక్టు సంస్థ సొమ్ములను సక్రమంగా చెలించడం లేదన్నారు. లేబర్ డిపార్ మెంట్ ద్వారా అవుట్ సోర్సింగ్ నియామకాలుచేపట్టాలని కోరారు. పాతదేవస్థానం కమిటీ, మాజీలుగాఉన్న కొందరు అనాలోచితంగా 600 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయాన్ని కూల్చేసారని అదేవిధంగా కమిటీకి సంబంధించి అకౌంట్లు నిర్వహణ సైతం చేయలేదని దీనిపై విజిలెన్స్ విచారణ చేయాలని కోరారు. యానాం మున్సిపాలిటీ సిబ్బందికి బకాయి జీతాలు రూ. 3 కోట్లు విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ సిబ్బంది జీతాలకై మద్యం బాటిల్పై రూ. 5లు పన్ను వేయాలని గతంలో కోరానని గుర్తు చేసారు. మున్సిపల్ కమీషనర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని సామన్య ప్రజలనుంచి పిర్యాదులు వస్తున్నాయని పిసిఎస్ స్థాయి అధికారిని నియమించాలని కోరారు.

# జనసేన పార్టీ వ్యవస్థాపక దినోత్సవ సభ విజయవంతం

దక్కుతుందని ఎద్దేవ చేశారు. తుని లో ముద్రగడ పద్మనాభం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాపు ఐక్య గర్జన కు అధిక సంఖ్యలో జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు హాజరయ్యారని గుర్తు చేశారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు పవన్ కళ్యాణ్ పేరు జపం చేయడం మానుకొని రాష్ట్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులు , ప్రజా సమస్యలు పట్ల శ్రద్ధ చూపాలన్నారు. కేవలం ప్రతిపక్ష పార్టీలను కట్టడి చేసేందుకే అధికారాన్ని వినియోగిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రూరల్ మండల అధ్యక్షులు కొరెడ్ల గోవిందు, తాటికాయలు వీరబాబు, నూకల నారాయణరావు,బుజ్జి జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంవిఐ పై కొబ్బరి బొండాలు

# అమ్మే వ్యక్తి కత్తితో దాడి

సమాచారం తెల్సుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ముద్దాయిని అదుపులోకి తీసుకున్నారు. తీవ్ర గాయాల పాలైన అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన పై కాకినాడ ఎస్పీ రవీంద్రనాధ్ బాబు, డి.ఎస్.పి మురళి కృష్ణారెడ్డి, అడ్మిన్ఎస్పీ శ్రీనివాస్ లు కాకినాడ జిజిహెచ్ కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 8:15 గంటల ప్రాంతంలో వ్యాన్ పై కొబ్బరి బొండాలు అమ్ముతున్నటువంటి పెంటా వెంకట దుర్గాప్రసాద్ అనే వ్యక్తి వద్దకు తనిఖీలో భాగంగా వ్యాన్ రికార్డు,వ్యాన్ ఫిట్నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ వివరాలు గురించి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం. చిన్నారావు తనిఖీ సమయంలో అడుగుతుండగా ఇరువురికి ఘర్షణ జరిగిందని ఆ సమయంలో ఒకరిని ఒకరు తిట్టుకోగా ఆవేశానికి లోనైనటువంటి కొబ్బరి బొండాలు అమ్మే వ్యక్తి కొబ్బరి బోండాల కత్తితో అసిస్టెంట్ మోటర్ ఇన్స్పెక్టర్ చిన్నారావు నరకడం జరిగిందన్నారు. ఘటన జరిగిన కొద్ది నిమిషాల లోనే సంఘటన స్థలానికి చేరుకుని ముద్దాయిని అదుపులో తీసుకొని గాయపడినటువంటి అసిస్టెంట్ మోటర్ ఇన్స్పెక్టర్ చిన్నారావు ను కాకినాడ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ చికిత్స నిమిత్తం తరలించడం జరిగిందని ఘటనకు సంబంధించి కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు.

**ఘటన చాలా విషాదకరం..**

వాహనాలు తనిఖీ చేస్తున్న అధికారులపై దాడి చేయడం అమానుష ఘటనని, దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ ఏ వి ప్రసాద్ రావు అన్నారు...కాకినాడ ఆర్టీవో కార్యాలయంలో అసిస్టెంట్ బ్రేక్ ఇన్స్పెక్టర్ పై జరిగిన దాడికు సంబంధించి అడిషనల్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ప్రసాదరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల్లో యూనిఫాంలో ఉన్న అసిస్టెంట్ బ్రేక్ ఇన్స్పెక్టర్ వాహనం రికార్డులు తనిఖీ చేస్తుండగా అధికారి పై కొబ్బరి బొండాల వ్యాపారి కిరాతకంగా కత్తితో దాడి చేయడం దురదృష్టకరమైన సంఘటనని అన్నారు. దాడి జరుగుతుండగా ఉన్న విజువల్స్ ఆధారంగా త్వరతగతున నిందితుడుపై చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కోరుతున్నాం అని అన్నారు. ఈ ఘటనలో గాయపడిన అసిస్టెంట్ బ్రేక్ ఇన్స్పెక్టర్, డ్రైవర్ కు ప్రభుత్వం తరపున వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామని, మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని అన్నారు.

**-అడిషనల్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ ఎ వి ప్రసాదరావు**

# వందేళ్లనాటి కలకు "వారధి".!

ఆలిబ్ (ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్) ద్వారా ఈ నిధులు రాబట్టి పనులు చేయాలన్నది ప్రణాళిక. పి గన్నవరం శాసన సభ్యులు కొండేటి చిట్టిబాబు అలుపెరగని కృషి, డిస్ట్రిక్ట్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఆఫీసర్ కె. చంటిబాబు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి ఆర్ ప్రాజెక్ట్స్ అన్యం రాంబాబు లు ఆర్థిక శాఖ చుట్టూ ప్రదక్షిణాలు చేశారు. ఈ ప్రాజెక్ట్ కు రూ. 49.50 కోట్ల ఎస్టిమేట్ రూపొందించారు. దాదాపు అయిదు గ్రామాలు అయినా ఉడుమూడి, జి పెదపూడి, బెల్లంపూడి, బూరుగులంక, చింతావారిపేట వాసులకు కష్టాలు తీరుతాయని భావించారు. ఈ గ్రామాల్లో 1775 మంది ప్రజలు జీవిస్తున్నారు. అయితే వీరి కల కలగా కరిగిపోతున్న సమయంలో ప్రాజెక్ట్ లో కదలిక వచ్చింది. ముఖ్యమంత్రి కార్యాలయం దీనిపై క్లియరెన్స్ ఇచ్చినప్పటికి ఆర్థిక శాఖ మోకాలడ్డింది. దాంతో టెండర్ వేసేందుకు ఏ సంస్థ ముందుకు రాలేదు. రాజమండ్రి రోడ్ కమ్ బ్రిడ్జి నిర్మించిన సీనియర్ బ్రిడ్జి కాంట్రాక్టర్ రాజు 25 శాతం అధికశాతం టెండర్ కోట్ చేయడంతో బ్రేకులు పడింది. ఆర్థిక శాఖ కార్యదర్శి రావత్ ఫైల్ ముందుకు కదలనివ్వలేదు. అధికారులు 20 శాతం అధికంగా ఇచ్చేందుకు కాంట్రాక్టర్ ను ఒప్పించడంతో టెండర్ ప్రక్రియ పూర్తయింది. వ్యయం రూ.



60 కోట్లకు చేరింది. ఈ వంతెనకు 8 కానాలు, 2 అబట్మెంట్స్, 7 పిల్లర్లు వేయాలి.మొత్తం 320 మీటర్లు 25 అడుగుల వెడల్పు తో ఈ వంతెన డిజైన్ చేశారు. ఫుట్ పాత్ ఉండదు. ఇదిలా ఉంటే గోదావరి పై బ్రిడ్జి కంటే ముందు గన్నవరం కాలువ పై మైనర్ బ్రిడ్జి నిర్మించాల్సి ఉంది. మొత్తం మీద ఈ లంక వాసుల వందేళ్ల కల నేరవేరబోతోందని చెప్పవచ్చు.

# కొంప ముంచుతున్న టార్గెట్లు...

**మొదటి పేజీ తరువాయి**

చేసి వాహనానికి సంబంధించిన పత్రాలను చెక్ చేస్తుంటారు. కాకినాడ సహాయక కమీషనర్ కార్యాలయ పరిదిలో సుమారు 27 మంది మోటార్ వెహికిల్ ఇనస్పెక్టర్లు, సహాయక మోటార్ వెహికిల్ ఇనస్పెక్టర్లు విధులు నిర్వహిస్తున్నారు.

**కొంప ముంచుతున్న పై స్థాయి టార్గెట్లు..** అయితే కాకినాడ సహాయక కమీషనర్ కార్యాలయానికి సంబంధించి ఇక్కడ పనిచేస్తున్న మోటార్ వెహికిల్ ఇనస్పెక్టర్లు చాలా ఒత్తిడికి గురి అవుతున్నారనీ సమాచారం రాష్ట్ర అధికారులు ప్రతీ నెలా వారికి టార్గెట్లు ఇచ్చి ఖచ్చితంగా టార్గెట్లు పూర్తిచేయాలని ఆదేశాలు ఇవ్వటం ఆయా టార్గెట్లు పూర్తిచేయటానికి సమయం సందర్భం కూడా లేకుండా వాహనాల తనిఖీలు చేయటం ఇక్కడ పనిచేస్తున్న అధికారులకు గుదిబండగా మారిందని ఆరోపణలు సైతం వినబడుతున్నాయి. పూర్వపు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తరువాత జిల్లాల విభజనలో బాగంగా తూర్పుగోదావరి జిల్లాను తూర్పుగోదావరి, అమలాపురం, కాకినాడ మూడు జిల్లాలుగా విభజన చేసారు. ముఖ్యం కాకినాడ పరిసర ప్రాంతాల్లో రాష్ట్ర రహదారులు, తప్ప కేంద్ర రహదారులు లేకపోవడం ఆయా పరిదిల్లో పనిచేసే అధికారులు వారి టార్గెట్లు పూర్తిచేయలేక చాలా ఇబ్బందులకు గురికావడం జరుగుతున్న కొంతమంది అధికారులు అసహనం వెళ్ళబుచ్చుతున్నారు.

**సంచలన సృష్టించిన ఎంఎంవిఐ పై దాడీ :** కాకినాడ నగర నడిబొడ్డున ఒక కొబ్బరి బొండాల వ్యాపారి సహాయక మోటార్ వెహికిల్ ఇనస్పెక్టర్ చిన్నారావు పై విచక్షణ రహితంగా చేసిన దాడి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ ఘటన చూసిన స్థానికులు నివ్వేరపోయారు. ఒక సాధారణ చిన్న వ్యాపారం చేసుకునే వ్యక్తి అంత దారుణంగా ఒక డ్యూటీలో ఉన్న అధికారిపై కత్తితో దాడి చేయటం స్థానికులు భయాందోళనలు గురి అయ్యారు.

**అసలు ఆగి ఉన్న వాహనాన్ని తనిఖీ చేయటం ఏమిటి..!?** సాధారణంగా రోడ్లు పై వస్తున్న, లేక వెళుతున్న వాహనాలను మోటార్ వెహికిల్ ఇనస్పెక్టర్లు, వారి క్రింద సిబ్బంది సహాయంతో నిలువరించి వాహనానికి సంబంధించిన పత్రాలను తనీఖీ చేస్తారు.కాని కాకినాడ నగరంలో ఒక ప్రదేశంలో ఉండి సదరు వాహనం పై కొబ్బరి బొండాల విక్రయిస్తున్న వాహనానికి సంబంధించిన పత్రాలను చెక్ చేయటం పై సర్వత్రా అనుమానాలు వెల్లువెరుస్తున్నాయి. రాష్ట్ర అధికారులు క్రింది స్థాయి అధికారులకు టార్గెట్లు ఇవ్వటం అవి సక్రమంగా నెరవేర్చకపోతే పలు ఒత్తిడి తేవడం వలనే తన టార్గెట్ పూర్తిచేయాలని ఉద్దేశంతోనే స్థానిక సహాయక మోటార్ వెహికిల్ ఇనస్పెక్టర్ చిన్నారావు కొబ్బరి బొండాల వాహనం యొక్క పత్రాలను చూపించమని అడిగారనీ దీంతో బొండాల వ్యాపారి, వాహన యజమాని అయిన నిందితుడికి, చిన్నారావుకు వాగ్వివాదం జరిగిందని అక్కడ స్థానికులు చెబుతున్నారు.

**ప్రభుత్వం పునపరిశీలన చేయాలి..** కేవలం ఆదాయ సమకూర్చుకోవటానికి అధికారులకు టార్గెట్లు ఇవ్వటం సమంజసం కాదనీ వారి వయస్సు, తదితర వివరాలను కూడా పరిగణనలోకి తీసుకుని వారికి టార్గెట్లు ఇస్తే వారికి ఒత్తిడి తగ్గుతుందని ప్రజలు కోరుకుంటున్నారు.

## మండపేటలో అప్రజాస్వామిక చర్యలు

# సిగ్గుచేటు

శుక్రవారం ఉదయం ఆయన మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో పలు విషయాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో కలువపువ్వు సెంటర్ లో అక్రమార్కులు ఇష్టా రాజ్యంగా భవనం నిర్మాణం సాగిస్తున్నా పీవో నోటీస్ లు ఇచ్చామని చేతులు దులుపుకోవడం సిగ్గు చేటన్నారు. ఏడిద రోడ్డు లోని



కళ్యాణి రైస్ మిల్ పక్కన నిర్మించిన గొదామును నేలకూల్చిన కమీషనర్ ఇక్కడ మాత్రం నోటీస్ లతో ఎందుకు సరిపెట్టారో సమాధానం చెప్పాలన్నారు. ఒకప్పుడు అక్రమం అయిన గోదాము నిర్మాణం ఇప్పుడు అదే చోట చక చకా నిర్మాణం జరిగి పోతుందని, ఒకప్పుడు తప్పు అయిన నిర్మాణం ఇప్పుడు ఒప్పు ఎలా అయ్యిందో కమీషనర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనూ ఇలాగే ఇష్టా రాజ్యంగా అక్రమ నిర్మాణాలకు ప్రోత్సాహం ఇచ్చారన్నారు. వారిని కాదని ప్రస్తుత వైసీపీ కౌన్సిల్ కు ప్రజలు అవకాశమిస్తే వీళ్ళు కూడా ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడటం దారుణమన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తుల ప్రోద్బలంతోనే ఈ అక్రమ నిర్మాణం యదేచ్ఛగా సాగిపోతుందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించిన రాజీవ్ గాంధీ విగ్రహానికి గతంలో తాను అనుమతులు అడిగితే అప్పటి టీడీపీ కౌన్సిల్, అప్పటి ఇప్పటి ఎమ్మెల్యే వెగుళ్ళ జోగేశ్వరరావు అనుమతులు ఇవ్వకుండా నిరాకరించారన్నారు. రాజకీయ నాయకుల వ్యవహారం జాతీయ నాయకులు కంటే జాతి నాయకులే ఎక్కువన్నట్లుగా వుందన్నారు. అసలు ఇప్పటికే అక్కడ అడ్డుగా వున్న వేగుళ్ళ వీర్రాజు విగ్రహాన్ని అక్కడ నుండి తొలగించేస్తే ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలకు సౌకర్యవంతంగా వుంటుందన్నారు. రాజకీయ ఒత్తిడులకు, అక్రమార్కుల కు కొమ్ము కాయకుండ మసీదు ను అనుకుని జరుగుతున్న నిర్మాణాన్ని తక్షణం కూల్చి వేయాలని కామన డిమాండ్ చేశారు. లేని పక్షంలో మున్సిపల్ అధికారులపై లోకాయుక్త లో పిర్యాదు చేయడం జరుగుతుందని కామన హెచ్చరించారు. ప్రస్తుతం మున్సిపల్ కార్యాలయంగా వాడుతున్న భవనానికి ఒక్క రూపాయి కూడా చెల్లించ కుండానే అప్పటి ఎమ్మెల్యే వీవీఎస్ఎస్ చౌదరి పేరును కార్యాలయానికి తగిలించారనీ, దానిపై అనేక పర్యాయాలు అప్పటి మున్సిపల్ చైర్ పర్సన్ గా పని చేసిన ఇనుమర్తి వీర సుభద్ర తో పాటు తాను సైతం జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఒక్కరూ కూడా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికీ పేరు తొలగించలేదనీ, దీనిపై కమీషనర్, ప్రస్తుత కౌన్సిల్ చర్యలు తీసుకోలేదని తీవ్రంగా మండిపడ్డారు. అధికార పార్టీ కి చితసుద్ధి వుంటే తక్షణం మున్సిపల్ కార్యాలయానికి పెట్టిన పేరును తొలగించాలని, లేని పక్షంలో కనీసం పేరు నిమిత్తం చెల్లించాల్సిన సొమ్మును అయినా చెల్లించాలని కామన డిమాండ్ చేశారు. అలాగే నిత్యం ట్రాఫిక్ కు అడ్డంగా వున్న, ఏ అనుమతులు లేని వెగుల్ల వీర్రాజు విగ్రహాన్ని తొలగించి అధికార పార్టీ సచ్చీలతను నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఇది జరగని పక్షం లో టీడీపీ, వైసీపీ రెండూ ఒకటేనని ప్రజులు భావించాల్సి వస్తుందని తెలిపారు.

## పిఎం జన ఆరోగ్యయోజన ప్రక్రియ త్వరతగతిన

# పూర్తిచేయాలి

సంక్షేమ శాఖల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి జన ఆరోగ్యయోజన ప్రయోజనాలు బీమా పరిహారాలు సవ్యంగా అందేలా ఈ కేవైసీ త్వరితగతిన చేయాలని ఆదేశించారు. అర్బన్ హెల్త్ సెంటర్లలో రెగ్యులర్ ఏఎన్ఎంలు లేనిచోట్ల పక్క హెల్త్ సెంటర్ల నుండి రోగులు తాకిడికి అనుగుణంగా ఏఎన్ఎం లను డిప్యూటేషన్ పై నియమించాలని డి ఎం అండ్ హెచ్.ఒ ను ఆదేశించారు. పురోగతిలో వెనుకంజలో ఉన్న పీహెచ్సీలు సిహెచ్ లు వైద్యుల పనితీరు మెరుగుపరిచేందుకు రోజువారి సమీక్ష నిర్వహించాలని ఆదే శించారు. పాఠశాలల్లో 10 నుండి 19 సంవత్సరాల మధ్య వయసుగల చిన్నారుల స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించి రక్తహీనత పోషకాహార లోపాలను గుర్తించి సరిదిద్దేందుకు చర్యలు స్త్రీ శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో చేపట్టాలన్నారు. ముఖ ఆధారిత హాజరు విధానాన్ని సమర్థవంతంగా అమలు పరచాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమ స్క్రీనింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తూ 60 సంవత్సరాలు పైబడి వారందరికీ కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు నిర్వహించాలని కలెక్టర్ శుక్లా సూచించారు. గర్భిణీల ప్రసవ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేస్తూ కాన్పు తేదీకి వారం రోజులు ముందుగా ఆసుపత్రులలో ప్రవేశం కల్పించి సుఖప్రసవాలు నిర్వహించాలన్నారు. కాన్పు ప్రమాదకరమని భావించిన గర్భిణీల పట్ల వైద్యుల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. వైయస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా గర్భిణీలు, చిన్నారులలో రక్తహీనత పోషకాహార లోపాలను చక్కదిద్దాలని కలెక్టర్ శుక్లా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యసేవల సమన్వయ అధికారిని పద్మశ్రీ రాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొర ,అదనపు డిఎంహెచ్వో సిహెచ్ భరతలక్ష్మి, ఐ సి డి ఎస్ పి డి జీవి సత్యవాణి, వైద్యులు, సిడిపిఓలు పాల్గొన్నారు.



## ముందుగా డ్రైనేజీల్లో పూడిక తొలగించి ఖరీఫ్‌కు

# సాగునీటి సమస్య లేకుండా చూడాలి

**మొదటి పేజీ తరువాయి**

తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు సాయిబాబా జల వనరులు డ్రైనేజీ ఇంజనీర్లను కోరారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్ నందు శుక్రవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జిల్లా వ్యవసాయ అధికారి కాకి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశంలో కమిటీ అధ్యక్షులు సాయిబాబా పాల్గొని మాట్లాడుతూ కాలువలు డ్రైనేజీలలో పూడిక తీతకు సంబంధించిన కాంట్రాక్టర్లను ఈ ప్రాంత వాసులను నియమించాలని అధికారులకు సూచించారు. దూర ప్రాంత కాంట్రాక్టర్లను నియ మించడంవల్ల వారు అందుబాటులో ఉండక, ఫోన్లుకు స్పందించడం లేదని తద్వారా సమస్యలు మరింత జటిలమవుతుందన్నారు.

డ్రైన్లలో, కాలువలలో పూడికను నిర్మూలించేందుకు కిసాన్ డ్రోన్లు వినియోగించడం వల్ల స్థానిక కిసాన్ డ్రోన్స్ పని దొరుకుతుందని అదేవిధంగా ప్రస్తుత వర్కింగ్ సీజన్లో తూడు తొలగింపుకు ఇంజనీర్లు తగు చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లాలో ఏర్పడిన 49 రైతు గ్రూపులకు సబ్సిడీపై యంత్ర సేవా పరికరాలను అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి రూ 450 కోట్లు మేర బడ్జెట్ కేటాయించిందని అధ్యక్షులు సాయిబాబా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మూడో పంటకు అపరాల విత్తనాలను రాయితీపై అందించాలని కోరారు. రబీ పంట ఆశాజనకంగా ఉందని, దిగుబడి కూడా పెరిగే సూచనలు ఉన్నాయని కావున పౌరసరఫరాల అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సాయిబాబా కోరారు. ముందుగా జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరావు తొలిత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మండల బాధ్యతలు, గత సమావేశంలో మినిట్స్ పై తీసుకున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభ్యులకు వివరించారు. అదేవిధంగా రైతు భరోసా కేంద్ర స్థాయిలో డ్రోన్ల వినియోగంపై చర్చించారు. కోనసీమ జిల్లాకు ఏరువాక కేంద్రం(డాట్ సెంటర్) మంజూరు అయిందని ముమ్మిడివరం ఎయిమ్స్ కళాశాలలో దీన్ని నెలకొల్పడం జరుగుతుందన్నారు.

దీనిలో ముగ్గురు శాస్త్రవేత్తలు ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం నుంచి వచ్చి సేవలందిస్తారని రైతులు వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఐ పోలవరం మండలం లో కృషి విజ్ఞాన కేంద్రం 50 ఎకరాలు విస్తీర్ణంలో మంజూరు కాపాడిందని దీనిలో ఏడుగురు శాస్త్రవేత్తలు అందుబాటులో ఉంటారన్నారు. స్వర్ణ రకానికి ప్రత్యామ్నాయంగా 1318 రకానికి గెజిట్ నోటిఫికేషన్ జారీ అయిందని, 1232 ఎంపీ వరి రకం ముంపును తట్టుకుని ఫలసహాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ కె తులసి, రాష్ట్ర అగ్రి మిషన్ సభ్యులు జున్నూరి రామారావు, మండలి సభ్యులు పశువర్ధక శాఖ జె డి డాక్టర్ ఏ జైపాల్ , జిల్లా ఉద్యాన అధికారి మల్లికార్జున రావు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సహాయ సంచాలకులు కే విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**యు.కొత్తపల్లి, మార్చి 17 (ప్రభాతవార్త) :** చికిత్స పొందుతూ ఒక వ్యక్తి మృతి చెందినట్లు శుక్రవారం పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొండెవరం గ్రామానికి చెందిన నాగం రామన్న దొర (62) ఈనెల 13వ తేదీన రోడ్డుపై సైకిల్ మీద వెళ్తుండగా పడిపోయాడు. తనకు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం బంధువులు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రామన్న దొర మృతి చెందడంతో ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం, బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రామలింగేశ్వర రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.



## వైఎస్సార్ ఆసరా పథకంపై అవగాహన

**అల్లవరం, మార్చి 17, ప్రభాతవార్త :** వైఎస్సార్ ఆసరా మూడో విడత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈనెల 25న ప్రారంభించనున్న నేపథ్యంలో వీవోఏ, వాలంటీర్‌లు సభ్యులు వారీగా ఆసరా లబ్ధి దారుల వివరాలు తెలియజేస్తూ అవగాహన కల్పిస్తున్నట్లు ఏపీఎం షేక్ సయ్యద్ హుస్సేన్ తెలిపారు. 14 నుంచి 17 వరకు ఈకార్యక్రమం నిర్వహించి 18వ తేదీ నుంచి 20 వరకు గ్రూపుల వారీగా సమావేశాలు నిర్వహిస్తామని, 21, 22, 23 తేదీల్లో గ్రామసంఘాల సమావేశం నిర్వహించి ఆసరా లబ్ధి వివరాలు, జీవనోపాధికి వినియోగించడం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఏపీఎం వెల్లడించారు.

## విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**అల్లవరం, మార్చి 17, ప్రభాతవార్త :** అల్లవరం, బెండమూర్లంక విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో ఈ నెల 18 రాత్రి ఒంటి గంట నుంచి 19వ తేదీ ఆదివారం ఉదయం ఎనిమిది గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగనున్నట్లు అల్లవరం ఎలక్ట్రికల్ ఏఈ ఆర్.సూర్యనారాయణ తెలిపారు. బెండమూర్లంక సెంటర్ నుంచి ఓడలరేవు వరకు టాటా సంస్థకు చెందిన భారీ వాహనాలు తరలిస్తున్న నేపథ్యంలో తుమ్మలపల్లి, మొగళ్లమూరు, బెండమూర్లంక, ఓడలరేవు, కొమరగిరిపట్నం గ్రామాలకు పైన తెలిపిన సమయంలో విద్యుత్తు సరఫరా నిలిపివేసినట్లు ఏఈ తెలిపారు.

## విద్యతోనే ఉన్నత శిఖరాలు
## చైర్మన్ స్లేసర్ బాబు

### రిఫరల్ విద్యార్థులు ఆలయాల్లో పూజలు



**శంఖవరం మార్చి 17 ప్రభాత వార్త :** విద్యతోనే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని రూరల్ ఇండియా సెల్ఫ్ డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ ఎన్ స్లేసర్ బాబు పేర్కొన్నారు మండలంలోని సీతయ్యమ్మ పేట లో గల రిఫరల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో పదో తరగతి విద్యార్థులతో సమావేశం అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పదో తరగతి మైలురాయని ప్రతి ఒక్కరు తమ కలలను సాకారం చేసుకునేందుకు ఇదే పునాది అని విద్యపై ఆసక్తి పెంచుకోవాలని ఆయన పేర్కొన్నారు గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులు పదోతరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని ఏడాది కూడా ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఆయన తెలిపారు అనంతరం పాఠశాల సమీపంలో గల దుర్గా మీనాక్షి అమ్మవారి ఆలయం కాశీ విశాలాక్షి సమితి విశ్వేశ్వర స్వామి ఆలయాల్లో విద్యార్థులచే ప్రత్యేక పూజలు చేపట్టారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు

## 108 వాహనంలో గిరిజన మహిళ ప్రసవం

**రాజవొమ్మంగి, మార్చి 17, ప్రభాతవార్త :** అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వంచంగి గ్రామానికి చెందిన కోసూరి లోవకుమారి (32) అనే గిరిజన మహిళకు శుక్రవారం ఉదయం ప్రసవనొప్పులు రావడం108 వాహనంలో కాకినాడ జిల్లా ఏలేశ్వరం సి.హెచ్.సి కి తరలిస్తుండగా మార్గమధ్యంలో నాలుగవ కాన్పులో మగబిడ్డకు జన్మనిచ్చింది.. టెక్నీషియన్ చింతపల్లి అర్జున్, పైలట్ కొత్తం బాపూజీ, ఆశ సి హెచ్.కుమారి సేవలను అందించారు. తల్లి, శిశువుకి ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో తీసుకొని వెళ్లి చేర్చామని బాపూజీ తెలిపారు.



## వినూత్న ఆలోచనలతో విధ్యార్థులు ముందుకుసాగాలి

### అలరించిన జిల్లా ఈఎండిపి ఎక్స్పో

**అమలాపురం, మార్చి17,ప్రభాతవార్త :** విద్యార్థులు పాఠశాల దశనుంచే వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని అమలాపురం మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్రమణి పిలుపు నిచ్చారు.స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎంటర్ ప్రెన్యూరల్ మైండ్ సెట్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా జిల్లాస్థాయి ఎక్స్పో నిర్వహించారు.చైర్మన్ నాగేంద్రమణి మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకోవాలన్నారు.మునిసిపల్ కమిషనర్ విఐపి నాయుడు మాట్లాడుతూ విద్య తో పాటు ఉపాధి కల్పనకు ప్రభుత్వం విద్యార్థి దశనించే పారిశ్రామిక వేత్తలుగా తయారు చేసేందు కు ఇస్తున్న శిక్షణ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు .భవిష్యత్తు తరాల్లో ఎంతోమంది పారిశ్రామికవేత్తలుగా ఎదిగి వారు ఉపాధి పొందడంతో పాటుగా ఇతరులకు ఉపాధి కల్పించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. సమావేశంలో డిఈఓ కమల కుమారి మాట్లాడుతూ జిల్లాలో ఈఎండిపి కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో డివైఈవో షాలెం రాజు, జిల్లా సైన్స్ అధికారి జి విఎస్ సుబ్రహ్మణ్యం,డీసీబీ సెక్రెటరీ బి హనుమంతరావు, ఏ ఎం ఓ పిల్లి రాంబాబు, ఏపీవో డాక్టర్ ఎం ఏ కె భీమారావు, ఎంఈఓ జి సూర్య ప్రకాశం, పాఠశాల హెచ్ఎం కామేశ్వరరావు, ఈఎండీపీ జోనల్ మేనేజర్ యనమదల నవ్య తదితరులు మాట్లాడారు. అనంతరం జిల్లా ఈఎండీపీ ఎక్స్పోను మునిసిపల్ చైర్మన్ నాగేంద్రమణి, కమిషనర్



అయ్యప్ప నాయుడు, డీఈవో కమల కుమారిలు ప్రారంభించారు.జిల్లాలోని మండపేట,ఆదుర్రు,అమలాపురం, పాలగుమ్మి,జి అగ్రహారం,వి అగ్రహారం, చింతల్లంక,కాట్రేని కోన, కామన్గరువు ఉన్నత పాఠశాల నుంచి ఈఎండిపి ప్రాజెక్టులను ప్రదర్శించారు.ఈ ప్రాజెక్టులలో ఉత్తమ ప్రాజెక్టుగా వి అగ్రహారం మున్సిపల్ హై స్కూల్, అంబాజీపేట మండలం జి అగ్రహారం ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు.జ్యూరీ కమిటీ సభ్యులు డివైఓ షాలెం రాజు,జోనల్ మేనేజర్ యనమదల నవ్య, నైనాల శ్రీనివాసరావు, ఏ ఎం ఓ పి రాంబాబు, ఏపీవో డాక్టర్ భీమారావు వ్యవహరించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రాజెక్టుల రూపకల్పన చేసిన విద్యార్థులకు జ్ఞాపికలు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో డీఈవో కార్యాలయ ఏడి నక్కా సురేష్, పాఠశాల పి ఎం సి చైర్మన్ గీతామణి, సిఆర్పి మెండు శ్రీనుబాబు,స్థానిక నేత పిండి రాజా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తుల కోర్కెలు తీర్చే తోటలో మహాలక్ష్మి



**బిక్కవోలు ప్రభాత వార్త మార్చి 17** బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం లో వేంచేసి వున్న తోటలో మహాలక్ష్మి దేవత కు ఆలయం నిర్మించి 18వ తేదిన విగ్రహ ప్రతిష్ట జరుపుతున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. పూర్వం నుండి పొలాల మధ్య లో వుండే ఈ అమ్మవారి విగ్రహం వానకు, ఎండకు తట్టుకొంటూ ఆలయం లేకుండా ఉండేది. ఎంతో సుందరమైన అమ్మవారి విగ్రహం చుస్తే భక్తులు భక్తి లో మునిగి పోయేవారు.కోరిన కోరికలు తీర్చే తల్లికి ఆలయం లేకుండా ఉండటం పై అప్పట్లో పలు కధనాలు చెప్పుకొనే వారు. . దానితో ఒక తీర్థం రోజుల లో చలువ పందిళ్ళు వేసి జాతర తీర్థం జరిపించేవారు. తనని కొలిచే వారికి అనేక సందర్భాలలో మానవ రూపంలో కనిపించేదని చెప్పేవారు. కాలక్రమేణా వచ్చిన మార్పుల్లో భాగంగా ఆ తల్లిని నిరంతరం కొలిచే ఓగిరెడ్డి వెంకట కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో గుడిని నిర్మించడం జరిగింది. అప్పటి నుండి ఆ తల్లి కి సేవ చేస్తూ గ్రామస్తుల సహకారం తో కృష్ణా రెడ్డి ఆలయ మంచి చెడు లను చూసేవారు. ప్రస్తుతం ఆ ఆలయం స్తానే నూతనంగా విశాలమైన ఎంతో సుందరమైన ఆలయం నిర్మించి విగ్రహప్రతిష్ట గావిస్తున్నారు. రెండు రోజులు గా ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ శనివారం ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించి భారీ అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఎన్నో సంవత్సరాలనుండి అమ్మవారిని సేవిస్తూ అమ్మ వారికి అపురూపమైన ఆలయం నిర్మించిన ఓగిరెడ్డి కృష్ణా రెడ్డి బలభద్రపురం చరిత్ర లో ఒక ప్రత్యేక స్థానం పొందుతారు అనడం లో సందేశం లేదు.

## చేయి చేయి కలుపుదాం ఉద్యమాన్ని బలోపేతం చేద్దాం

### ఏపిజెఏసి అమరావతి

**అమలాపురం, మార్చి17,ప్రభాతవార్త :** ఏ.పి.జె.ఏ.సి అమరావతి రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న ఉద్యమంలో భాగంగా జిల్లాలో ప్రభుత్వోద్యోగులు కరచాలనంని నిర్వహించారు.డా బిఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా లోని అన్ని ప్రభుత్వ శాఖలలోని ఉద్యోగుల్ని కలసి ఉద్యమంలో సహకరించాలని కోరుతూ కరచాలన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ.పి.జె.ఏ.సి అమరావతి రాష్ట్ర అసోసియేటెడ్ ప్రెసిడెంట్ టి.వి.ఫణిపేర్రాజు,ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ సిహెచ్. కృష్ణమూర్తి,ప్రభుత్వ డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.శ్రీనివాసరావు,కోపరేటివ్ సొసైటీ రాష్ట్ర సహ అధ్యక్షులు ఎం.దేవదాసు హాజరయ్యారు. స్థానిక కోనసీమ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి.శ్రీనివాస్,జి.చిరంజీవి ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా కమిటీ సభ్యులు అందరూ హాజరయ్యారు.ఆర్.టి.సి బస్ స్టాండ్,జిల్లా కలెక్టరేట్, ముమ్మిడివరం లోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో ఉన్న 32 శాఖల ఉద్యోగులను స్వయంగా



కలసి ఉద్యమానికి సహకరించాలనికరచాలన ద్వారా కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమ విషయాలు ప్రభుత్వ తీరును ఉద్యోగులకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్. నాగలక్ష్మి,బిఎస్ శ్రీనివాస్, అసోసియేట్ చైర్మన్ డి.వి.శేఖర్, రాయుడు,అడపా సుబ్రహ్మణ్యేశ్వరరావు,కొండయ్య, ఆర్.టి.సి నాయకులు రవికుమార్,ఆదినారాయణ, ప్రసాద్,సత్తిరాజు, సుశీల,అర్జమ్మ అధికసంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ రైతులకు నిరాశాజనకం: రైతు ఉద్యమ నేతలు



**అమలాపురం, మార్చి17,ప్రభాతవార :** రాష్ట్ర జీడీపీలో మెట్టు వాటా వ్యవసాయ రంగానిదేనని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసిమ జిల్లా రైతు ఉద్యమ నేతలు కె.సత్తిబాబు, చెల్లుబోయిన కేశవ శెట్టి లు ఆరోపించారు.అమలాపురం లో జరిగిన అఖిల భారత కిసాన్ సభ లోవారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులను నిశితంగా దుయ్యబట్టారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి మేము రైతు సంక్షేమం కోసం ఆర్.బి.కె.లు ద్వారా రైతు రాజ్యం తెచ్చామని పదేపదే చెప్పుకునే ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి మొదలు శాసనసభ్యులు వరకూ ఢంకా బజాయించి చెబుతూ ఉంటారన్నారు కానీ గడచిన 3 బడ్జెట్లో రైతుల ప్రయోజనం ఏమేరకు చేకూరింది అంటే నేతి బీరకాయలో నెయ్యి అంతని విమర్శించారు.ఈ బడ్జెట్ ఎన్నికల బడ్జెట్ కదా ఈ సారి వ్యవసాయ రంగానికి తిరుగు లేని ప్రయోజనాలు చేకూరుతాయి అని రైతులు ఆశించినాగానీ ఈసారి కూడా నవరత్నాల బడ్జెట్ గానే మిగిల్చారన్నారు.రాష్ట్ర జీడీపీ లో మెట్టు వాటా వ్యవసా య రంగానిదేనని ఆ దామాషా లో బడ్జెట్ కేటాయింపులు కనీసంగా కూడా లేదని సత్తిబాబు తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వానికి 40 శాతం ఆదాయం అందిస్తున్న రైతుల యడల పాలకులు వైఖరి మార్చుకోవాలని రైతు నాయకులు రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలకు హితవు పలికారు.కౌలు రైతులు పక్షాన వారి సమస్యలు పరిష్కారానికి ఎఐకెయస్ కౌలు రైతు విభాగం ఈ నెల 28 న విజయవాడ లో రాష్ట్ర సదస్సు కు పిలుపునిచ్చిందని రాష్ట్ర సదస్సు జయప్రదానికి జిల్లాలో కౌలు రైతులు, దేవాదాయ ధర్మాదాయ రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు

## కళాశాల విద్యార్థులకు ఆపద మిత్ర పై శిక్షణ

**యానాం మార్చి 17,ప్రభాత వార్త :** యానాం నియోజకవర్గం యానాంలో యువతి యువకులకు డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ ఆర్ కె ఆర్ట్స్ కళాశాల నందు ఆపదమిత్రపై అవగాహన శిక్షణలు శుక్రవారం ఆర్ ఏ ఓ మునిస్వామి ప్రారంభించారు.ఏదైనా విపత్తులు వచ్చినప్పుడు స్థానికంగా ఉండే పౌరులు వెంటనే స్పందించేలా వారికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కొలతలు తూనికలు శాఖ డిప్యూటీ తాసిల్దార్ గణేషన్ మాట్లాడుతూ తుఫాను వంటి ప్రకృతి



వైపరీత్యాలు సంభవించినప్పుడు స్థానిక పౌరులు ముందుగా అత్యవసర విధుల్లో పాల్గొని సహాయ సహకారాలు ఏ విధంగా అందించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ఆపదమిత్ర శిక్షణకు సుమారు 70 మంది యువతీ యువకులు పాల్గొన్నారు.గతంలో యానాం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అగ్నిమాపక,విద్యుత్ శాఖ, రెవెన్యూ,ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖ,ఎన్ డి ఆర్ ఎఫ్ సభ్యులతో మాక్ డ్రిల్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్కే ఆర్ట్స్ కళాశాల, ఐటిఐ, మదర్ తెరిసా నర్సింగ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక ప్రభుత్వ పతనానికి ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనం

**అల్లవరం, మార్చి 17, ప్రభాతవార్త:** గడచిన మూడన్నరేళ్లుగా ప్రజావ్యతిరేక విధానాలతో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు ముగింపు పలికే సమయం ఎంతో దూరంలో లేదని అల్లవరం టీడీపీ మండల అద్యక్షుడు దెందుకూరి సత్తిబాబు రాజు అన్నారు.



పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను టీడీపీ కైవసం చేసుకోవడంపై సత్తిబాబురాజు హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ప్రజలు విసుగెత్తిపోయి ఉన్నారని, అయితే రాష్ట్రంలో జరుగుతోన్న పాలనపై అవగాహన కలిగిన విద్యావంతులు సరైన నిర్ణయం తీసుకుని టీడీపీకు పట్టం కట్టారని అన్నారు. రాష్ట్ర బడ్జెట్టు సమావేశాలు జరుగుతంటే ముఖ్యమంత్రి కేసులనుంచి కాపాడుకునేందుకు ఢీల్లీబాట పట్టారని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్టు తీరు ప్రజలకు మేలు చేసేవిధంగా లేదని, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కోసం స్టిక్కర్లకు రూ.500 కోట్లు కేటాయించడం దారుణమన్నారు. కోటిపల్లి%--%నర్సాపురం రైల్వే ల్కెనుకు రాష్ట్ర వాటాగా ఇవ్వాల్సి ఉన్నా మొండిచేయి చూపించిందని విమర్శించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి జోరు

### సంబరాలలో టిడిపి శ్రేణులు



**కొత్తపేట టౌన్ మార్చి 17, ప్రభాత వార్త :** ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థులు గెలుపు దిశగా ముందుకు వెళుతుండడం పట్ల కొత్తపేట తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆనందోత్సవాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. కొత్తపేటలో పార్టీ నేతలు కేక్ కటింగ్ చేసి ఆనందం పంచుకున్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేతలు మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు.జరిగిన పట్టబుద్రుల ఎన్నికల్లో వైసిపి వ్యతిరేక ఓటు ద్వారా రుజువు చేశారని అన్నారు.రాబోయే సార్వత్రిక ఎన్నికలలో సైకో పాలనకు స్వస్తి పలికి తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కొత్తపేట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కంఠంశెట్టి శ్రీనివాస్,ముత్యాల బాబ్జి, గుబ్బల మూర్తి ,బూసి భాస్కరరావు, కాశీ ధన రాజు, నిమ్మకాయల చిన్ననాయుడు, పల్లి వర్మ,ముత్యాల రాజు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

**అంబాజీపేట, మార్చి 17, ప్రభాతవార్త :** మండలంలోని పుల్లేటికుర్రు ఏవీఎస్ జూనియర్ కళాశాల, అంబాజీపేట ఎస్ఎన్ఎం కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా




జరిగాయి. పుల్లేటికుర్రు ఏవీఎస్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియిర్ 320 మంది విద్యార్థులు హజరు కావల్సి ఉండగా 271 మంది హజరుకాగా, 49 మంది గైర్హాజర్ అయ్యారని చీఫ్ సూపరిన్టెన్డెంట్ ఎ.అనిల్ కుమార్ తెలిపారు. అంబాజీపేట ఎస్ఎన్ఎం కళాశాలలో 144 మందికి 131 మందికి హాజరు కాగా 13 మంది విద్యార్థి హాజరు కాలేదని ఛీఫ్ సూపరిన్టెండెంట్ కె.రవికుమార్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాలను తాసిల్దార్ మంగతాయారు శుక్రవారం పరిశీలించారు.

## మోటర్ సైకిల్ దొంగతనం కేసులో యువకుడు అరెస్ట్

**యానాం మార్చి 17,ప్రభాత వార్త:** యానాం నియోజకవర్గం యానాంలో మోటార్ సైకిల్ దొంగతనం కేసులో ఓ యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్కు పంపినట్లు ఎస్సై శేరు నూకరాజు శుక్రవారం తెలిపారు.ఎస్సై శేరు నూకరాజు వివరాల ప్రకారం ఈనెల 15వ



తేదీన గొలగాబత్తుల వారి వీధిలో నివాసముంటున్న తోట వీరభద్రరావు తన ఏపీ5సిఫ్ 2604 నెంబరు గల మోటర్ సైకిల్ దొంగతనానికి గురైందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు తనిఖీలు నిర్వహించారు.ఈ మేరకు సీసీ కెమెరాలు ద్వారా నిందితుడు నీలపల్లి చెక్కావారి పేటకు చెందిన సంగాని గంగాద్రి గా గుర్తించారు. నిందితుడు నుండి బైక్ ను స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరచగా 15 రోజులపాటు రిమాండ్ విధించి సబ్ జైలుకు తరలించినట్లు తెలిపారు.

## శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

**అన్నవరం మార్చి17(ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దర్శనార్థం హైకోర్టు న్యాయమూర్తి కె. మన్మథరావు కుటుంబ సమేతంగా రత్నగిరికి విచ్చేశారు. ఆయనకు ఆలయ ఏఈఓ దామోదర వెంకటకృష్ణారావు, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తదనంతరం శ్రీ స్వామి వారి వ్రతమాచరించి శ్రీ స్వామి అమ్మవార్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా పి ఆర్ ఓ కృష్ణారావు శ్రీ స్వామి వారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో సన్నిధి సూపర్డెంట్ ఐ.వి.రామారావు, ఆలయ సూపర్డెంట్ రమణ, రమేష్, ప్రత్తిపాడు సిఐ కిషోర్ బాబు, ఆర్ఐ భాస్కర్ ప్రసాద్, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి..

### సి.డి.పి.ఓ లండా దేవామణి

**రాజవొమ్మంగి, మార్చి 16, ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం పరిధిలో గల సరభవరం అంగన్వాడీ కేంద్రం లో హెల్పర్, సింగంపల్లి గ్రామ గాంధీ నగర్ మినీ అంగన్వాడీ కేంద్రంలో వర్కర్ పోస్టులకు దరఖాస్తు లను ఈనెల 24 తేదీ సాయంత్రం 5 గంటల లోపు కార్యాలయానికి పూర్తి చేసి రెండు సెట్ల ను అందించాలని సి.డి.పి.ఓ లండా దేవామణి తెలియజేస్తున్నారు..అర్హతలు ఇలా ఉన్నాయి. పదోతరగతి ఉత్తీర్ణత పొంది ఆగ్రామ కోడలు అయ్యి ఉండాలన్నారు. ఎస్టీ కులధ్రువపత్రం, నివాస ధ్రువపత్రం, ఆధార్, రేషన్ కార్డ్, రెండు పాస్ ఫొటోలు, అన్ని జిరాక్సు కాపీలపై గెజిటెడ్ అధికారితో అటేస్టేషన్ చేయించాలని అన్నారు. ఈ ఏడాది జూలై ఒకటో తేదీ నాటికి వయస్సు 24సం. పూర్తిఅయ్యి 35 సం. లోపు ఉండాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో పని చేసే వేళల్లో సంప్రదించాలని సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు అరుణలత, అమ్మాజీ, అమ్మిరాజు, అన్నపూర్ణ, నాగజయలక్ష్మి, యూ.డి.సి.సత్యకుమారి, ఎల్. డి.సి దాసరి వీరబాబు, డి.ఈ. ఓ జెట్టి చక్రవేణి పాల్గొన్నారు..

## అల్లూరిజిల్లాలో రూ.33. 46 కోట్ల వైయస్సార్ ఆసరా : జిల్లా పిడి ఒమ్మి మురళి

**రాజవొమ్మంగి, మార్చి 17, ప్రభాతవార్త :** వైయస్సార్ ఆసరాలో భాగంగా అల్లూరి జిల్లా 8,471 స్వయం సహాయక సంఘాల్లో గల 83, 296 మంది మహిళలకు రూ.33 కోట్ల 46 లక్షల రుణమాఫీ జరుగనున్నదని జిల్లా



పి.డి ఒమ్మి మురళి అన్నారు..రంపచోడవరం వెళుతూ రాజవొమ్మంగి వెలుగు కార్యాలయం వద్ద ఆగి సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ప్రభాతవార్త తో మాట్లాడుతూ ఈ ఏడాది రూ.216 కోట్లు వైయస్ఆర్ సున్నా వడ్డీ రుణాలను ఇస్తున్నామన్నారు. జిల్లాలో 7,284 గ్రూపులకు చెందిన 72,848 మంది మహిళలు వడ్డీ లేని రుణాలను పొందుతున్నారన్నారు. జిల్లాలో రూ.10 కోట్ల ఉన్నతి రుణాలను వసూలు చేశామని, ఇంకా రూ.50 కోట్లు వసూలు చేయవలసి ఉందన్నారు. జిల్లాలో 23 వేల గ్రూపులు ఉన్నాయని వివరించారు.1,204 మంది విఓఏ లు పనిచేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎమ్ ఆదినారాయణ, సిసిలు గౌరమ్మ, పూర్ణిమ, సింహాచలం, నానిబాబు సిబ్బంది రాజశేఖర్, అనూష పాల్గొన్నారు.

## గాయపడిన జన సైనికులకు జనసేన నేతలు పరామర్శ

**పి. గన్నవరం మార్చ్ 17 (ప్రభాతవార్త) :** ఇటీవల జనసేన పార్టీ నాయకత్వం పిలుపుమేరకు నిర్వహించిన చలో మచిలీపట్నం కార్యక్రమంలో పాల్గొని పి గన్నవరం మండలం గ్రామానికి చెందిన ముగ్గురు జనసైనికులు తిరుగు వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది.. ఈ ప్రమాదంలో



ముంగండ గ్రామానికి చెందిన పిల్లి ముత్యాలరావు , భావన రాంబాబు, గంధ్రోతు మనోహర్ ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.. ఈ ప్రమాదంలో వారి మోటార్ వాహనం కూడా పూర్తిగా దెబ్బతింది.. వీరందరూ దినసరి తాపీ కార్మికులు.. గాయపడిన వారిని మండల ఎంపిటిసి సమాఖ్య అధ్యక్షులు సూరయ్య కాపు , మండల జేఏసీ నాయకులు కొమ్మూరి మల్లిబాబు , భావన శ్రీనివాస్, వంకా హరిబాబు , సాదా రమణ , భావన సత్తిబాబు బావన శ్రీను , ఆకుల నాని తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం:

### అడ్డతీగల సిడిపిఓ వి.దీప్తి

**అడ్డతీగల,మార్చి17, ప్రభాత వార్త:** అడ్డతీగల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కేంద్రాలలో ఖాళీగా వున్న ఒక అంగన్వాడీ కార్యకర్త,రెండు ఆయా పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అడ్డతీగల ఐసిడిఎస్ సిడిపిఓ వి.దీప్తి పత్రిక ప్రకటనలో తెలియజేశారు.అడ్డతీగల మండలంలోని పులుగోగులపాడు లో అంగన్వాడీ కార్యకర్త, బందమామిళ్ళ,సోమన్నపాలెం లో అంగన్వాడి ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. దరఖాస్తు ఫారములు ఈనెల 17వ తేదీ నుండి 24వ తేదీ వరకు లభ్యమవుతాయని, దరఖాస్తులు స్వీకరించుటకు ఈనెల 24వ తేదీ అని తెలిపారు.దరఖాస్తు చేసే అభ్యర్థులు ఎస్ టి కి చెందినవారు స్థానిక స్థిర నివాసం కలిగిన వివాహిత స్త్రీ అయి ఉండవలెనని,21 సంవత్సరం నుండి 30 సంవత్సరాల లోపు ఉండాలని కనీస విద్యార్హత పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు.విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్స్,ఆధార్ కార్డు,రేషన్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం అన్ని జిరాక్స్ కాపీలు గెజిటెడ్ అధికారితో అటస్టెడ్ చేయించి ఒక సెట్టు ను,ఫోటోను,5రూ కవర్ తో కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

## జ్వర బాధితుల గుర్తింపును వేగవంతం చేయాలి

**యు.కొత్తపల్లి, మార్చి 17 (ప్రభాతవార్త) :** గ్రామాలలో ఉన్న జ్వర బాధితుల గుర్తింపును వేగవంతం చేయాలని ఎంపీడీవో భాస్కరరావు అన్నారు. మండలంలోని అమీనాబాద్ లో వైద్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో జ్వరాలపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలో జ్వరాల బారిన పడిన వారిని ఎప్పటికప్పుడు గుర్తించి వైద్య సిబ్బందికి సమాచారం అందజేయాలి. సాధ్యమైనంత త్వరగా వైద్య సహాయం అందేలా చూడాలి. అవసరమైన వారికి వైద్య పరీక్షల నిమిత్తం ఆరోగ్య కేంద్రాలకు తరలించాల్సిన అవశ్యకత ఉందన్నారు.

# సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళుగా ఆంధ్ర రాష్ట్ర బడ్జెట్

**అనపర్తి మార్చి 17 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, రాష్ట్రఅభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రంలో కొనసాగుతున్న నవరత్న పథకాల సంక్షేమమే కొనసాగింపు పరంపరే రాష్ట్ర బడ్జెట్ లోకేటాయింపులు అని వైఎస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి గురువారం రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర వార్షిక బడ్జెట్ పై కృష్ణారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తన ఎన్నికల మేనిఫెస్టోని పవిత్ర గంథంగా భావించి మేనిఫెస్టోలో చెప్పిన వాగ్దానాలను అమలుపరుస్తూ పరిపాలన సాగిస్తున్నారని గత మూడు సంవత్సరాలు వైఎస్సార్సీపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో ఎక్కడ సంక్షేమ పథకాలను విస్మరించలేదని అలాగే ఈ నాలుగవ సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అన్ని రంగాలకి కేటాయింపులు బాగున్నాయని ఒకపక్క సంక్షేమ పథకాలు మరొకపక్క రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్లో నిధులు కేటాయింపులు చేశారని, రైతు సంక్షేమంపై కూడా శ్రద్ధ చూపుతూ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి 11908 కోట్లు, విద్య రంగానికి ప్రాధాన్యతిస్తూ నాడు నేడు కార్యక్రమానికి 3,500 కోట్లు వైద్య ఆరోగ్య రంగంలో నాడు నేడు కార్యక్రమానికి 2214 కోట్లు, పేదల గృహ నిర్మాణాలకు 6292 కోట్లు, కాపులు సంక్షేమానికి 4887 కోట్లు, ఈ బి సి నేస్తం కు 610 కోట్లు, అమ్మ ఒడి పథకానికి 6500 కోట్లు



వైయస్సార్ పెన్షన్ కానుక పథకానికి సుమారు 22 వేల కోట్లు, పంచాయతీ మండల జిల్లా పరిషత్తులకు వివిధ రూపాలలో ఆర్థిక చేయూత అందించేందుకు రహదారుల నిర్మాణానికి సుమారు 4000 కోట్ల రూపాయలు కేటాయిస్తూ సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా ప్రభుత్వం పలు రంగాలకు గతంలో కంటే నిధులు అధికంగా కేటాయిస్తూ ఇప్పటివరకు జరుగుతున్న సంక్షేమ పరంపర కొనసాగింపే లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టడం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి ప్రజల పట్ల ఉన్న శ్రద్ధ స్పష్టంగా అర్థం అవుతుందని కృష్ణారెడ్డి అన్నారు.

## డాక్టరేట్ రావడంపట్ల నా బాధ్యత మరింత పెరిగింది : అందే చిట్టి కొండ

**ప్రత్తిపాడు మార్చి 17 ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడు ప్రాక్టీషనర్ గా సేవలందిస్తున్న అందే చిట్టి కొండ (సత్యనారాయణ) సేవలను గుర్తించిన ఒక ప్రముఖ సంస్థ మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్ మీ కలలు ఆకాశానికి మించి ఎగరడానికి ఒక వేదిక అని ఈ సంస్థ గౌరవ డాక్టరేట్ అవార్డ్-2023 అవార్డును అందించింది. బోనోరిస్ కాసా అనే ప్రముఖులు ఈ అవార్డున అందే సత్యనారాయణ (చిట్టి కొండకు) అందజేశారు. ప్రభుత్వం ద్వారా భారతదేశం 4572340/2020-21 (ఇష్యూ స్థితి)సామాజిక సేవలు మరియు ఆరోగ్య సంరక్షణ సేవలలో అతని విలువైన సహకారం మరియు విశేషమైన పాత్ర మరియు సేవల కోసం కోసం ఆంధ్ర ప్రదేశ్. అతని విజయం లేదా విజయాల కోసం మేము మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అని తెలియజేశారు. ఇది మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్లో నమోదైంది. మేసెరీ ట్రైన్మార్క్ సుస్మితా డే రిజిస్ట్రార్ మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చైర్మన్ డా. సి.పి. యాదవ్ అభినందించి మ్యాజిక్ ఆఫ్ రికార్డ్ సంస్థ తరపున గౌరవ డాక్టరేట్ ను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు గ్రామానికి చెందిన డాక్టర్ చిట్టి కొండ ఉచిత వైద్యం చేస్తూ సేవలందిస్తూ అవార్డు




పొందడం చాలా గొప్పతనం అని అభినందించారు. అభినందించిన వారిలో ప్రత్తిపాడు గ్రామ సర్పంచ్ గుడాల విజయలక్ష్మి వెంకటరత్నం, నియోజవర్గ ఫోటోగ్రాఫర్స్ సంఘ నాయకుడు సలాది కృష్ణ, ప్రముఖ న్యాయవాదులు చలంకూరి రామకృష్ణ, కొల్ల వీర్రాజు, ఏపీ రూరల్ జర్నలిస్ట్ సంఘ అధ్యక్షులు బీశెట్టి నందు, రిటైర్డ్ లైబ్రేరియన్ చిలకమర్తి సాయిప్రసాద్, గ్రామ ప్రజలు ప్రముఖులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు.

## వ్యక్తిపై దాడి చేసిన వారిపై కేసు నమోదు

**గండేపల్లి మార్చి 17 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామ శివారు శ్రీ సాయి బాలాజీ హెూటల్ వద్ద 16వ తేదీ గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఒక వ్యక్తిపై దాడి చేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వై గణేష్ కుమార్ తెలిపారు. వివరాలు మేరకు తాళ్లూరు గ్రామస్తుడైన మెంది రామచంద్రరావు అనే వ్యక్తి కాకినాడకు చెందిన ఎర్రమనీడి వరప్రసాద్, ఉప్పలపాడు





గ్రామానికి చెందిన బాదం చిన వీర్రాజు, అడబాల చక్ర దొరబాబు అనే ముగ్గురు వ్యక్తులు టి త్రాగడానికి డబ్బులు అడిగాడని అతనిని ముగ్గురు కలిసి మమ్మల్ని డబ్బులు అడుగుతావా? ఏదైనా పని చేసుకుని బతకచ్చు కదా అని చెప్పి విచక్షణారహితంగా అతనిని కొట్టి గాయపరిచినట్లు పోలీసులు తెలిపారు.ప్రస్తుతం రామచంద్రరావు రాజమండ్రి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నట్లు అతను ఇచ్చిన స్టేట్మెంట్ పై గండేపల్లి ఎస్సై వై గణేష్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి,ముగ్గురు వ్యక్తులపై అటెమ్టు మర్డర్ కేసు నమోదు చేసినట్లు, అదేవిధంగా సదరు ముగ్గురు వ్యక్తులు ను అదుపులోకి తీసుకోవడం,వారిని అరెస్టు చేసి త్వరలోనే కోర్టుకి హాజరుపరచడం జరుగుతుందని వారి ముగ్గురి గత నేరచరిత్ర ను బట్టి వారిపై రౌడీ సీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందని వారి ముగ్గురిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూరి అప్పారావు తెలిపారు.

## విద్యార్థులకు విద్య అందించడంలో అసౌకర్యాలు కలిగితే తగు చర్యలు తప్పవు



**గండేపల్లి మార్చి 17 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన గండేపల్లి మండల విద్యాశాఖ కార్యాలయంలోను, గండేపల్లి, మల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సీఎంఓ చామంతి నాగేశ్వరరావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి పిల్లల క్లాస్ రూములు, మధ్యాహ్నం భోజనం పథకం, తదితరి విషయాలు పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థులు విషయాల్లో ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. అదేవిధంగా మల్లేపల్లి భవిత కేంద్రాన్ని పరిశీలించి, రికార్డులు సక్రంగా ఉన్నాయో, లేదోఅనిపరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా ప్రైవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య అందించాలని ఉద్దేశంతో ఉన్నదని అందువల్ల ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఉపాధ్యాయురాలు మరియు విద్యాశాఖ అధికారులు వారు వారి విధులు సక్రమంగా నిర్వహించి విద్యార్థులు ఉన్నత చదువుకి ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ సిఆర్పిలు తాతబాబు, ఎస్ లోవ ప్రకాష్ రావు, ప్రధానోపాధ్యాయులు జి సుధా మాధురి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయురాలు, తదితరులు ఉన్నారు.

## నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి బాధితురాలుకు న్యాయం చేయాలి

**అంబాజీపేట,మార్చి 17, ప్రభాతవార్త :** మండలంలోని కె.పెదపూడి ఆరోగ్య సబ్ సెంటర్లో పనిచేస్తున్న ఎంఎల్ హెచ్ పీ విధులకు ఆటంకం కలిగిస్తూ వేదింపులకు గురిచేసిన సంఘటనపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.రాజేష్ డిమాండ్ చేశారు. ఎంఎల్ హెచ్ పీ పి.శ్రావనిని మానవ హక్కుల వేదిక సభ్యులు శుక్రవారం కలిసి, వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎల్ హెచ్ పీని వేదింపులకు గురిచేసి, విధులకు ఆటంకం కలిగించిన కె.పెదపూడి గ్రామ మాజీ సర్పంచ్, ప్రస్తుత వార్డు సభ్యుడు బీర రాజారావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ ఎన్.మధుబాబులపై చర్యలు తీసుకోవాలన్నారు. వీరు పనిచేసే రంగాలతో ఎటువంటి సంబంధం లేని వారిని మాత్రమే విచారణ కమిటీ సభ్యులుగా నియమించి నిష్పక్షపాతంగా విచారణ జరిపి,బాధితురాలికి న్యాయం చేయాలన్నారు. రాజేష్ తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు కె.పుష్పవల్లి, పి.పవన్ తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న భూహక్కుతో భూ యజమానులకు ఎంతో మేలు

### తాసిల్దార్ మంగతాయారు..

**అంబాజీపేట, మార్చి 17, ప్రభాతవార్త :** దశాబ్దాల కాలంగా ఉన్న భూ వివాదాలను పరిష్కరించి శాశ్వతంగా భూ హక్కు పత్రాలను రైతులకు అందించేందుకే వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని



తహసీల్దార్ టి. మంగతాయారు అన్నారు. పసుపల్లిలో జగనన్న భూరక్ష పథకంలో భాగంగా భూ సరిహద్దుల్లో సర్వే రాళ్లను నాటే విధానాన్ని తహసీల్దార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మంగతాయారు మాట్లాడుతూ ఇప్పటికే ముక్కామల గ్రామంలో సర్వే రాళ్లు సిద్ధం చేశామన్నారు.వీటిని రెవెన్యూ సిబ్బంది నిబంధనల ప్రకారం సూచించిన చోట ఏర్పాటు చేస్తారన్నారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం ద్వారా భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. భూములను రీ సర్వే చేసి పారదర్శకంగా రికార్డులను రూపొందించారన్నారు. సరిహద్దుల్లో రాళ్లను పాతే సమయంలో రైతులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఎండీ.ఇబ్రహీం, వీఆర్వోలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొత్తపాలెంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

**కాట్రేనికోన మార్చి 17 ప్రభాత వార్త:** కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో శుక్రవారం అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు ముందుగా పండితులచే హెూమం నిర్వహించారు అనంతరం ప్రత్యేక పూజలు చేశారు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు గంధం



ఈశ్వరరావు సుంకర పవిత్ర కుమార్ సుంకర బుజ్జి పసల లక్ష్మణ్ దూళ్ళ సురేష్ తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## వైస్సార్సీపీ ప్రభుత్వ పాలన పై ప్రజలకు విరక్తి కలిగింది : గొల్లపల్లి

**న ఖి నే టి వ ల్లి , వ మా ర్చి 17,ప్రభాత వార్త :** వైస్సార్సీపీ ప్రభుత్వ పాలన పై రాష్ట్ర ప్రజలకు విరక్తి కలిగిందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నా రు. టేకిశెట్టిపాలెం లో గిడుగు



కొండబాబు అధ్యక్షతన జరిగిన ఇదేమిఖర్మ కార్య క్రమంలో గొల్లపల్లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైస్సార్సీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు రాష్ట్ర ప్రజలు విసిగి వేసరిపోయి యం ఎల్ సి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించడమే దీనికి నిదర్శనం అన్నారు. వైస్సార్సీపీ ప్రభుత్వాన్ని శాశ్వితంగా ఇంటికి సాగనంపటానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల వారు ఆర్థికసంక్షోభం లో కూరుకుపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పర్తి నాని, వనమాలి మూలా స్వామి, కవురు శ్రీనివాస్, పిండి సత్యనారాయణ, అదిమూలం వెంకటేశ్వరావు, గిడుగు రాంబాబు, ఆరవ రాజా, కందులపాటి రాము, రావూరి రాము, కందులపాటి భద్రం, కొల్లాటి ఏడుకొండలు, దనిశెట్టి సుబ్బారావు, కరేళ్ల సత్యనారాయణ, మాలే మురళి, గిడుగు సూర్యం, బత్తుల రవీంద్రనాథ్, చెల్లింగి లీలా శ్రీనివాస్, కడలి వెంకటరత్నం, యెనుముల శ్రీధర్, రుద్రరాజు బంగార్రాజు, రేవు నర్సింహ మూర్తి, చింతా మనోహర్, దొంగ శ్రీనివాస్, ఇంటిపల్లి రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత జాతర మహెూత్సవాలు

**గోకవరం,మర్చి 17 ప్రభాత వార్త :** గోకవరం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఉన్న శ్రీ శ్రీ మాతృశ్రీ గుబ్బలమ్మ అమ్మవారి జాతర మహెూత్సవాలు సందర్భంగా అన్ని ఏర్పాట్లు ఆలయ కమిటీ సేవకులు చేస్తున్నారు. ఈనెల 21వ తేదీ మంగళవారం నుండి ప్రారంభమై 26వ తేదీ ఆదివారం వరకు ఆరు రోజులపాటు అత్యంత



వైభవంగా ఈ ఉత్సవాలు జరుగుతాయని ఆలయ చైర్మన్ నరాల శెట్టి నరసయ్య అన్నారు. ప్రతిరోజు పలు సంస్కృతిక కార్యక్రమాలు, గరగల నృత్యాలు భక్తులను ఆకట్టుకునే విధంగా ఉంటాయని తెలిపారు. నేటి నుంచే అమ్మవారి జాతరకు సంబంధించి ఆలయ ప్రాంగణమంతా రంగురంగుల విద్యుత్ కాంతులతో అలంకరించి. పలు కార్యక్రమాలకు రంగస్థలం ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



# 'చివరి ప్రస్థానం' కోసం సేవలో పరాకాష్ట

**విద్యార్థులతో అక్షరాలు దిద్దించిన ఆ చేతులతోనే.. సమాజాన్నీ సరిదిద్దాలనుకున్నారా టీచరమ్మ! కోట్ల రూపాయలు విలువ చేసే తన ఇంటిని సేవకోసం అవలీలగా దానం చేశారు. పేదలకైనా, అనాథలకైనా చివరి ప్రస్థానం గౌరవప్రదంగా సాగాలన్న సదుద్దేశంతో ధర్మస్థల్‌ని నిర్మించి సేవలో స్ఫూర్తిప్రదాతగా నిలుస్తున్నారు గుర్రా సరోజనమ్మ. తన సేవాలనుభవాన్ని తెలుసుకుందాం...**

మాది నిజామాబాద్ జిల్లా బోధన్. నేను ఉపాధ్యాయ వృత్తిలో ఉంటే. మావారు వెంకట్రావు నిజాం షుగర్స్ లో ఉద్యోగి. ఆర్థికంగా ఏ ఇబ్బందీ లేకున్నా మాకు పిల్లలు లేని లోటు ఉండేది. దత్తత ప్రయత్నాలు చేసినా అవేమీ సాధ్యపడలేదు. పాతికేళ్ల క్రితమే రిటైర్ అయ్యాను. ఆ వచ్చిన డబ్బుతో ఓ ఇల్లు కొన్నా. పింఛన్ వచ్చేది. విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఆయన మరణించారు. అంతవరకూ తోబుట్టువుల పిల్లలే నా పిల్లలు అనుకున్నా. వాళ్లొచ్చినప్పుడు తెగ సంబరపడేదాన్ని. వాళ్లూ ప్రేమగా ఉండేవారు.కానీ ఆ ప్రేమలన్నీ..నా ఆస్తి చుట్టూ తిరగడం నచ్చలేదు. ఇవన్నీ చూసి విసిగిపోయి.. ఇంటిని ఏదైనా సంస్థకు విరాళంగా ఇవ్వాలనుకున్నా. ఇలా ఆలోచిస్తుండగా మా ఉపాధ్యాయులు పడుతున్న బాధలే నన్ను కదిలించాయి. విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకి సొంత భవనం లేదని తెలుసుకున్నా. ఆ సంఘానికి ఇంటిని రాసిస్తే ముమ్ముందు ఎందరికో సేవలు అందుతాయని గట్టిగా నమ్మా. నా తర్వాత ఇల్లు సంఘానికి చెందేలా ఏడాదిన్నర కిందటే రిజిస్ట్రేషన్ చేయించా. ఆ ఇంటి విలువ ప్రస్తుతం రెండు కోట్ల రూపాయలు. ఇది తెలిశాక బంధువులు ఇటువైపు రావడమే మానేశారు.

**ఆ అవమానం తప్పించాలని...** ఓసారి దగ్గరి బంధువొకరు చనిపోతే అంత్యక్రియలకు వెళ్లా. ఇంటికి కాస్త దూరంగా శవాన్ని ఉంచారు. ఏంటని ఆరా తీయగా.. ఆ ఇంటి యజమాని అనుమతించలేదని తెలిసింది. ఇంకోసారి పరిచయస్తులొకరు చనిపోతే..వారుండే ఇంటికి దూరంలో అంత్యక్రియలకు కావాల్సిన పనులు చేస్తున్నారు. అద్దె ఇళ్లలో ఉన్నవారికి ఈ బాధలు తప్పడం లేదని అర్థమైంది. ఈ పరిస్థితి అయినవాళ్లని బాధపెడుతుంది కదా! ఈ రెండు ఘటనలూ నన్ను ఆలోచింపచేశాయి. ఇందుకు పరిష్కారంగా వెలిసిందే. 'ధర్మస్థల్' ఇందులో చనిపోయినవారి మృతదేహాన్ని అంత్యక్రియలు జరిగేవరకు భద్రపర్చుకోవచ్చు. ఫ్రీజర్ సహా అన్ని సదుపాయాలనూ ఇక్కడ ఉచితంగా అందిస్తాం. ఈ నిర్మాణం ఇప్పుడు తుదిదశకు చేరుకుంది. ఇందుకోసం రూ.20 లక్షలు వెచ్చించా. చనిపోయాక మాట అటుంచితే.. బతికున్న వాళ్ల ఆరోగ్యానికి భరోసా ఎవరు? అందుకే జిల్లా కేంద్రంలో మల్లు స్వరాజ్యం ట్రస్టు సభ్యులు ప్రారంభించిన జెనరిక్ మందుల దుకాణానికి నా వంతుగా రూ.2 లక్షలు విరాళమందించా. ఎటువంటి లాభాపేక్ష లేకుండా. అసలు ధరకే మందుల్ని అందివ్వడం ఈ ట్రస్టు ఉద్దేశం. దీనివల్ల మధ్యతరగతి, పేదవారికి ఎంతో ప్రయోజనం. రెంజల్‌లోని కందకుర్తి గోదావరి ఒడ్డున గోశాల నిర్మాణానికీ విరాళం ఇచ్చా.

**యువతకోసం నా వంతుగా..** ఒక టీచర్‌గా యువతని మంచి బాట పట్టించాల్సిన బాధ్యత నాపై ఉంది. అందుకే పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువత కోసం ప్రభుత్వ గ్రంథాలయంలో రూ.20వేల విలువైన పుస్తకాలను అందించా. ఏడాదికోసారి చింతకుంట వృద్ధాశ్రమానికి వెళ్తుంటూ అక్కడున్న వృద్ధులకు నిత్యావసరాల్ని, దుస్తుల్ని అందిస్తుంటా. వీలుదొరికినప్పుడల్లా అవయవదానంపై ప్రచారం చేస్తున్నా. నా మరణానంతరం దేహాన్ని ప్రయోగాలకు వినియోగించాలని ఆమెదపత్రం రాసిచ్చా. మొదట్లో నాకెవరూ లేరునుకునేదాన్ని ఇప్పుడు ఎంతోమంది ఆప్తులు దొరకడం.. వారిచేత 'పెద్దమ్మ' అని అప్యాయంగా పిలిపించుకోవడం నా అదృష్టం.



# కురులు.. పట్టుకుచ్చులా..



**వాతావరణం మారుతున్న ప్రతిసారీ జుట్టు పొడారి, చుండ్రు సమస్య తలెత్తుతుంది. కొన్ని రకాల నూనెలతో ఈ సమస్యల నుంచి శిరోజాలను సంరక్షించుకోవచ్చు అంటున్నారు నిపుణులు. ఒత్తైన జుట్టు సొంతం చేసుకోవచ్చని చెబుతున్నారు.**

విటమిన్ ఈ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే ఆలివ్‌నూనె శిరోజాలను మృదువుగా ఉంచుతుంది. వారానికొకసారి తలస్నానానికి ముందు ఈ నూనెను శిరోజాల మొదళ్ల నుంచి మృదువుగా రాసి మర్దనా చేసి అరగంట ఆరనివ్వాలి. ఆ తర్వాత రసాయనరహిత షాంపూతో తలస్నానం చేయాలి.

**బాదంనూనె...** ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఈ విటమిన్, ప్రొటీన్లు మెండుగా ఉండే బాదంనూనె శిరోజాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. బలంగా ఉంచి, కొత్త జుట్టు పెరగడానికి దోహదపడుతుంది. శిరోజాల చివర్లు చిట్లిపోయే సమస్య నుంచి కూడా దూరంగా ఉండొచ్చు. వారంలో రెండుసార్లు తలకు ఈ నూనె మర్దన తప్పనిసరి చేసుకొంటే పొడారనివ్వకుండా పరిరక్షించుకోవచ్చు. అలాగే రాలే సమస్య దూరమై, మెత్తని ఒత్తైన కురులను సొంతం చేసుకోవచ్చు.

**అవకాడో నూనె...** కొవ్వు, ఫ్యాటీ యాసిడ్లూ ఉండే ఈ నూనె జుట్టుకు మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. దీన్ని కొబ్బరినూనెకు సమపాళ్లలో కలిపి వారానికి రెండుమూడుసార్లు తలకు రాసి మృదువుగా మర్దన చేయాలి. నాలుగైదు గంటలు ఆరనిచ్చి తలస్నానం చేస్తే చాలు. జుట్టు పొడారడం తగ్గుతుంద.

**జొజోబా నూనె...** ఎబిసి విటమిన్లు, జింక్, కాపర్ వంటి ఖనిజలవణాలు నిండుగా ఉండే ఈ నూనె జుట్టును పట్టుకుచ్చులా మార్చేస్తుంది. వాతావరణ మార్పులకు మాడు పొడారడం, చుండ్రు సమస్యతో శిరోజాలు రాలడం వంటి వాటికి ఇది ఔషదంలా పనిచేస్తుంది. ❑





# కొత్త స్టైల్ జీన్స్

మాల్‌లోకి కొత్తవి ఏవోస్తే అవి వాడడమేనా? స్టైల్ అంటే? కానే కాదు. జీన్స్ ప్యాంటు విషయంలో అయితే అస్సలు కాదు. ఎందుకంటే.. వాడుతున్న జీన్స్‌కి ఎప్పుడు బోర్ అనిపిస్తే అప్పుడు.. కొత్త రూపాన్ని ఇచ్చేయొచ్చు. అందుకు కాసింత కళాపోషణ ఉంటే చాలు. కావాలంటే వీటిని చూడండి. ఎలా మార్చేశారో. అదిరిపోయింది కద! ఎలాగూ.. ఎక్కువ సమయం ఇంట్లోనే ఉంటున్నారుగా.. బోర్ అనిపిస్తే.. ప్రయత్నించండి. ట్రెండ్‌ని ఫాలో అవ్వడం కాదు.. మీరే సృష్టించాలి.





## చెలి చిట్కా



సలాడ్‌కోసం అరటిపండ్లు కోస్తున్నారా.. కత్తికి కొద్దిగా నిమ్మరసం రాయండి. అరటి ముక్కలు రంగు మారకుండా ఉంటాయి.

## ఆరోగ్య భాగ్యం



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

# ఎడిహెచ్‌డి లేదా ఎడిడి - 2



**లక్షణాలు** : చాలా విషయాలు మర్చిపోతారు. పగటికలలు కంటుంటారు. అర్థం చేసుకోరు. సరిగా బిహేవ్ చేయరు. అజాగ్రత్త అనవసరమైన రిస్క్ తీసుకుంటారు. వారిని అదుపు చేయడం కష్టం ఇతరులతో కలిసిపోవడానికి ఇబ్బంది పడతారు. రోజువారీ పనులు కూడా నిర్లక్ష్యం చేయడం, ప్రతి చిన్న వస్తువు మర్చిపోవడం ఎక్కువ మాట్లాడడం, ఎగురుతూ, దూకుతూ ఉండడం, తరుచుగా ప్రమాదాలకు గురవడం, ఎన్నిసార్లు చెప్పినా, చేసిన తప్పే మళ్లీ చేయడం చిరాకు, అసహనం, బద్ధకం, ఎదుటివారు మాట్లాడేటప్పుడు వినకపోవడం, పరధ్యానం, క్లిష్టత, పని చేయడంలో ప్రయాస పడడం నిరంతరంగా మాట్లాడుతూ ఉండడం, ఇతరుల వస్తువుల్ని దోచుకోవడం, అసందర్భ ప్రేలాపన, ఎదుటివారు చెప్పేది వినకపోవడం, ఉద్రేకం, అతి చురుకుదనం, మనస్సు లగ్నం చేయలేకపోవడం వంటి మానసిక వ్యాధి లక్షణాల వల్ల వ్యక్తి సామర్థ్యాన్ని పరిమితం చేస్తుంది.

**రిస్క్ ఫ్యాక్టర్స్** : చాలా వరకు తెలియదు. రక్త సంబంధీకులు మెటర్నల్ డ్రగ్స్, ఇన్ఫెక్షన్స్, ఆక్సిడెంట్స్, కాన్పు సమయంలో గాయాలు, ఎన్విరాన్‌మెంటల్ టాక్సిన్స్ ముఖ్యమైనవి.

**కాంప్లికేషన్స్** : కడమిక్ ఫయిట్యూర్, ఆత్మ మాన్యతా భావం, ఇన్‌ఫిరియారిటీ కాంప్లెక్స్ చదువులో పనుల్లో సామర్థ్యం లేకపోవడం, మత్తు పదార్థాలకి లోనుకావడం, స్కీజోఫ్రెనియా, బావోద్వేగ రుగ్మతలు పర్వేసివ్ డెవలప్‌మెట్ డిజార్డర్స్, డిసోసియేటేడ్ డిజార్డర్స్ వంటి మానసిక సమస్యలు ఏర్పడతాయి.

**జాగ్రత్తలు చికిత్స** : వ్యాధి నిర్ధారణకు ఆరు నెలలపాటు పరీక్షించి సైకాలాజికల్ పరీక్షల ద్వారా కనుగొనవచ్చు. అంతే కాని నిర్దిష్టమైన పరీక్ష లేదు. సైరోసోషల్ థెరపీ, సైకోథెరపీ, బిహేవిరియల్ థెరపీ స్కూల్, ఇంట్లో ఎలా ఉండాలో ఎడ్యుకేషన్ కౌన్సిలింగ్, యోగా, వాకింగ్ అవసరమైతే మదులు, ఆంటి డిప్రెసెంట్స్ వాడాలి. వీరిపై శ్రద్ధ వహించడంలో ఇబ్బందులుంటాయి. స్వీయ నియంత్రణ లేకపోవడం వల్ల ఇబ్బందులు ఏర్పడతాయి. స్నేహితులతో గొడవ పడటం వల్ల చిన్నచూపు ఏర్పడుతుంది. పిల్లల ప్రవర్తన లోపాల పట్ల కనీస అవగాహన లేదు కాబట్టి తల్లిదండ్రులకు కూడా కౌన్సిలింగ్ ఇవ్వాలి. పిల్లలు తిరిగే చోట ప్రమాదకరమైన, పదునైన, విలువైన వస్తువులు లేకుండా చేయాలి. పిల్లల్ని నిర్బధించకూడదు. స్వేచ్ఛగా ఉండనీవాలి. చదువుకునే చోట చదివే పుస్తకం తప్ప మరేమి ఉంచరాదు. ఏకాగ్రత పెంచేందుకు అవసరమైన టెక్నిక్స్, పనులు చేయించాలి. పని పూర్తి కాగానే వారిని ప్రోత్సహించాలి. పిల్లవాడిలో ఆ పనిమట్ల ఆసక్తి తగ్గిపోయేలోగా ఆ పనిని ఆపుచేయమని చెప్పాలి. పిల్లల్ని ప్రతిసారి ప్రోత్సహిస్తూ, వారు మంచిగా ప్రవర్తించినప్పుడెల్లా అభినందిస్తూ ఉండాలి. పిల్లలు అలిపిపోయేవరకూ ఆడనీఆలి. ఒంటరిగా బజారుకి వెళ్ళడించేయించరాదు. వారు తేలికగా చేయగలిగే పనులు చెప్పిప్రోత్సహిస్తూ ఉండాలి. పిల్లలు తల్లిదండ్రుల్ని అనుకరిస్తారు. కనుక వారి ముందు తల్లిదండ్రుల ప్రవర్తన సరిగా ఉండాలి. ఆత్మ విశ్వాసంపెంపొదించేలా పనులు చెప్పు ఎంకరేజ్ చేయాలి. మంచి పనులు చేసినప్పుడు సిఫ్ట్ ఇస్తూ ప్రోత్సహించాలి. హోమియో, ఆయుర్వేదంలో కూడా వ్యాధి లక్షణాల్ని బట్టి, తత్వానుసారం, హోమియో, ఆయుర్వేద మందులు వైద్య పర్యవేక్షణలో వాడాల్సి ఉంటుంది. పిల్లల్లో కన్పించే అటెన్షన్ డిఫిషెంట్ హైపర్ ఆక్టివిటీ డిస్ ఆర్డర్‌ని నయం కావడానికి టైమ్ పడుతుంది.❑

# అమ్మాయిలు సున్నితం..




అమ్మాయిలు సున్నితం బాబోయ్.. కదిలిస్తే ఏడ్చేస్తారు. సౌమ్యంగా చెప్పినా, వెటకారంగా అన్నా.. త్వరగా స్పందించే గుణం ఎక్కువగా ఆడవాళ్లలోనే ఉంటుందన్నది వాస్తవం. అధ్యయనాలూ ఈ విషయాన్ని రుజువు చేస్తున్నాయి. ఎవరైనా ఏమైనా అనుకుంటారు. బలహీనతగా లెక్కేస్తారని బాధని నొక్కిపెట్టేవారే అధికం. అదే వద్దంటున్నారు నిపుణులు !

▸ భరించలేని బాధే కాదు.. హార్మోనుల్లో మార్పులు, పెరిగిపోతున్న ఒత్తిడి, నిర్లక్ష్యం అవుతున్నానన్న భావన ఏది కలిగినా మనసు చివుక్కుమంటుంది. అది తట్టుకోలేక పోయినప్పుడే కళ్లు చెమ్మగిల్లుతాయి. కానీ దాన్ని అణచిపెడితే మానసిక ఒత్తిడే ! బాధ కలిగిందా ఏడ్చేయండి.


▸ మన మీద మనకు ప్రేమ ఉండాలంటారు కదా! ఆలి కూడా అవసరమేనట ! కన్నీరు కార్చడం మన మీద మనం చూపే జాలే. పైగా మనసులోని బాధను బయటకు పంపే మార్గం కూడా. అదనంగా పేరుకున్న ఒత్తిడీ దూరమవుతుంది. ▸ తనివితీరా ఏడ్చాక మనసంతా తేలిక పడినట్టు అనిపించడం గమనించారా? ఆ సమయంలో మెదడు ఆక్సిటోసిన్, ఎండార్ఫిన్లు వంటి మనసు తేలికపడే హార్మోన్లను విడుదల చేయడమే కారణం. బాధ గూడు కట్టుకొని పోయినప్పుడు ఆలోచనా తీరుపైనా ప్రభావం పడుతుంది. ఒకసారి మనసు తేలికపడితే సానుకూల ఆలోచనలకూ ఆస్కారం ఉంటుంది.

▸ ఏడుపు కూడా ఒకరకమైన భావోద్వేగమే! ఇంకా ఎదగాలి, మానసికంగా బలహీనురాలు.. ఇలా ఎన్ని అన్నా పట్టించుకోవద్దు. దుఃఖం కట్టలు తెంచుకుందా తనివితీరా ఏడ్చేయండి. నెగెటివిటీ అంతా బయటకు వెళ్లి పోతుంది. అయితే ఇది అన్నిం టినీ మనసులో దాచి పెట్టుకునే వారి కోసమే! ఊ అంటే కుళాయి తిప్పే వాళ్లకు మాత్రం ఈ సూత్రం వర్తించదు. ❑

# బ్రహ్మాకు గుడి లేదు..



త్రిమూర్తుల్లో ఒకడైన బ్రహ్మాకు గుడి లేదు.. పూజలేదు...కారణం బ్రహ్మదేవుడికి ఒకటి రెండు ఆలయాలు ఉన్నప్పటికీ పూజలు మాత్రం ఎక్కడా లేవు. బ్రహ్మ వైవర్త పురాణంలో దీనికి గల కారణాన్ని వివరించారు. సృష్టిలో మొదట బ్రహ్మ మానస పుత్రులుగా సనక సనందాదులు పుట్టారు. సృష్టికార్యంలో తోడ్పడమని బ్రహ్మ అడిగితే వారు నిరాకరించి తపస్సు చేసుకోవడానికి వెళ్లిపోయారు. అనంతరం దక్షుడు మున్నగు ప్రజాపతులు పుట్టి తండ్రికి సృష్టి కార్యంలో తోడ్పడ్డారు. నారదుడు కూడా బ్రహ్మ మానస పుత్రుడిగా జన్మించాడు. తనను సంసార కూపంలో దించవద్దని, తన హరినామ స్మరణకు, తపస్సుకు తోడ్పడమని తండ్రిని కోరాడు. కొడుకుపై తండ్రికి కోపం వచ్చి నారదుడిని.. 'నువ్వు మొదటగా గంధర్వుడిగా, తరువాత జన్మలో హీనుడిగా జన్మించాలని.. ఆ తర్వాతే దేవరుషిగా పేరు తెచ్చుకొని విష్ణు భక్తుడివి కాగలవు. అప్పుడే నీ హరినామస్మరణ వాంఛ నెరవేరుతుంది' అని శపించాడు బ్రహ్మ. తండ్రి శపించడంతో కోపోద్రిక్తుడైన నారదుడు.. 'హరిభక్తుడినయ్యే అవకాశం నాకు లేకుండా చేశావు. కాబట్టి, మూడు కల్పముల కాలం నీకు లోకంలో ఎక్కడా ఆలయాలు, పూజలు ఉండవు' అని బ్రహ్మకు ప్రతిశాపం ఇచ్చాడు. తుంబురుడు కూడా నారదుడితోపాటు గంధర్వుడై గాయకుడు అయ్యాడు. కానీ నారదుడిలా ప్రసిద్ధి కాలేదు. నారదుడు దేవర్షి అయి, జ్ఞాన భక్తులలో వశిష్టుడై, ధర్మాధర్మలకు కలహాలు పెట్టి, ధర్మమే జయించేలా చేస్తూ త్రిలోక సంచారిగా పేరుగాంచాడు. ❑



ఆధ్యాత్మికం

# ఇల్లు కలుషితం కాకుండా..

శుభ్రం అంటూ పదే పదే చేతులు కడుక్కునే అలవాటు మీకుందా? దుర్వాసన దూరం చేస్తాయని పెర్‌ఫ్యూమ్‌లని తెగ వాడేసుత్న్నారా? క్రిములు నశిస్తాయని తుడిచే నీళ్లల్లో ఫ్లోర్ క్లీనర్లు వాడుతున్నారా? అయితే, మీరు కాలుష్యం బారిన పడుతున్నట్టే అంటున్నారు నిపుణులు. అదెలాగంటారా ?

▸ మనం ఎంతో శుభ్రంగా ఉందనుకున్న ఇంట్లోనూ కాలుష్యకారకాల శాతం ఎక్కువేనని హెచ్చరిస్తుంది ఓ అధ్యయనం ముఖ్యంగా మనం వాడే కాస్మెటిక్స్.. రూమ్ ఫ్రెషనర్లు, సబ్బులూ, క్రీంలూ, క్లీనర్లు, ఫర్నిచర్, ఎసి.. వంటి ఎన్నో రకాల ఉత్పత్తుల నుంచి కాలుష్య కారకాలు వెలువడుతున్నాయి. ఇవి సంతానోత్పత్తి.. అవసరం లేనిదే ఈ ఉత్పత్తుల వాడకం వద్దని చెబుతున్నారు. ఇంట్లోని కాలుష్య కారక గాలిని శుద్ధి చేసేందుకు నాసా ధృవీకరించిన మనీప్లాంట్, ఫిలడెండ్రాన్, పీస్‌లిల్లీ, అంథూరియం వంటి వాటిని పెంచుకోండి.

▸ చేతులు కడుక్కోవడానికి సహజ పద్ధతులను వినియోగించండి. కుంకుడు రసాన్ని తీసి.. ఓ డబ్బాలో పోసి వాడుకోండి. లేదంటే బేకింగ్ చిటికెడు ఎసెన్షియల్ నూనె కలిపి చేతులకు రుద్ది శుభ్రం చేసుకోండి. సులువుగా, సహజంగా మురికి వదిలిపోతుంది. ▸ వంట సోడాకి జిడ్డు, రసాయనాల్ని సులువుగా వదిలించే శక్తి ఉంటుంది. అందుకే గిన్నెలు తోమిన తరువాత చివరి నీళ్లల్లో కాస్త వంటసోడా చల్లి వాటిని కడిగితే సరి. నేల తుడిచేప్పుడు కూడా ఈ పద్ధతిని అనుసరిస్తే.. శుభ్రపడుతుంది.. సూక్ష్మక్రిములూ దరిచేరవు.



# 'దసరా' సెన్సార్ కంప్లీట్: రిలీజ్‌కు రెడీ



పాన్ఇండియా మార్కెట్‌లో ఉన్న తాజా చిత్రాల్లో నాచురల్‌స్టార్ నాని హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్‌గా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన సాలిడ్ మాస మూవీ 'దసరా'... ఇపుడు పాన్‌ఇండియా స్థాయిలో మంచి ప్రమోషన్లలోబిజీగా ఉంది యూనిట్.. రీసెంట్‌గా సినిమా సెన్సార్ పనులు పూర్తిచేసుకుంది.. మొత్తం 2 గంటల 38 నిముషాల నిడివి ఉంది..సెన్సార్ నుంచి యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. ఈచిత్రం రిలీజ్‌కు చాలా సమయం ఉన్నప్పటికీ ఇబ్బంది లేకుండా ప్లానింగ్‌తో రిలీజ్‌కు మూవీ సిద్ధమవుతోంది.. ఈ సినిమాకు సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు.ఎస్ఎల్‌వి సినిమాస్ భారీ బడ్జెట్‌తో నిర్మాణం వహించిన ఈసినిమా ఈనెల 30న భారీస్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# హస్తినలో మెగాపవర్‌స్టార్‌కు ఘనస్వాగతం

ఆర్ఆర్ఆర్‌కు ఆస్కార్ సక్సెస్ వేడుకల్లో పాల్గొన తిరిగి భారత్‌కు వచ్చిన మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్‌కు న్యూఢిల్లీలో ఘనస్వాగతం లభించింది. ఢిల్లీలో శుక్రవారం లా ్యండ్ అవ్వగా అక్కడ చరణ్‌కు భారీ అహ్వానం దక్కింది.. ఈసందర ్భంగా చెర్రీకి ఆహ్వానం పలుకుతూ పలు ఫొటోలు, వీడియోలు సోషల్‌మీడియాలో రచ్చచేస్తున్నాయి. ఇదిలా ఉండగా, తాజాగా శంకర్ దర్శకత్వంలో రామ్‌చరణ్ పాన్‌ఇండియా మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే..

# సూపర్‌స్టార్ ఫ్యాన్స్‌కు శుభ 'వార్త'



టాలీవుడ్ స్టార్ హీరో మహేష్‌బాబు హీరోగా ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబి 28 వర్కింగ్ టైటిల్ తో ఒక మూవీ చేస్తున్న సంగతి విదితమే.. హారికా, హాసిని క్రియే షన్స్ బ్యానర్‌పై ఎంతో భారీగా ప్రతిష్టాత్మకంగా రూపొందు తోంది.. ఈచిత్రానికి థమన్ సంగీతం అంది స్తున్నారు. పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రం ఆగస్టు 11న విడుదల చేయనున్నట్టు నిర్మాత నాగవంశీ తెలిపారు. ఇదిలా ఉండగా ఈ ప్రాజెక్టు అనంతరం రాజమౌళితో ఆయన తన తదుపరి చిత్రం చేయనున్నారు. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై భారీస్థాయిలో పాన్‌వరల్డ్ రేంజ్‌లో రూపొందనుంది.. ఈ మూవీపై అందరిలో గ్లోబల్‌గా అంచనాలు ఏర్పడ్డాయి . ఈచిత్రానికి సంబంధించిన కథను ప్రముఖ రచయిత విజయేంద్రప్రసాద్ అందిస్తున్నారు.. తాజాగా ఆయన మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడారు. రాజమౌళి ఈచిత్రాన్ని అందరి అంచనాలు మించేలా తెరకెక్కించేందుకు సిద్ధంగాఉన్నారన్నారు.. ఈ మూవీలో మెసేజ్‌లు వంటివి ఉండవని, ఇంటిల్లిపాదీ హ్యాపీగా కలిసి చూసేలా ఉంటుందన్నారు.. ఈ విషయం మహేష్ అభిమానులకు శుభవార్త అని అంటున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

# 'జవాన్' రిలీజ్ వాయిదా!?

బాలీవుడ్ సూపర్‌స్టార్ షారూఖ్‌ఖాన్ నటించిన తాజా చిత్రం 'పఠాన్'తో బిగ్గెస్ట్ కంబ్యాక్‌ను అందుకున్నారు. ఆయన నటించిన మరో తాజా చిత్రం 'జవాన్' ఇపుడు రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈచిత్రాన్ని కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కించారు.. షూటింగ్ శరవేగంగా పూర్తచేసుకుంటూ





ఉండగా, మేకర్స్ ఈసినిమా ఆల్‌రెడీ జూన్ రిలీజ్‌కు ఎపుడో ఫిక్స్‌చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ మూవీ రిలీజ్ డేట్‌పై తాజా బజ్ విన్పిస్తోంది... దీని ప్రకారం రిలీజ్ జూన్ నుంచి వాయిదా పడినట్టు తెలుస్తోంది... ఈ రిలీజ్ బహుశా దసరా కానుకగా ఉండొచ్చని భావిస్తున్నారు. అయితే అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు.. వివరాలు తెలియాలంటే కొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే మరి.



# చీరకట్టులో హొయలు

అందాలభామ శ్రియాశరణ్.. ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి ఇరవైఏళ్లు దాటినా ఇప్పటికీ అందాల విషయంలో టాప్ భామల స్థాయిలోనే ఉంటుంది..అంతేకాదు హీరోయిన్‌గా ఎన్నో సినిమాల్లో మంచిపాత్రలతో ప్రేక్షకులకు చేరువైందీభామ.. ఇటీవల ఆమె ఆస్కార్ విజేత ఆర్ఆర్ఆర్‌లోనూ కన్పించిన సంగతి తెలిసిందే.. తాజాగా పలు బాలీవుడ్ చిత్రాల్లో నటిస్తోంది.. పెళ్లి అయి బిడ్డకు తల్లి అయిన తర్వాత కూడ శ్రియ అందాల విందు వడ్డిస్తూనే ఉందని టాక్ ఉంది.. తాజాగా ఆమె ఫొటోషూట్ అభిమానులను, కుర్రకారు గుండెల్లో కుంపటి రాజేస్తోంది.చీరకట్టులో అందాలను చూపించటం వెంటనే మోడ్రన్ డ్రెస్‌లో క్లీవేజ్‌తోమతి పోగొట్టింది.. ఆ వెంటనే మరోచీరకట్టుతో మతిపోగొట్టింది..ఇపుడు ఈ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి..అభిమానులు అయితే మంచిమంచి క్యాప్షన్లతో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

# 'ఇండియన్-2' ముచ్చట్లు



లోకనాయకుడు కమలహాసన్ తాజాగా భారతీయుడు 2 షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.. అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రం రూపొందుతోంది.. శంకర్ షణ్ముగం దర్శకత్వం వహిస్తున్నారు. ఈసినిమాలో స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది..కాగా గురువారం సాయంత్రానికి యాక్షన్ సీక్వెన్స్ షూటింగ్ ముగిసింది.. సినిమాలో కొన్ని ముఖ్యమైన సన్నివేశాల కోసం యూనిట్ త్వరలో దక్షిణాఫ్రికా, థాయ్‌లాండ్‌కు వెళ్లనుంది.. ఈ చిత్రంలో రకుల్‌ప్రీత్‌సింగ్, ప్రియా భవానీ శంకర్, సముద్రఖని, బాబీ సింహా తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. అచిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.. రెడ్ జెయింట్ సహకారంతో లైకా ప్రొడక్షన్స్ ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.. ప్రేక్షకులు, అభిమానుల్లో ఈచిత్రంపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి విదితమే.

# రంగమార్తాండ..రిలీజ్‌కు రెడీ

ప్రముఖ విలక్షణ నటుడు ప్రకాష్‌రాజ్ నటించిన చిత్రం 'రంగమార్తాండ'. వెండితెరపై విడుదలకు సిద్ధమైంది.. క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ దర్శకత్వం వహించారు. ఈచిత్రంలో బ్రహ్మానందం, రమ్యకృష్ణ కీలకపాత్రల్లో నటించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈచిత్రాన్ని



ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనుంది.. ఈచిత్రం మార్చి 22న థియేటర్లలోకి రానుందని మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. మరో విషయం ఏంటంటే. సినిమా సెన్సార్ పూర్తిచేసుకుంది క్లీన్‌యు సర్టిఫికెట్ అందుకుంది.. ఎమోషనల్ డ్రామాగా రూపొందిన ఈచిత్రంలో శివాత్మిక రాజశేఖర్, రాహుల్ సిప్లిగంజ్, ఆదర్శ్ బాలకృష్ణ, అనసూయ భరద్వాజ్ ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు. హౌస్‌ఫుల్ మూవీస్, రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈచిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా సంగీతం అందించటం విశేషం.

# సీక్వెల్ షూట్ కంప్లీట్ చేసిన స్టార్‌భామ

సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా నయనతార హీరోయిన్‌గా పి.వాసు దర్శకత్వంలో అప్పట్లో వచ్చిన హారర్ కామెడీ యాక్షన్ మూవీ 'చంద్రముఖి'.. ఈచిత్రం విడుదల అనంతరం తెలుగు, తమిళ భాషల్లో కూడ ఎంతో పెద్ద హిట్ సాధించింది.. చాలా ఏళ్ల తర్వాత ప్రసుత్తం ఈచిత్రానికి సీక్వెల్‌గా చంద్రముఖి2 ను మరింత ఆకట్టుకునేలా హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు..




నటుడు, నృత్యదర్శకుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తున్నారు. ఈచిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కంగనా రనౌత్ హీరోయిన్‌గా నటిస్తోంది.. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎంతో భారీ వ్యయంతో నిర్మాణం జరుగుతోంది. ఈమూవీలో రాధికాశరత్‌కుమార్, మహిమా నంబియార్, వడివేలు, లక్ష్మీ మీనన్ తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈమూవీ గురువారంతో తన పార్ట్ షూటింగ్ పూర్తయిందని, నటుడు రాఘవ లారెన్స్‌తో కలిసి సెట్స్‌లో దిగిన ఒక ఫొటోను కంగనా తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పోస్ట్‌చేశారామె. ఇంత మంచి టీంతో వర్క్ చేయటం ఎంతో ఆనందంగా ఉందని, ముఖ్యంగా రాఘవలారెన్స్ మంచి మనసున్న వ్యక్తి అని కంగనా పేర్కొన్నారు. రేపటి నుంచి ఈ టీంనుంచి మిస్ అవుతున్నానని, తప్పకుండా ఈ మూవీ మంచి విజయంఅందుకోవాలని కోరుకుంటూ ఆమె పెట్టిన పోస్టు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.. ఇదిలా ఉండగా, ఈచిత్రానికి సంబంధించిన అప్‌డేట్స్ త్వరలో వెల్లడికానున్నాయి.

## ఓటిటి సమాచారం

# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా.

యువహీరో విష్ణువిశాల్ హీరోగా చెల్ల అయ్యావు రచన, దర్శకత్వంలో తెరకెక్కిన రొమాంటిక్ స్పోర్ట్స్, కామెడీ డ్రామా 'మట్టి కుస్తీ'.. గత ఏడాది థియేటర్లలో విడుదలైన ఈచిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ చిత్రం ఇపుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది.. ఈచిత్రం ఈ ఆదివారం స్టార్‌మా లో సాయంత్రం 6గంటలకు ప్రసారం కానుంది.. ఆర్‌టి టీమ్ వర్క్స్, వివి స్టూడియోస్ బ్యానర్లపై రవితేజ, విష్ణువిశాల్, శుభ్ర, ఆర్యన్ రమేష్ సంయుక్తంగా నిర్మించారు. జస్టిస్ ప్రభాకరన్ సంగీతం అందించారు. ఈచిత్రంలో ఐశ్వర్యలక్ష్మీ హీరోయిన్‌గా నటించింది.



# బుల్లితెరపైకి వచ్చేశాయి..







టాలీవుడ్‌లో ఈఏడాది లో పలు ఆసక్తికరమైన చిత్రాలు వచ్చాయి. ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఎంతగానో ఆకట్టు కునేలా టాలీవుడ్ యంగ్ దర్శకుడు తెరకెక్కించిన తాజా చిత్రాలు రెండు శుక్ర వారం నుంచి ఓటిటిలోకి అందుబాటు లోకి వచ్చాయి. ఒకటి కోలీవుడ్ గ్లోబర్‌స్టార్ ధనుష్ హీరోగా నించిన 'సార్'. టాలీవుడ్ నటుడు సుహాస్ నటించిన రైటర్ పద్మ భూషణ్.. ఈ రెండు సినిమాలు కూడ అనుకున్న దానికన్నా పెద్ద హిట్స్‌కాగా శు క్రవారం నుంచి ఈసినిమాలు ఓటిటిలో స్ట్రీమింగ్ అవుతున్నాయి.. సార్ మూవీ నెట్‌ప్లిక్స్ తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అందుబాటులోకి రాగా, రైటర్ పద్మభూషణ్ జీ5లో స్ట్రీమింగ్ అవుతోంది.. ఈ రెండు ఫీల్‌గుడ్ మూవీస్ ఓటిటి ప్రేక్షకులను అలరిస్తున్నాయి.

# బ్యూటీభామ క్లారిటీ



కన్నడలో బ్లాక్‌బస్టర్ హిట్ అయిన చిత్రం 'కేజీఎఫ్'. ఈచిత్రంలోని జంట రాకింగ్‌స్టార్ యష్, హీరోయిన్ శ్రీనిధి శెట్టికు అపరమైన క్రేజీ ఏర్పడింది.. ఈచిత్రంతో వీరికి ఎంతో పేరు వచ్చిది.. తాజాగా కొన్ని షాకింగ్ రూమర్స్ శ్రీనిధి శెట్టి, యష్ విషయంలో విన్పించాయి. ఈ సినిమా చేస్తున్న టైంలో యష్ శ్రీనిధిని ఇబ్బంది పెట్టేవాడని, ఆయనతో వర్క్‌చేయటం చాలా అసౌకర్యంగాఫీల్ అయ్యిందంటూ కొన్ని షాకింగ్ రూమర్స్ సోషల్ మీడియాలోకొందరు స్ప్రెడ్ చేయటానికి యత్నిం చారు. శ్రీనిధి శెట్టి వెంటనే స్పందించింది.. కొంతమంది సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం స్ప్రెడ్ చేయటానికి మాత్రమే వినియోగిస్తున్నారని, నేను మాత్రం నా ప్రేమను సంతోషాన్ని పంచుకోవటానికి మాత్రమే వినియోగిస్తానని .. ఇపుడు ఏదైతే తప్పుడు సమాచారం స్ప్రెడ్ అవుతుందో అందరికీ క్లారిటీ ఇస్తున్నానని అన్నారు. కేజీఎఫ్ చేస్తన్న టైంలో రాకింగ్‌స్టార్ యష్ గారితో వర్క్ చేయటం ఎంతో ఆనందంగా అన్పించిందన్నారు. అయనొక జెంటిల్‌మెన్ అన్నారు. మంచి ఫ్రెండ్ కూడ అంటూ పేర్కొన్నారు. ఈవిధంగా రూమర్స్‌పై శ్రీనిధి ఒకింత పాజిటివ్ ముగింపు నిచ్చింది.

# స్టార్ హీరో మూవీ డైరెక్టు ఓటిటి రిలీజ్




బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్‌కుమార్ నటించిన తాజా చిత్రం ఓహ్ మై గాడ్2 (ఓఎంజి2) ఒకటి.. అమిత్‌రాయ్ రచన, దర్శకత్వం వహించారు .ఈచిత్రం మళ్లీ ఇపుడు 'వార్త'ల్లో కెక్కింది.. ఈ చిత్రాన్ని డైరెక్టు ఓటిటి ఫ్లాట్‌ఫామ్‌లో విడుదల చేయాలనే యోచనలో మేకర్స్ ఉన్నట్టు సోషల్‌మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఈచిత్రం త్వరలో ఓట్ జియో సినిమాల్లో ప్రీమియర్‌గా ప్రసారం కానుంది.. అయితే ఈసినిమా విడుదలపై మేకర్స్ ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. కామెడీ డ్రామాలో రూపొందుతున్న ఈచిత్రంలో పంకజ్ త్రిపాఠి, యామీగౌతమ్, గోవింద్ నామ్‌దేవ్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. కేప్ ఆఫ్ గుడ్‌ఫిల్మ్స్ , వకావో ఫిల్మ్ ప్రొడక్షన్ ఈచిత్రాన్ని నిర్మించాయి. పూర్తి వివరాలు వెల్లడికానున్నాయి.



మీడియాతో మాట్లాడుతున్న బిజెపి నాయకురాలు డికె అరుణ తదితరులు

### టిఎస్‌పిఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై
## సిబిఐతో విచారణ జరిపించాలి
### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్ (మలక్‌పేట), మార్చి 17, ప్రభాతవార్త :** టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై సిబిఐ విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ పేర్కొన్నారు. చంచల్‌గూడ జైల్‌లో రిమాండ్‌లో ఉన్న బిజెవైఎం నాయకులను ఆమె పరామర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆటలాడుకుంటున్నదని ఆరోపించారు. సిఎం కెసిఆర్, వారి కుటుంబ సభ్యులు చేస్తున్న ననలకు ప్రపంచంలోనే ఎవరూ సాటి రారని ఎద్దేవా చేసారు. పేపర్ లీకేజీ వ్యవహారంపై బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేస్తే నిరసనను తట్టుకోలేని రాష్ట్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ నియంతృత్వ పోకడలతో జైలులో పెట్టించిందని ఆరోపించారు. ప్రశ్నా పత్రాల లీకేజీలో రాష్ట్ర ప్రభుత్వ హస్తం ఉందని, దీనికి సిఎం కెసిఆర్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. నోటిఫికేషన్లు, నిరుద్యోగులకు కంటి తుడుపు చర్యగా మారుతున్నాయే తప్ప రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి చిత్త శుద్ధి లేదని విమర్శించారు. గ్రూప్ 1లో పలు అవకతవకలు జరిగియానలి, పోలీసు ఉద్యోగాలలో కూడా ఏమి జరిగింది అనేది అనుమానం కలిగిస్తుందన్నారు. ఇటువంటి సంఘటనలతో రాష్ట్ర ప్రభుత్వాన్ని అనుమానించే పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతిని ఎండగట్టడానికి నిరుద్యోగ యువత నడుం బిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, జంగం స్వేతమధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
### ప్రగతిభవన్ ముట్టడికి ఎఐఎస్‌ఎఫ్ ప్రయత్నం
### అడ్డుకొని అరెస్టు చేసిన పోలీసులు

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** టీఎస్‌పీఎస్‌సీ పరీక్షా ప్రతాల లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అఃల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్‌ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్‌ను వెంటనే భర్తరఫ్ చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సంఘం నాయకులు ప్రగతి భవన్ ముట్టడికి ప్రయత్నించారు. ప్రగతి భవన్ ముట్టడికి ప్రయత్నించిన ఏఐఎస్‌ఎఫ్ నేతలను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు.ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచేత విచారణ జరిపించాలని.. బాధ్యులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రగతి భవన్ ముట్టడికి ప్రయత్నించిన ఏఐఎస్‌ఎఫ్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించారు.

## గురుకుల విద్యార్థి మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి
### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** సూర్యాపేట జిల్లా చివ్వెల మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిబాపూలే బిసిగురుకుల పాఠశాలలో స్నానపు గదులు లేక నీళ్ల సంపు వద్ద స్నానం చేస్తున్న ఐదవ తరగతి విద్యార్థులైన పవన్, యశ్వంత్, సుశాంత్‌లపై ప్రక్కనే ఉన్న ప్రహారిగోడ కూలడంతో పవన్ అనేవిద్యార్థి అక్కడి క్కడే మృతి చెందగా ,యశ్వంత్ ,సుశాంత్‌లు తీవ్రంగా గాయపడటంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. ఈవిషయం తెలుసుకున్న బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఇతర బిసి సంఘాల ప్రతినిధులతో కలిసి శుక్రవారం నిమ్స్‌కు చేరుకుని చికిత్సపొందుతున్న వారిని పరామర్శించారు. అనంతరం నిమ్స్ ఆసుపత్రి ఇంచార్జ్ డైరెక్టర్ బీరప్పను కలసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆతర్వాత ఆసుపత్రి వద్ద విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ పేద విద్యార్థుల ప్రాణాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి లెక్కలేదని చాలీచాలని ఇరుకు గదుల, పాతభవనాలు, శిథిలా వ్యవస్థలో ఉండే భవనాలను ప్రభుత్వం అద్దెకు తీసుకుని బిసిగురుకులాలను నడిపిస్తుందన్నారు. దీంతో ఈగురుకులాలలో కనీస మౌళిక వసతులైన స్నానపు గదులు, మరుగుదొడ్లు, డైనింగ్ రూమ్స్, సరిపడాలేక రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు.

## రాష్ట్రంలో భారీగా రోడ్ల విస్తరణ
### 24,245 కి.మీ.రోడ్ల రహదార్ల విస్తరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 17:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో రోడ్ల విస్తరణ భారీగా చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత 24,245 కిలోమీటర్ల నిడివిగల రహదార్లకు విస్తరించారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జూన్ 2014లో అధికారం చేపట్టిన వెంటనే జరిపిన ఒక సమీక్ష సమావేశంలో ఈ విభాగాన్ని పటిష్టపరిచేందుకు ఒక బ్లూప్రింట్‌ను సిద్ధం చేసి రోడ్ల అభివృద్ధికి ప్రణాళికను రూపొందించారు. మండల్ హెడ్ క్వార్టర్స్ నుంచి జిల్లా హెడ్ క్వార్టర్స్‌కు డబుల్ లేన్ కనెక్టివిటీని విస్తరించారు. కొన్ని ప్రధాన జిల్లా రహదారులు,రాష్ట్ర రహదారుల రెండు లేన్లకు విస్తరించడం ద్వారా సామర్థ్యం పెరిగింది. వంతెనల నిర్మాణం,రింగ్ రోడ్లు,ప్రధాన పట్టణాలపై బైపాస్ లైన్లు విస్తరించారు. 2014 జూన్ మాసం నాటికి తెలంగాణ రాష్ట్రం రోడ్ నెట్‌వర్క్ స్థితి జాతీయ సగటు కంటే తక్కువగా ఉంది. మొత్తం రహదారి 24,245 కిలోమీటర్ల పొడవులో 28శాతం మాత్రమే అనగా 6761 కిలోమీటర్ల నిడివి ఉండేది. రోడ్ల నాణ్యత ప్రమాణాలకనుగుణంగా లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంచి రహదారులు ఆర్థిక పురోగతికి కీలకం అనే వాస్తవాన్ని పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారులతో పాటు రాష్ట్ర రహదారులలో మెరుగైన రహదారి కనెక్టివిటీపై దృష్టి సారించింది. 2014లో 2.25 కిలోమీటర్లు/100 చదరపు కి.మీ. ఉన్న జాతీయ రహదారి సాంద్రత ఇప్పుడు 2023లో 4.45కి.మీ./100 చదరపు కి.మీ.కి పెరిగింది. గత ఎనిమిదన్నర సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో రోడ్ నెట్‌వర్క్ స్థితి 02-06-2014 నాటికి 6093 కిలోమీటర్లుగా ఉన్న డబుల్ లేన్ ఇప్పుడు 12,060 కిలోమీటర్లకు పెరిగింది. అదేవిధంగా నాలుగు లేన్ అంతకంటే ఎక్కువ 2014లో 669 కిలోమీటర్లు మాత్రమే ఉండగా ఇప్పుడు 1154 కిలోమీటర్లకు పెరిగింది. రోడ్లు,రహదారుల విభాగంలో బ్రిడ్జ్ కమ్ చెక్ డ్యామ్' నిర్మాణ పనులలో భాగంగా కొత్త ప్రణాళికతో సాధ్యమైన చోట,అవసరమైన చోట నీటిని నిల్వ చేయడం కోసం,భూగర్భ జలాలు పెంచడం కోసం చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టారు. చెక్‌డ్యామ్ నిర్మాణంతో పోల్చినప్పుడు బ్రిడ్జ కమ్ చెక్ డ్యామ్ నిర్మాణ వ్యయం 45.50శాతంకి తగ్గించబడింది. 184 బ్రిడ్జ కమ్ చెక్ డ్యామ్ నిర్మాణాలలో 141 పూర్తయ్యాయి.
రాష్ట్రంలో రహదారి నెట్‌వర్క్‌ను పెంచడంలో ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించాయి. గత ఎనిమిదిన్నర సంవత్సరాలలో 8179 కిలోమీటర్ల నిడివిగల రెండు లేన్ రోడ్లు నిర్మించారు. 321 కిలోమీటర్ల 4 లేన్ రోడ్లు, 483 వంతెనలు పూర్తి చేశారు. ఈ విభాగాన్ని పటిష్టం చేసేందుకు ఇటీవలనే పునర్వ్యవస్థీకరించి 410 కొత్తగా ఇంజనీర్లు పోస్టులు మంజూరు చేశారు. దీనితో రోడ్లు భవనాల విభాగంలో ఇంజనీర్లు,సిబ్బంది సంఖ్య 3371కు పెరిగింది.

# గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో హోరా హోరీ
### - వైఎస్సార్సీ, టిడిపి మధ్య నువ్వా.. నేనా - 8 రౌండ్లకు
### ఆధిక్యతలో వైఎస్సార్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి

**అనంతపురం, మార్చి 17 ప్రభాతవార్త బ్యూరో** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు ఫలితాలు ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి. వైసీపీ అభ్యర్తి వెన్నపూస రవీంద్రారెడ్డి, టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి మధ్య నువ్వా.. నేనా అన్న రీతిలో ఓట్లు వస్తున్నాయి. మొదటి నుంచి ప్రతి రౌండ్‌లోనూ వైసీపీ అభ్యర్థి ఆధిక్యత కనబరుస్తూ వస్తున్నారు. అదే సమయంలో టిడిపి అభ్యర్థి కూడా నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడినట్లు వెనకనే వస్తున్నారు. ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యే సమయానికి వీరిద్దరిలో ఎవరైనా గెలిచే అవకాశం ఉంది. రెండో ప్రాధాన్యత ఓట్లు వస్తే టిడిపి అభ్యర్థి పరిస్థితి మెరుగయ్యే అవకాశం ఉందని టిడిపి వర్గాలు చెబుతున్నారు. శుక్రవారం రాత్రి 8:00 సమయానికి వచ్చిన తొలివిడత ఓట్ల లెక్కింపులో భాగంగా 8వ రౌండ్ పూర్తి అయ్యే సమయానికి వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డికి 74,678 ఓట్లు రాగా, టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి 73,229 ఓట్లు వచ్చాయి. పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుకు 15,254 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి నగరూరు రాఘవేంద్రకు 5,933 ఓట్లు వచ్చాయి. ఇండిపెండెంట్ అభ్యర్థి కమ్మూరు నాగరాజుకు 1282 ఓట్లు వచ్చాయి. బి.పవన్‌కుమార్‌కు 597 ఓట్లు, కురుబ మల్లికార్జునకు 196, బోరంపల్లి ఆంజినేయులు 135 ఓట్లు, ఆవుల అయ్యా స్వామికి 144 ఓట్లు, మునీర్‌కు 201, అమృత్‌కుమార్‌కు 347, హరివెంకటరమణకు 599, గోపాల మద్దిలేటికి 202, జయకాంత్‌కు 226, టిపి.రామన్నకు 171, మైసూరా రెడ్డికి 173, షేక్ గైబువల్లికి 544, వెన్నపూస రామకృష్ణరెడ్డికి 391, వెన్నపూస భరత్‌రెడ్డికి 130 ఓట్లు వచ్చాయి. ఈ విధంగా పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులకు 300 లోపే ఓట్లు పోలయ్యాయి. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి స్థానానికి జరుగుతున్న ఓట్ల లెక్కింపు చాలా ఆలస్యమవుతోంది. 49 మంది అభ్యర్థులు బరిలో ఉండటంతో ఎక్కువసైజులో ఉన్న బ్యాలెట్ పేపర్‌ను ఓట్లు ఎంచడం ఎన్నికల అధికారులకు కత్తిమీద సాములా ఉంది. గురువారం ఉదయం ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. శుక్రవారం రాత్రి 8 గంటల వరకు తొలివిడత ఓట్ల లెక్కింపులో 8 రౌండ్లు పూర్తి అయ్యాయి. ఒక్కో రౌండు ఓట్ల లెక్కింపు దాదాపు 3 గంటలు పడుతోంది. శనివారం తెల్లవారు జాము 4 గంటల సమయానికి తొలి విడత ఓట్ల లెక్కింపులో 11 రౌండ్లు పూర్తి అవుతాయి. అప్పటికి తొలి విడత ఓట్ల లెక్కింపు ప్రకారం ఎవరు గెలిచే అవకాశం లేనందున ఎలిమినేషన్ పద్ధతిలో రెండో విడత ఓట్ల లెక్కింపు జరుగుతుంది. శనివారం మధ్యాహ్నం సమయానికి పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఫలితం అధికారికంగా వచ్చే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా పిడిఎఫ్ అభ్యర్థులకు తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే.

# ప్రకృతి వైపరీత్యాలు బాధాకరం
### పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం: మంత్రి నిరంజన్‌రెడ్డి

**మర్పల్లి మార్చి 17, ప్రభాతవార్త :** ప్రకృతి వైపరీత్యాలు బాధాకరం ఈ సమయంలో రైతులు ధైర్యంగా ఉండాలని రైతులకు భరోసా ధైర్యాన్ని రల్పించడానికి ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడిలు అన్నారు శుక్రవారం నాడు వికారాబాద్ జిల్లా మర్పల్లి మంలంలో గురువారం కురిసిన బారీ వడగళ్ల వర్షానికి నష్టపోయిన పంటలను రాష్ట్ర రైతు బీమ ఆద్యక్షులు పల్ల రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వివిధ శాఖల ఆధికారులు నాయకులతో కలసి మర్పల్లి కొత్లాపూర్ సిరిపూరం గ్రామాల్లో పంటనష్టపోయిన రైతుల



నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి తదితరులు

పంట పొలాలను పరిశీలించారు పంట వివరాలను పెట్టుబడి రైతులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి నిరం జన్‌రెడ్డి మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులు అధైర్యపడరాదని తాము వెన్నంటి వుంటామన్నారు పంట నష్టాన్ని అధికారులు అంచన వేసి కలెక్టర్‌కు పంపుతారని ఏమేరకు నష్టం జరిగిందో అంచనాలు వేసి రైతులను ఆదుకుంటమన్నారు మర్పల్లి మొమిన్‌పేట్ మండలాల్లో 13 గ్రామాల్లో ఈవిపత్తు జరిగిందన్నారు 2వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు తెలిసిందన్నారు. రైతుల సక్షేమం కోసం రైతు బీమ రైతు బందు వంటి పథకాలను అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రికి దక్కుతుందని అన్నారు రాష్ట్రంలో 72లక్షల 50 ఎకరాల్లో యాసంగి పంటలు సాగుచేస్తున్నారని మరో12లక్షల ఎకరాల్లో కురగాయలు పండ్లు సాగు జరుగుతుదన్నారు అకాల వర్షాల బారిన పడకుండా మార్చి నెలాకరు లోపు యాసంగి పంటలు చేతికి అందే విదంగారైతులు సాగుచేసుకోవాలనీ తెలిపారు. సమగ్ర వ్యవసాయ విధానాన్ని అమలు చేయాలనీ రైతుకు వ్యక్తి గత భీమా,ఉపాధిరంగాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలనీ కేంద్ర ప్రభూత్వాన్ని ఎన్ని సార్లు కోరినా స్పందించడం లేదనీ ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమీషనర్ రఘు నందన్‌రావు, ఉద్యానవన సంఛా లకులు హనుమంత రావు,కలెక్టర్ నారాయణరెడ్డి, డిఆర్‌డిఓ విజయ కుమారి, వ్యవసాయశాఖ అధికారి గోపాల్,ఎడి వినోద్‌కుమార్, తహాశీల్దార్ జడ్పీటీసి మధూకర్, ఎంపిపి లతరమేశ్, వైస్‌ఎంపిపి మోహన్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు నాయబ్‌గౌడ్ నాయకులు శ్రీనివాస్, మధూకర్, గఫార్ సోయల్, అశోక్ తదతరులు పాల్గొన్నారు.

# పరీక్ష పత్రాల లీకేజీపై
# సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### సిఎం కెసిఆర్‌కు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్సీ పరీక్ష పత్రాల లీకేజీ వ్యవహారంపై అంశంపై సిఎం కెసిఆర్‌కు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారంనాడు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. నీళ్లు, నిదులు, నియామకాలు నినాదంతో తెలంగాణ యువతను ఆకర్షించి మీరు అధికారంలోకి వచ్చారని, గడిచిన తొమ్మిది సంవత్సరాలలో ఉద్యో గాల భర్తీ విషయంలో పదేపదే మోసం చేస్తూనే ఉన్నారన్నారు. రాష్ట్రంలో 1.92లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, యేడాది క్రితమే బిస్వాల్ కమిటీ నివేదిక స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, ఆ ఖాళీలను భర్తీ చేయాలన్న ఆలోచన చేయలేదన్నారు. సునీల్ నాయక్, భాషాలాంటి వందలాది మంది యువత నిరాశ నిస్పృహలకు లోనై ఆత్మహత్యలు చేసుకున్న సందర్భంలోకూడా మీ ప్రభుత్వంలో చలనం లేదన్నారు. మీ వైఖరిని నిరిసిస్తూ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ జంగ్ సైరన్‌ల పేరుతో పోరాటాలు చేస్తే వాటిని కూడా పోలీసులను అడ్డుపెట్టి అణచి వేసే ప్రయత్నం చేశారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు రూ.3106 భృతి ఇస్తానని, హామీ ఇచ్చి ఓట్లు వేయించుకుని మోసం చేశారు. తాజాగా మరో తొమ్మిదినెలల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లు, షెడ్యూల్ ప్రకటించారు. కనీసం ఈ కొన్ని ఉద్యోగాలనైనా సక్రమంగా పారదర్శకంగా భర్తీ చేస్తారని ఆశించాం. కానీ మీ అసమర్థతత కారణంగా పేపర్ లీకులు,పరీక్షలు రద్దు చేసే దుస్థితి ఏర్పడింది అన్నారు. తప్పు చేసింది మీరైతే శిక్ష మాత్రం నిరుద్యోగు యువతకు ఎందుకు వేయాలి, పేపర్ల లీకేజీ స్కాం వెనుక ప్రభుత్వంలోని పెద్ద తలకాయల పాత్ర ఉందనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు మీరు పరీక్షలు రద్దుచేసి చేతులు దులుపు కుంటామంటే కుదరదు.ఈ పరిస్థితికి కారణమైన వారిపై చర్యలు తీసుకోకుండా కంటి తుడుపు వ్యవహారం చేస్తామంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఉండన్నారు. కేసులో నిందితులుగా ఉన్న వారికి మీ పార్టీతో పాటు బిజెపితో రాజకీయ సంబంధాలు ఉన్నట్లు విచారణ అధికారులు చెబుతున్నారు. పరీక్షలు రద్దు చేసి కీలకమైన ఈ అంశాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారనే భావన కలుగుతుంది. తక్షణం టిఎస్పీఎస్సీ బోర్డుపై చర్యలు తీసుకోవాలన్నారు. ఐటి శాఖ బాధ్యత వహిస్తున్న మంత్రి కెటిఆర్‌ను భర్తరఫ్ చేయండి. టిఎస్పిఎస్సీ అన్ని వ్యవహారాలపైన సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. 30లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటామంటే చూస్తూ ఊరుకోమన్నారు. మీ స్పందనను భట్టి కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందన్నారు.

## సిఎం కెసిఆర్ సంకల్పం నెరవేరాలని కాంక్షిస్తూ కోలేటి ప్రత్యేక హోమం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 17:** ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పం నెరవేరాలని కోరుకుంటూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్ ఛైర్మన్ కోలేటి దామోదర్ ప్రత్యేక హోమాన్ని నిర్వహించారు. రామగుండం గోదావరిఖనిలోని ఆయన స్వగృహంలో రెండు రోజుల పాటు వేదపండితుల ఆధ్వర్యంలో హోమాన్ని నిర్వహించారు.
దేశానికి సేవలందించాలన్న సంకల్పంతో స్థాపించిన బిఆర్‌ఎస్ పార్టీ దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందాలని హోమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.
సిఎం కెసిఆర్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు సంపూర్ణ ఆయురారోగ్యాలు చేకూరాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. రాజకీయంగా ఎదురవుతున్న ఇబ్బందులు తొలిగిపోయి మనశ్శాంతి కలగాలని కోరుకున్నట్లు ఆయన వెల్లడించారు.

# సత్యసాయి జిల్లాలో నారా వారసుని యువగళం పాదయాత్ర

**కదిరి, మార్చి 17 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర శుక్రవారం సత్యసాయి జిల్లాలోకి అడుగు పెట్టింది. ఇందులో భాగంగా నారా లోకేష్‌కు అనంతపురం, సత్యసాయి జిల్లాలకు చెందిన టిడిపి అధినాయకులు అపూర్వ స్వాగతం పలికారు. మొలకల చెరువు నుంచి లోకేష్ అన్నమయ్య జిల్లాలో పాదయాత్ర ముగించుకుని సత్యసాయి జిల్లాలోకి అడుగు పెడుతూనే సత్యసాయి, అనంతపురం జిల్లాలకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు అత్తారు చాంద్‌బాషా, కందికుంట వెంకట ప్రసాద్, మాజీ మంత్రులు అమర్‌నాథ్‌రెడ్డి, పరిటాల సునీత, కొల్లు రవీంద్ర, కంబలపల్లి ఇన్‌చార్జ్ శంకర్, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, పరిటాల శ్రీరామ్, రాష్ట్ర మహిళా నాయకురాళ్లు సవితమ్మ, హిందూపురం టిడిపి ఇన్‌ఆచర్జ్ అంబికా లక్ష్మీనారాయణలు పలు నియోజకవర్గాల నుంచి వచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. లోకేష్ పాదయాత్ర చేస్తున్న సమయంలో పూల వర్షంతోపాటు తెలుగు యువత నాయకులు బాణా సంచాలు కాల్చుతూ లోకేష్ వెంట నడుచుకుంటూ వెళ్లారు. ఎక్కడ చూసినా యువగళం పాదయాత్ర పైనే చర్చ జరిగింది. మరీ ముఖ్యంగా యువగళం పాదయాత్ర టీడీపీ శ్రేణుల్లో సరికొత్త జోష్ నింపినట్లు పలువురు టిడిపి అధినాయకులు పేర్కొంటున్నారు.
టిడిపి నాయకులు, అభిమానుల మధ్య లోకేష్ తనకల్లు మండలం చీకటి మానెంపల్లిలో ఏర్పాటు చేసిన విడిది కేంద్రానికి వెళ్లారు. శనివారం నుంచి యువగళం పాదయాత్ర యదావిధిగా కొనసాగుతుందని ఇన్‌చార్జ్ అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు.



కేంద్ర మంత్రి వీరేంద్రసింగ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపిలు ఆర్.కృష్ణయ్య, మస్తాన్‌రావు తదితరులు

## బిసి విద్యార్థుల పథకాలకు 60 శాతం గ్రాంటు ఇవ్వండి
### కేంద్రసామాజిక న్యాయశాఖ మంత్రి వీరేంద్రసింగ్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు బిసివిద్యార్థుల కోసం అమలు చేసే ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్, హాస్టళ్ల నిర్వహణ, గురుకుల పాఠశాలల నిర్వాహణ వంటి పథకాలకు కేంద్ర ప్రభుత్వం 60 శాతం గ్రాంటు ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, బీధ మస్తాన్‌రావు కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి వీరేంద్రసింగ్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో మార్యదపూర్వకంగా కలిసి పలుఅంశాలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం బిసిల విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ ,సామాజిక అభివృద్ధికి ఎలాంటి పథకాలు అమలు చేయడం లేదని పైగా రాష్ట్రాలు అమలు చేస్తున్న స్కీములకు గ్రాంటు ఇవ్వడం లేదన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలకు గ్రాంటు ఇవ్వాలని కోరామన్నారు. అలాగే జాతీయ బిసి కార్పొరేషన్ ద్వారా రెండు రాష్ట్రాలు నిర్వహిస్తున్న బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని కోరరినట్లు తెలిపారు. ఈసందర్భంగా కేంద్రమంత్రి మంత్రి స్పందిస్తూ హాస్టళ్లు, గురుకుల పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వం స్థలాలు కేటాయిస్తూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపితే వెంటనే గ్రాంట్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈప్రతినిధి బృందంలో ఏపీ బిసిసంక్షేమసంఘం అధ్యక్షులు వెంగళరావు, రాంచందర్‌రావు తదితరులు ఉన్నారు.

## బిజెపి రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్‌చుగ్‌తో గూడూరు నారాయణరెడ్డి భేటీ

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్‌ను ఆ పార్టీకి చెందిన సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పోచంపల్లి పట్టు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో గూడూరు ఫౌండేషన్ ద్వారా చేసపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, చేనేతలకు అసుయంత్రాలు, రజకులకు ఎలక్ట్రికల్ ఇస్త్రీ పెట్టేలను, నాయి బ్రాహ్మణులకు అత్యాధునిక వృత్తి యంత్రాలను, 800 మంది పేద విద్యాధికులైన నిరుద్యోగ యవకులకు ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ఉచిత కోచింగ్, వసతి కల్పించడం ద్వారా దాదాపు 280 మంది ప్రిలిమినరీ, ఈవెంట్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులై మెయిన్స్ పరీక్ష కోసం అర్హత సాధించారని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏఎన్‌ఎమ్, ఆశా వర్కర్లు, పారిశుధ్య మహిళా కార్మికులను గౌరవిస్తూ పట్టుచీరలతో సత్కరించినట్లు వారికి చెప్పడం జరిగింది.

# దుర్ఘటనలపై ప్రభుత్వం స్పందన నిర్లక్ష్యంతో ఉంది
### ● బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**బేగంపేట, మార్చి 17, ప్రభాతవార్త :** స్వప్నలోక్ అగ్నిప్రమాద ఘటన చాలాబాధాకరం అని దుర్ఘటనలు జరిగిన సమయంలో ప్రభుత్వం స్పందించే తీరు నిర్లక్ష్యంగా ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. గురువారం స్వప్నలోక్ కాంప్లెక్సు ప్రాంతాన్ని స్థానిక కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్, మహంకాళీ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్‌తో కల్సి బండి సంజయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంఘ టనపై పూర్తిగా విచారణచేసి మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. గతంలో జరిగిన ఘటనలతో ఏమి చర్యలు తీసుకుందో కమిటీలు, సమీక్షల పేరుతో ప్రభుత్వం కాలక్షేపం చేస్తుందే తప్ప చేసిందేమిలేదన్నారు.
అధికార యంత్రాంగం వైఫల్యం స్పష్టంగా ఇలాంటి ఘటనలు బహిర్గతం చేస్తున్నాయన్నారు. దుర్ఘటనలో ఎవరైనా చనిపోతే సంతాపం ప్రకటించడం లేదా నష్టపరిహారం ఇవ్వడం ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇటీవల కాలంలో సికిందరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరిగిన అగ్నిప్రమాదాల్లో 30 మందికిపైగా అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని అన్నారు.
ప్రభుత్వం సరియైన జాగ్రత్తలు పాటించకపోవడం అగ్నిప్రమాదాల సమయంలో చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం, నిబంధనలు సరిగా పాటించని వారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు పాటిస్తున్న మెతక వైఖరి కారణంగా అమాయకులు బలవుతున్నారని ఆయన ఆరోపించారు.ఫైర్ సేఫ్టీ నియమాలు పాటించని వారిపై చర్యలు తీసుకునేలా ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బండి వెంట బిజెపి నేతలు ఉన్నారు.



స్వప్నలోక్ అగ్నిప్రమాద స్థలాన్ని పరిశీలించిన బిజెపి రాష్ట్ర చీఫ్ బండి సంజయ్



## వాంఖడేలో కోహ్లీ 'నాటు' డ్యాన్స్

**ముంబయి:** ప్రపంచ వ్యాప్తంగా పాపులర్ అయిన డాన్స్ స్టెప్పులను మైదానంలో క్రికెటర్లు వేయడం కొత్తేమీకాదు. టీమిండియా మాజీ కెప్టెన్ స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీసైతం మైదానంలో భాంగ్రా డాన్స్‌చేసాడు. ఇంటర్నేషనల్‌మ్యాచ్ అయినా ఐపిఎల్ మ్యాచ్ అయినా సమయం సందర్భం వస్తే మైదానంలో కాలు కదిపి స్టెప్‌లు వేసేస్తాడు. ముంబయిలోని వాంఖడే స్టేడియంలో ఆసీస్‌తో జరుగుతున్న తొలి వన్డేలో మ్యాచ్‌లోనూ కోహ్లీ కాలు కదిపాడు. ఆస్కార్ అవార్డుగెలిచిన ట్రిపుల్ ఆర్‌సినిమా నాటునాటు పాటలోని ఐకానిక్ మూవ్‌మెంట్‌ను కోహ్లీ మైదానంలో చూపించాడు. ఇక మ్యాచ్ పరంగాచూస్తే మొదటిమ్యాచ్‌లో టాస్‌గెలిచిన టీమిండియా కెప్టెన్ హార్ధిక్ పాండ్యా బౌలింగ్ ఎంచుకున్నాడు. రాత్రికి మంచుకురుస్తుందని అందుకే ఫీల్డింగ్ ఎంచుకున్నట్లు పాండ్యా చెప్పాడు. లక్ష్యఛేదన జట్టుకు సవాల్ అని అన్నాడు. భారత బౌలర్లు చెలరేగడంతో ఆసీస్ 188 పరుగులకే ఆలౌట్ అయింది.




## సత్యానాదెళ్ల జట్టుతో జతకట్టిన ఢిల్లీకేపిటల్స్

**న్యూఢిల్లీ:** ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్‌ను విస్తరించేందుకు భారీ స్థాయిలో లీగ్‌లు జరుగుతున్నాయి. ఐపిఎల్, బిగ్‌బాష్ లీగ్, అబూదాబి టి20 లీగ్, దక్షిణాఫ్రికా లీగ్ ఇలా అనేక లీగ్‌లు వెలుగులోకి వచ్చాయి. ఇక అమెరికాలోనూ క్రికెట్ ఫీవర్ పెరుగుతోంది. కొత్తగా టి20 ఫ్రాంచైజీ లీగ్‌క్రికెట్ సిద్ధం అవుతోంది. మేజర్‌లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ)పేరిట ఈ ఏడాదిజులైలో ప్రారంభించాలని కసరత్తులుజరుగుతున్నాయి. ఈ క్రమంలో ఢిల్లీ కేపిటల్స్ ఫ్రాంచైజీ మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యానాదెళ్లతో జట్టుకడుతున్నట్లుప్రకటించింది. సత్యానాదెళ్లకు భాగస్వామ్యం ఉన్న సియాటెల్ ఫ్రాంచైజీతో ఢిల్లీక్యాపిటల్స్ కలిసి పనిచేస్తోంది. సియాటెల్ ఆర్కాస్‌పేరుతో ఎమ్మెల్సీ లో ఆడుతోంది. ఢిల్లీ కేపిటల్స్ సహయజమాని జిఎంఆర్‌గ్రూప్ త్వరలోనే సియాటెల్ ఆర్కాస్‌తో జట్టుకట్టనుంది. ప్రపంచస్థాయి క్రికెట్‌జట్టును తయారు చేసేందుకు అవసరమైన సహకారం అందించనుందని ఎమ్మెల్సీ ప్రకటించింది. మేజర్‌లీగ్ క్రికెట్ టోర్నీలో ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్, కోల్‌కత్తానైట్‌రైడర్స్ ఫ్రాంచైజీలకు కూడా భాగస్వామ్యాలున్నాయి. ఢిల్లీకేపిటల్స్‌కు ఐపిఎల్‌లోమంచి అనుభవం ఉందని, ఆరుసార్లు ప్లేఆఫ్స్‌కు వచ్చిందని, 2021 సీజన్‌లో పాయింట్లపట్టికలో అగ్రస్థానంలో నిలిచిందని పసిఫిక్ నార్త్‌వెస్ట్‌ప్రాంతంలోక్రికెట్ విస్తరించేందుకు ఉత్సాహంగా ఉన్నట్లు ఆర్కాస్ ఇన్వెస్టర్‌ప్రకటించారు. స్థానిక కమ్యూనిటీని ప్రతిబింబించేలా ఆర్కాస్‌పేరుపెట్టామని ఇన్వెస్టర్‌గ్రూప్‌వెల్లడించింది. ఈ గ్రూప్‌లో సత్యానాదెళ్లతోపాటు మద్రోనా వెంచర్స్ ఎండి సోమా సోమసెగర్, ఐసెర్టిస్ సిఇఒ సమీర్‌బోడాస్, గ్రేట్ పాయింట్ వెంచర్స్ భాగస్వామి అశోక్‌కృష్ణమూర్తి, మైక్రోసాఫ్ట్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ సంజయ్ పారథసారథిలున్నారు. ఆర్కాస్‌తో జట్టుకట్టడంపై ఢిల్లీ కేపిటల్స్ సహయజమాని గ్రంధి కిరణ్‌కుమార్ ఆనందం వ్యక్తంచేసారు. సీయాటెల్ ఆర్కాస్‌తోకలిసి పనిచేయడంవల్ల మెరుగైన ఫలితాలు సాధిస్తామన్న నమ్మకం ఉన్నదన్నారు.

# తొలి వన్డేలో భారత్ ఘనవిజయం

## ఐదు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఓటమి



**ముంబయి:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య ప్రారంభం అయిన తొలి వన్డే మ్యాచ్‌లో భారత్ సులువుగా ఆసీస్‌జట్టుపై నెగ్గింది. ఐదు వికెట్ల తేడాతో 61 బంతులు మిగిలి ఉండగానే

### కెఎల్ రాహుల్ 75 పరుగులు, రవీంద్ర జడేజా 45 పరుగులు

టీమిండియా లక్ష్యం ఛేదించింది. మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 45 పరుగులుచేయగా కెఎల్‌రాహుల్ 75 పరుగులుచేసాడు. నాలుగు వికెట్లనష్టానికి 39 పరుగులుచేసిన తరుణంలో కెప్టెన్ హార్దిక్ పాండ్యా క్రీజులో ఉన్న కెఎల్‌రాహుల్‌తో జతకలిసి మ్యాచ్‌ను నిలకడగా ఆడారు. దీనితో 44 పరుగులవద్దనే మార్కస్ స్టొయినిస్ ఇద్దరినీ విడదీసాడు. అటు బౌలింగ్‌పరంగా చెలరేగిన భారత బౌలర్లు బ్యాటింగ్‌లో కూడా అదరగొట్టారు. ఆసీస్‌ను బౌలింగ్‌పరంగా తక్కువ స్కోరుకే పరిమితంచేసారు. షమీ సిరాజ్‌లు కీలక వికెట్లు తీసి ఆసీస్‌ను దెబ్బకొట్టారు. మొదట బ్యాటింగ్ చేసిన ఆసీస్ జట్టు 188 పరుగులకే ఆలౌట్ అయింది. మహ్మద్‌షమీ 17 పరుగులిచ్చి మూడు వికెట్లు తీస్తే 29 పరుగులిచ్చి సిరాజ్ మరో మూడు వికెట్లు తీసాడు. జడేజా రెండు హార్దిక్‌పాండ్య, కుల్దీప్‌యాదవ్ చెరో వికెట్‌తీసారు.

తొలుత బ్యాటింగ్‌కు అనుకూలించిందని భావించినపిచ్ మ్యాచ్ కొనసాగే కొద్దీ బౌలింగ్‌కు అనుకూలంగా మారింది. బౌలింగ్ ప్రారంభించిన భారత్‌కు రెండో ఓవర్‌లోనే వికెట్ పడింది. ఆసీస్ కెప్టెన్ స్టీవ్‌స్మిత్ 22పరుగులతోకలిసి మిచెల్ మార్ష్ 81 పరుగులు చేసి దూకుడుగా ఆడాడు. ఇద్దరూ కలిసి రెండో వికెట్‌కు 72 పరుగులు జోడించారు. స్మిత్ ఔట్ అయినా లబుషేన్15, జోష్ ఇంగ్లీస్ 27 పరుగులతోకలిసి మార్ష్ ఇన్నింగ్స్‌నడిపించాడు. అయితే 128/2 స్కోరుతో ఉన్న ఆసిస్ భారత బౌలర్ల దెబ్బకు 60 పరుగులకే చివరి ఎనిమిది వికెట్లు నష్టపోయింది.

సిరాజ్, షమీ తమరెండో స్పెల్‌లో నిలకడగా వికెట్లుతీసి ఆసీస్‌పై వత్తిడిపెంచారు. ఆసీస్‌జట్టు ఓపెనర్ ట్రావిస్ హెడ్‌ఆరంభంలోనే సిరాజ్ బౌలింగ్‌లో ఐదు పరుగులకే ఔట్ అయ్యాడు. తర్వాత వచ్చిన స్టీవ్‌స్మిత్ 22, మార్కస్ లబుషేన్15కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. మార్ష్‌మాత్రం 81 పరుగులతో దూకుడుగా ఆడాడు. కాగా గాయం కారణంగా ఈ మ్యాచ్‌లో డేవిడ్ వార్నర్ ఆడలేదు.

# ఈ ఐపిఎల్‌నుంచే ఇంపాక్ట్‌ప్లేయర్!

## వైడ్, నోబాల్స్‌కు సైతం రివ్యూ ఓకే

## మారుతున్న ఐపిఎల్ నిబంధనలు




**న్యూఢిల్లీ:** క్రికెట్‌ఫ్యాన్స్‌ను అలరించేందుకు త్వరలోప్రారంభం కానున్న ఐపిఎల్ 2023కొత్తరూల్స్‌తో వస్తోంది. పదిజట్లు నువ్వానేనా అని తలపడుతున్న ఈ లీగ్‌లో సీజన్‌సీజన్‌కు కొత్త నిబంధనలు అమలవుతున్నాయి. ఈసారికూడా కొత్తరూల్స్‌తో బిసిసిఐ ఐపిఎల్‌ను అమలుకు తెస్తోంది. కరోనాకారణంగా గతమూడుసీజన్లు బయోబబుల్‌వేదికగా పరిమితమైన వేదికల్లోనే జరిగాయి. దుబాయ్ వేదికగా ఐపిఎల్ 2020, 21 సీజన్లు జరిగితే 2022 మాత్రం ముంబయిలోని నాలుగు వేదికలుగా నిర్వహించారు. ప్లే ఆఫ్స్ కోల్‌కత్తా, ఫైనల్ మ్యాచ్‌అహ్మదాబాద్ వేదికగాజరిగింది. కానీ ఈసారి పాతపద్ధతిలో హోంఅండ్ అవే ఫార్మాట్‌లో మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. ప్రతిజట్టు సొంతమైదానంలో ఏడు మ్యాచ్‌లు, అవే వేదికల్లో మరో ఏడు మ్యాచ్‌లు ఆడతాయి. ప్రతిజట్టుకు మూడు రివ్యూలు కేటాయించారు. వైడ్, నోబాల్‌కు కూడా రివ్యూతీసుకోవచ్చు. ఇప్పటికే ఈ రూల్ మహిళా ప్రీమియర్‌లీగ్‌లో అమలవుతోంది. గతంలో వైడ్,నోబాల్స్‌కు అంపైర్ల నిర్ణయాలే మ్యాచ్‌ఫలితాలను శాసించేవి. తీవ్ర విమర్శలు కూడా వచ్చాయి. అందువల్లనే వీటికిసైతం ఇపుడు రివ్యూకు ఛాన్స్‌ఇచ్చారు. ఇకఈసారి ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌ను ప్రవేశపెడుతున్నారు.

ఈ రూల్‌ప్రకారం తుదిజట్టులో లేని ఓ ఆటగాడిని మ్యాచ్‌ప్రారంభం అయ్యాక బరిలోకి దించుకోవచ్చు. ఆతడు బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌కూడా చేయవచ్చు. మ్యాచ్ పరిస్థితులను బట్టి ఈనిర్ణయం తీసుకోవచ్చు. అయితే మ్యాచ్‌కు ముందే ఈ ప్లేయర్‌పేరును అంపైర్లకు వెల్లడించాలి. అంతేకాకుండా ఇన్నింగ్స్ 14వ ఓవర్‌లోనే ఉపయోగించాలి. ఇంపాక్ట్‌ప్లేయర్ వస్తే జట్టునుంచి బయటకు వెళ్లిన ప్లేయర్ మళ్లీ ఆడటానికి వీలుండదు. ఈ రూల్‌తో ఆట రసవత్తరంగా మారుతోంది. ఇక టీమిండియా మాజీ కెప్టెన్, చెన్నై సూపర్‌కింగ్స్ సారధి మహీంద్రసింగ్ ధోనికి ఇదే చివరిసీజన్‌కానుంది. సొంత అభిమానులమధ్య వీడ్కోలు పలుకుతానని గతసీజన్‌లోనే ధోనీ వెల్లడించాడు చెన్నైలో చేపాక్ వేదికగా జరిగే చివరి మ్యాచ్‌తో ధోనీ ఆటకు వీడ్కోలు చెప్పనున్నాడని అంచనా. ఈసీజన్ మ్యాచ్‌లన్నీ ఉచితంగా వీక్షించవచ్చు. రిలయన్స్ సంస్థ వయోకామ్ జియో సినిమా యాప్‌ద్వారా జియో యూజర్లకు ఉచితప్రసారాలు ఇస్తోంది. ఇప్పటికే మహిళా ఐపిఎల్‌మ్యాచ్‌లను సరికొత్త టెక్నాలజీతో ఇస్తోంది ఇక ఐపిఎల్‌కు మరిన్ని సేవలు అందిస్తోంది.



## వన్డేలకు పనికిరాని ఎస్కేవై, ఇషాన్‌కిషన్

### వైఫల్యంపై నెటిజన్ల మండిపాటు

**ముంబయి:** వన్డే ఫార్మాట్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్‌యాదవ్ ఇంకా తడబడుతున్నాడు. టి20 నెంబర్‌వన్ బ్యాటర్ అయిన సూర్య వన్డేల్లో మాత్రం రాణించలేకపోతున్నాడు. ఆసీస్‌తో జరిగిన తొలివన్డేలోనూ సూర్య దారుణంగా విఫలం అయ్యాడు. తొలి బంతికే గోల్డెన్‌డక్‌గా వెనుదిరిగాడు. వెన్నుగాయంతో శ్రేయస్ అయ్యర్‌దూరం అయిన నేపథ్యంలో తుదిజట్టులో చోటుదక్కించుకున్న సూర్య ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోలేకపోయాడు. మిచెల్‌స్టార్క్ బౌలింగ్‌లో ఎల్బీగా వెనుదిరిగాడు. మరో ప్లేయర్ ఇషాన్‌కిషన్‌కూడా గోల్డెన్‌ఛాన్స్ మిస్‌చేసాడు. బావమరిది పెళ్లికోసం రెగ్యులర్‌కెప్టెన్ రోహిత్‌శర్మ మ్యాచ్‌కు దూరం కాగా ఆతనిస్థానంలో వచ్చిన ఇషాన్ దారుణంగా విఫలం అయ్యాడు. మార్కస్ స్టొయినిస్‌వేసిన రెండో ఓవర్‌లోనే ఎల్బీగా వెనుదిరిగాడు. తర్వాతక్రీజులోకి వచ్చిన కోహ్లీ నాలుగుపరుగులతో నిరాశపరిచాడు. మిచెల్‌స్టార్క్ బౌలింగ్‌లో విరాట్‌కోహ్లీ ఎల్బీగా వెనుదిరిగితే ఆ మరుసటి బంతికే యాదవ్‌కూడా ఔట్ అయ్యాడు. 16 పరుగులకే భారత్‌మూడు వికెట్లునష్టపోయింది. క్రీజులోకి వచ్చిన రాహుల్‌తో శుభ్‌మన్‌గిల్ ఇన్నింగ్స్ చక్కబెట్టేప్రయత్నంచేసాడు. ఇక సూర్య, ఇషాన్‌కిషన్‌లపై అభిమానులు ఆగ్రహంతో ఉన్నారు. కిషన్ ఇక బెంచ్‌కే పరిమితం కావాలని,సూర్యకుమార్ వన్డేలకు పనికిరాడని ఘాటుగా విమర్శలు వెల్లువెత్తించారు.

## ముంబయి వన్డేకు సూపర్‌స్టార్ రజనీకాంత్

**ముంబయి:** ఆస్ట్రేలియా భారత్‌లమధ్య జరుగుతున్న తొలి వన్డేకు సూపర్‌స్టార్ రజనీకాంత్ హాజరయ్యాడు. ఎంసిఎ అధ్యక్షుడు అమోల్ కాలేతో కలిసి రజనీకాంత్ ఈమ్యాచ్‌చూస్తూ కనిపించాడు. ఇద్దరూ కలిసి ఉన్న ఫోటోను ఎంసిఎ షేర్‌చేసింది. తలైవా ఇన్‌ది హౌస్ అని ట్యాగ్‌చేసింది. సూపర్‌స్టార్ రజనీకాంత్‌తో ముంబయి క్రికెట్ అసోసియేసన్ అధ్యక్షుడు అమోల్‌కాలే మాట్లాడుతూ వాంఖడే స్టేడియంలో భారత్ ఆసీస్ తొలి వన్డే చూస్తున్నారు అని క్యాప్షన్‌కూడా జోడించింది. ఈ ఫోటోచూసిన ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు.

# ఎయిరిండియాలో మళ్లీ విఆర్‌ఎస్

**ముంబై, మార్చి 17:** టాటాల నేతృత్వంలోని ఎయిరిండియా మరోసారి స్వచ్ఛంద విరమణ పథకాన్ని (విఆర్‌ఎస్) ప్రకటించింది. టాటాల చేతికి వచ్చిన తర్వాత ఇది వరకే విఆర్‌ఎస్‌ను ప్రకటించిన ఆ సంస్థ తాజాగా నాన్-ఫ్లయింగ్ స్టాఫ్‌కు ఈ పథకాన్ని ఎంచుకునే అవకాశం కల్పించింది. ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకుని 40 యేళ్లు దాటిని పర్మినెంట్ జనరల్ కేడర్‌కు చెందిన ఉద్యోగులతో పాటు క్లరికల్, నైపుణ్యం లేని కేటగిరీలకు చెందిన ఉద్యోగులకూ ఈ పథకాన్ని వర్తించేస్తున్నట్లు ఎయిరిండియా తన ఇంటర్నల్ మెమోలో తెలియచేసింది. మార్చి 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. వీరికి ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని ఒకేసారి చెల్లిస్తారు. మార్చి 31లోపు విఆర్‌ఎస్‌కు దరఖాస్తు చేసుకునే వారికి ఎక్స్‌గ్రేషియా మొత్తంపై రూ.లక్ష అదనంగా చెల్లిస్తామని తెలిపింది. తాజాగా స్వచ్ఛంద విరమణ పథకానికి దాదాపు 2,100 ఉద్యోగులు అర్హులుగా



ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. గతేడాది ప్రభుత్వం నుంచి ఎయిరిండియాను కొనుగోలు చేసిన టాటా గ్రూప్, ఆ సంస్థను లాభాల్లోకి తీసుకొచ్చేందుకు చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా పాతతరానికి చెందిన ఉద్యోగులకు విఆర్‌ఎస్ ఇచ్చి కొత్త వారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా గతేడాది జూన్‌లో తొలి విడత విఆర్‌ఎస్ పథకాన్ని ప్రకటించింది. ఫ్లయింగ్, నాన్ ఫ్లయింగ్ సిబ్బందికి ఈ పథకాన్ని వర్తింపచేసింది. మొత్తం 4,200 మంది ఈ పథకానికి అర్హులు కాగా, అందులో 1500 మంది విఆర్‌ఎస్‌ను ఎంచుకున్నా రు. ఇతరులకు విఆర్‌ఎస్ వర్తించచేయాలన్న ఉద్యోగుల కోరిక మేరకు రెండో విడత ఈ పథకాన్ని ప్రకటిస్తున్నట్లు ఎయిరిండియా చీఫ్ హెచ్‌ఆర్ సురేశ్ దత్ త్రిపాఠి తెలిపారు. మరోవైపు భారీ సంఖ్యలో ఇటీవల విమానాలకు ఆర్డర్ పెట్టిన ఎయిరిండియా ఈ యేడాది దాదాపు 5వేల మందిని నియమించుకోనున్నట్లు ఇటీవలే ప్రకటించింది.

## ఐసిఐసిఐ సిఇఒ వార్షిక వేతనం రూ.7.98 కోట్లు

**ముంబై, మార్చి 17:** ఐసిఐసిఐ బ్యాంకు ఎండి, సిఇఒ సందీప్ భక్షి దేశంలో అత్యధికంగా వేతనాలు పొందే బ్యాంకర్లలో ఒకరు. ఐసిఐ సిఐ బ్యాంకును సంక్షోభాల నుంచి బయటకు తీసిన ఘనత ఆయనది. ఆయనకు ముందున్న చందా కొచ్చర్ ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఆరోపణలతో రాజీనామా చేయడం విదితమే. 2018లో బ్యాంకు పగ్గాలు చేపట్టిన సందీప్ భక్షి, ఐదేళ్లలోనే మళ్లీ వృద్ధి పథంలోకి తీసుకొచ్చారు. 2022 ఆర్థిక సంవత్సరంలో సందీప్ భక్షి వార్షిక వేతనం రూ.7.98 కోట్లు. అంటే నెలకు దాదాపు రూ.65 లక్షలు. అయితే సందీప్‌లోని మరో కోణం అందరినీ ఆకట్టుకుంది. కరోనా మహమ్మారి కారణంగా ఆర్థిక సంక్షోభం తలెత్తిన సమయంలో ఆయన 2021 వార్షిక జీతాన్ని ఆయన వదులుకున్నారు. ఆర్భాటాలకు దూరంగా ఉండే ఆయన చాలా లోప్రొఫైల్ మెయింటైన్ చేస్తారు. సందీప్ భక్షి బాధ్యతలు స్వీకరించినప్పుడు బిఎస్‌ఇలో ఐసిఐసిఐ బ్యాంకు షేరు విలువ రూ.313.35. అది ఇప్పుడగు రూ.825 వద్ద ఉంది. దీంతో ఇన్వెస్టర్లు బ్యాంకు మేనేజ్‌మెంట్‌పై విశ్వాసం చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన హయాంలో ఐసిఐసిఐ బ్యాంకు మార్కెట్ కేపిటలైజేషన్ సుమారు రూ.5.74 లక్షల కోట్లకు పెరిగింది. కంపెనీ పబ్లిక్‌గా ట్రేడ్ చేసిన అన్ని షేర్ల మొత్తం మార్కెట్ విలువను మార్కెట్ క్యాప్‌గా వర్ణిస్తారు. సందీప్‌కు దాదాపు నాలుగు దశాబ్దాల కార్పొరేట్ అనుభవం ఉంది. చండీగఢ్ పంజాబ్ ఇంజినీరింగ్ కాలేజీలో మెకానికల్ ఇంజినీరింగ్ చదివిన ఆయన జంషెడ్‌పూర్‌లోని ప్రతిష్టాత్మక జేవియర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టా పొందారు. 1986లో ఐసిఐసిఐలో చేరిన సందీప్ భక్షి 2018లో ఆ బ్యాంకుకు ఎండి, సిఇఒగా నియమితులయ్యారు. అంతకుముందు ఆయన బ్యాంకు హోల్‌టైమ్ డైరెక్టర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా ఉన్నారు. ఎనిమిదేళ్లపాటు ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒగా పని చేశారు.




## సెన్సెక్స్, నిఫ్టీలకు లాభాలు

**ముంబై, మార్చి 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ లాభాల్లో ముగిసాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం పూర్తిగా నష్టాల్లోకి మళ్లాయి. తర్వాత కొనుగోళ్ల మద్దతుతో తిరిగి పుంజుకొని భారీ లాభాలతో ముగిసాయా. బ్యాంకింగ్ రంగంలో వస్తున్న సంక్షోభాన్ని సమర్ధంగా ఎదుర్కోవడానికి అమెరికాలో బడా బ్యాంకులు చేస్తున్న యోచనలు అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూలతలు నింపాయి. మరోవైపు గత కొన్ని రోజుల భారీ నష్టాల నేపథ్యంలో కీలక కొంటర్లలో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం



కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 355.06 పాయింట్లు లాభపడి 58,989.90 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 114.45 పాయింట్లు పెరిగి 17,100.05 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్, అల్ట్రాటెక్ సిమెంట్స్, నెస్లే ఇండియా, టాటా స్టీల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీఎయిర్ టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, మారుతి సుజుకీ, ఎన్‌టిపిసి, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టిసిఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఈస్ట్‌కోస్ట్ రైల్వే నుంచి జిఆర్ ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ రూ.587.59 కోట్లు విలువ చేసే ప్రాజెక్టును సొంతం చేసుకుంది. అయినప్పటికీ, కంపెనీ షేరు శుక్రవారం 0.25శాతం క్షీణించి రూ.1,027 వద్ద నిలిచింది.

## ఇంకా ఏదో చేయాలనే రాజీనామా: టిసిఎస్ మాజీ సిఇఒ

## వాణిజ్యం


**ముంబై, మార్చి 17:** ఇంకా ఏదో చేయాలనే ఆలోచనలు తన మదిలో గత కొంత కాలంగా మెదులుతున్నాయని తాజాగా రాజీనామా చేసిన టిసిఎస్ సిఇఒ రాజేశ్ గోపీనాథన్ తెలిపారు. ఇదే విషయాన్ని టాటా సన్స్ చైర్మన్, తన మెంటార్ ఎన్.చంద్రశేఖరన్‌తో చర్చించినిట్లు వెల్లడించారు. అయితే కంపెనీని ఇంకా కొంత కాలం నడపడాన్నే ఇప్పటి వరకు ప్రాధాన్యంగా పెట్టుకున్నానని తెలిపారు. ఎప్పటికప్పుడు లక్ష్యాలను నిర్దేశించుకోవడం, వాటిని చేరుకోవడం కంటే సవాళ్లతో కూడుకున్న పని మరొకటి ఉండదని గోపీనాథన్ అన్నారు. గత పదేళ్లుగా తాను అదే పనిచేస్తున్నానని తెలిపారు. అది తనకు ఆనందాన్నిచ్చిందన్నారు. చేసే పనిపై ఎప్పుడైతే తన మనసు పూర్తిగా కేంద్రీకృతం కాలేదో, అప్పుడే ఆ బాధ్యతల నుంచి వైదొలగాలని నిశ్చయించుకున్నానని గోపీనాథన్ తెలిపారు. ఆ నిర్ణయమే తాను రాజీనామా చేయడానికి దారితీసిందన్నారు. తాను ఇప్పటి వరకు అలంకరించిన పదవి చాలా బాధ్యతతో కూడుకున్నదని పేర్కొన్నారు. అత్యంత నమ్మకంతో తాను ఆ బాధ్యల్ని నిర్వర్తించానన్నారు. ఇక్కడ కూర్చొని భవిష్యత్తు ప్రణాళికల్ని రచించడం సరికాదని తాను భావించానన్నారు. గత 22




యేళ్లుగా ఆలోచన లేకుండా టిసిఎస్ కోసం పని చేశానని తెలిపారు. తనలో కంపెనీ ఓ భాగమైపోయిందంటూ టిసిఎస్‌తో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. తర్వాత ఏం చేయాలో తాను ఇంకా నిర్ణయించుకోలేదని గోపీనాథన్ తెలిపారు. అయితే కొత్తగా ఎన్నికైన సిఇఒ కృతివాసన్‌కు బాధ్యతల్ని సాఫీగా బదలీ చేయడమే తన తక్షణ కర్తవ్యమని తెలిపారు. కావాల్సినప్పుడు తాను కంపెనీకి కచ్చితంగా అందుబాటులో ఉంటానన్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలో అస్థిర పరిస్థితులు నెలకొన్న సమయంలో వైదొలగుతుండడంపై స్పందిస్తూ, గత పదేళ్లలో తనకు ఇదే అత్యంత స్థిరమైన కాలంగా కనిపిస్తోందన్నారు.

## ఎస్‌విబిలో భారత్ స్టార్టప్‌ల బిలియన్ డాలర్ల డిపాజిట్లు!

**ముంబై, మార్చి 17:** ఇటీవల దివాలా తీసిన అమెరికన్ బ్యాంకు సిలికాన్ వ్యాలీ బ్యాంకులో భారత అంకుర సంస్థలకు ఒక బిలియన్ డాలర్ల వరకు డిపాజిట్లు ఉన్నాయని కేంద్ర ఐటి శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖరన్ తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానిక బ్యాంకులు ఆయా సంస్థలకు రుణాలిచ్చేందుకు ముందుకు రావాలని సూచించినట్లు పేర్కొన్నారు. ట్విట్టర్ స్పేసెస్‌లో చాట్ చేస్తూ ఆయన ఈ విషయాలు వెల్లడించారు. ఆయా అంకుర సంస్థల్నీ భారత బ్యాంకింగ్ వ్యవస్థకు ఎలా మారతాయన్నదే ఇప్పుడు అందరి ముందున్న ప్రశ్న అని రాజీవ్ అన్నారు. అనేక సవాళ్ల మధ్య అమెరికా బ్యాంకింగ్ వ్యవస్థ అస్థిర పరిస్థితుల్లో కొనసాగుతోందన్నారు. ఈ తరుణంలో మార్పు చాలా కీలకమన్నారు. ఎస్‌విబిలో ఉన్న డిపాజిట్ల ఆధారంగా భారత బ్యాంకులు ఆయా స్టార్టప్‌లకు రుణాలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే విషయాన్ని తాను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.




ఎస్‌విబి మూసివేత తర్వాత రాజీవ్ ఇప్పటి వరకు స్టార్టప్ రంగంలోని దాదాపు 460 మందని కలిశారు. వారి నుంచి సేకరించిన సూచనలను సీతారామన్‌కు తెలియచేశారు. డిపాజిటర్లు పెద్ద ఎత్తున నిధులను ఉపసంహరించుకోవడంతో ఎస్‌విబి దివాలా తీసిన విషయం విదితమే. ఇది ప్రధానంగా టెక్నాలజీ, అంకుర సంస్థలకు రుణాలిచ్చేంది. దీంతో ఈ బ్యాంకుపై ఆధారపడిన స్టార్టప్‌ల మనుగడం ప్రశ్నార్థకంగా మారింది.

## ఐడిబిఐ ప్రైవేటీకరణ బిడ్ల పరిశీలన: దీపమ్ కార్యదర్శి

**న్యూఢిల్లీ, మార్చి 17:** ప్రభుత్వ రంగానికి చెందిన ఐడిబిఐ బ్యాంకు ప్రైవేటీ కరణకు సంబంధించిన ప్రక్రియ సరైన ట్రాక్‌లో ఉందని ప్రభుత్వం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం ఆసక్తి వ్యక్తీకరణ (ఇఒఐ) తర్వాత దశలో ఉందని, అనంతరం జరగాల్సిన ప్రక్రియ కొనసాగుతోందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపమ్) కార్యదర్శి తుహిన్ కాంత పాండె అన్నారు. ఇటీవల ఐడిబిఐ బ్యాంకు ప్రైవేటీకరణను వాయిదా వేసే అవకాశం ఉందని వస్తున్న కథనాలపై స్పందించిన దీపమ్ అలాంటిదేమీ లేదని స్పష్టత ఇచ్చింది. ఐడిబిఐలో ప్రభుత్వానికి, ఎల్‌ఐసిలకు సంయు క్తంగా 94.71 శాతం వాటా ఉంది. అందులో 60.72 శాతం వాటాను విక్రయించడం కోసం అక్టోబర్‌లో ఆసక్తి వ్యక్తీకరణలను ఆహ్వానించింది. ఈ యేడాది జనవరిలో దేశీయ, విదేశీ సంస్థలు ఆసక్తి వ్యక్తీకరణ బిడ్లలను దీపమ్ స్వీకరించింది. ఆ ప్రాథమిక బిడ్ల ప్రక్రియ జనవరి 7వ తేదీతో ముగిసింది. ప్రస్తుతానికి ప్రభుత్వం, ఆర్‌బిఐ బిడ్లను పరిశీలిస్తున్నాయి. దీని తర్వాత బిడ్డర్‌లు రెండవ దశ బిడ్డింగ్ ప్రక్రియకు వెళ్లేందుకు ప్రభుత్వం, ఆర్‌బిఐ నుంచి క్లియరెన్స్ రావాల్సి ఉంది. ఇఒఐలు సమర్పించిన పెట్టుబడిదారులు అవసరమైన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించారు. అనంతరం సెప్టెంబరు కల్లా ఆర్థిక బిడ్లు అందే అవకాశం ఉందని తుహిన్ కాంత పాండె తెలిపారు. వచ్చే 2023-24 ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో లావాదేవీ పూర్తవుతుందని పేర్కొన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.